# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 06, ఏప్రిల్ 2026 | 16 పేజీలు




2వ పేజీలో...

## వడగండ్లు.. కడగండ్లు

**ఉరుముల, మెరుపులతో రాళ్లవాన**

**నేలపాలైన వరి పంట**

**మరిమడ్లను ముంచెత్తిన అకాల వర్షం**

**వందల ఎకరాల్లో వరి పంట నష్టం**

**పంట వద్ద కన్నీటి పర్యంతమైన మహిళ రైతు**

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త: ఆరుగాలం శ్రమించి చేతికందచ్చే వరి పంటపై రాళ్లవాన దాడి చేసి ధ్వంసం చేసింది. కళ్ళ ఎదుటనే పంట అంతా నేల వాడడంతో రైతు గుండెలు అవిశేలా రోదించడం ఇతరుల సైతంను

**కరీంనగర్ బ్యూరో,ప్రభాతవార్త:** అనగనగా ఓ ప్రభుత్వ ఉద్యోగి సంస్థానం...అక్కడే సుమారు 20 ఏళ్ల ప్రస్థానం...బదిలీ ఉండదు.. సీటు మార్చేది అంతకన్నా ఉండదు...పదోన్నతి కలిగినా వేరే చోటికి బదిలీ చేసినా, వెళ్ళేది ఉండదు..అందుకు యూనియన్ ను సైతం వాడుకుంటున్న ఓ మహిళా ప్రభుత్వ ఉద్యోగిని వైఖరి చూస్తుంటే ముక్కున వేలేసుకోవాల్సిందే...అక్కడ నిబంధనలు పని చెయ్యవు... చట్టాలు వర్తించవు.. కేవలం ఆ మహిళా అధికారిణి నోటి నుంచి వచ్చే మాటే శాసనం. ఆమె సెటిల్మెంట్లు, ఆపై తీర్పులు. అధికార గర్వంతో తోటి ఉద్యోగులను వేధించడమే కాకుండా,పని కోసం వచ్చే సామాన్యులను ముప్పుతిప్పలు పెడుతున్న తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కరీంనగర్ జిల్లా కేంద్రంలోనికలెక్టర్ కార్యాలయానికి కూత వేటు దూరంలో ఆ మహిళ ఉద్యోగిని పనిచేసే జిల్లా కార్యాలయం ఉంటుంది. ప్రభుత్వ కార్యాలయం సదరు ఉద్యోగిని ఇష్టారాజ్యానికి వేదికగా మారిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**ప్రభుత్వ ఉద్యోగిని ఇష్టారాజ్యం...!**

**నిబంధనలకు పాతర..పెత్తనమే పరమావధి...?**

**ముడుపులు అందితేనే ఫైల్ కి మోక్షం**

**ఉద్యోగుల్లో అసహనం..**

**బాధితుల ఆవేదన**




# ఆమె మాటే..శాసనం

**నిబంధనలకు పాతర:**

సాధారణంగా ప్రభుత్వ ఉద్యోగులకు మూడేళ్లకోసారి బదిలీలు ఉండటం సహజం. కానీ ఆమె విషయంలో చట్టాలు చుట్టాలయ్యాయి.పదోన్నతి వచ్చినా పక్కకు వెళ్లరు,సీటు మార్చినా ఒప్పుకోరు. యూనియన్ అండను అడ్డుపెట్టుకుని ఉన్నతాధికారులను సైతం తన కనుసన్నల్లో నడిపించుకుంటున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.తన మాట వినని అధికారులను సైతం తన "మాస్టర్ బ్రెయిన్"తో ఇబ్బందులకు గురిచేయడం ఆమెకు వెన్నతో పెట్టిన విద్య అనే ఆరోపణలు లేకపోలేదు.కార్యాలయంలో కొలువు...ఇంటి వద్ద మాత్రం సెటిల్మెంట్ కి తెరలేపినట్లు సమాచారం...ఆ మహిళ ముందు ఏస్థాయి ఉన్నతాధికారి ఉత్నన మాట వినకుంటే వెంటనే తన మాస్టర్ బ్రెయిన్ కి పదును పెట్టి అక్కడ కొలువు చెయ్యకుండా చేస్తుందనే గుసగుసలు వినిపిస్తున్నాయి...ప్రభుత్వ కార్యాలయంలో కీలక విభాగంలో పనిచేస్తున్న సదరు మహిళా ఉద్యోగిని,

2వ పేజీలో...



2 లో..

# పార్టీలు మారడం.. బట్టలు మార్చినంత ఈజీ కాదు..

**నేను పార్టీ మారుతున్నానని, కొంతమంది కరీంనగర్‌లో పోస్టర్లు వేయించడం బాధించింది.. ఎంపి ఈటల రాజేందర్**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: తెలంగాణ ఉద్యమంలో సబ్బండ వర్గాల ప్రజలతో కలిసి ఒక తెలంగాణ గడ్డపై పుట్టిన ఉద్యమబిడ్డగా ప్రజలతో కలిసి ప్రత్యేక తెలంగాణ సాధనకోసం తాను చేసిన పోరాట ప్రతిమ రాష్ట్ర ప్రజలకు నా హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు తెలుసని రాష్ట్ర మాజీ మంత్రి, బిజెపి ఎంపి ఈటల రాజేందర్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. అనాడు నేను బిఆర్ఎస్ పార్టీలో ఉంటే.. వాళ్ల ఆటలు సాగవని, వాళ్ల బండారం బయట పెడుతానని భయబ్రాంతులకు గురైన ఆ కుటుంబం నన్ను బిఆర్ఎస్ పార్టీ నుండి అర్ధాంతరంగా బయటకి గెంటివేసి ఐదేళ్ల అవుతుంది.

# ఖాళీ స్థలాలు కబ్జా



2వ పేజీలో...

- అధికారులు భూ బకాసురులు కుమ్మక్కు
- మున్సిపల్‌లో నకిలీ ఇంటి నెంబర్లు నమోదు
- ఖాళీ స్థలాల్లో ఇంటి నెంబర్లు
- మున్సిపల్ అధికారుల పనితీరుకు నిదర్శనం
- నకిలీ పత్రాలతో ప్లాట్ల రిజిస్ట్రేషను
- లబోదిబోమంటు ప్లాట్ యజమానులు
- మున్సిపల్ ,సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయల చుట్టూ తిరిగిన పట్టించుకోని అధికారులు

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త

ఖాళీ ప్లాట్లు కనిపిస్తే చాలు కొందరు భూభాకాసురులు మున్సిపల్, సబ్ రిజిస్ట్రేషన్ అధికారులతో కుమ్మక్కై నకిలీ ఇంటి నెంబర్లు, నకిలీ పత్రాలతో రిజిస్ట్రే షన్లు చేసుకోవడం విషయం ప్లాట్ల యజమానులకు తెలియడంతో

# అడవి మట్టిని తోడేస్తున్న తోడేళ్లు

**యధేచ్చగా ఎర్ర మట్టి అక్రమ రవాణా**

**రెచ్చిపోతున్న మట్టి మాఫియా**

మంథని ప్రభాతవార్త: మంథని ప్రాంతంలోని అటవీ ప్రాంతాల నుండి గుట్టు చప్పుడు కాకుండా అక్రమంగా ఎర్రమట్టిని మట్టి మాఫియా తరలిస్తూ జేబులు



2వ పేజీలో...

## ఆమె మాటే శాసనం

### మొదటి పేజీ తరువాయి..

గత కొంతకాలంగా నియంతృత్వ ధోరణిని ప్రదర్శిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. యూనియన్ అండదండలు ఉన్నాయనే ధీమా తో, కింది స్థాయి సిబ్బందిని కనీసం మను షులుగా కూడా చూడటం లేదన్న వాదన వినిపిస్తోంది.

**నిబంధనల ఉల్లంఘన:**

ప్రభుత్వ నిబంధనల ప్రకారం జరగాల్సిన పనులను పక్కన పెట్టి,తన సొంత నిర్ణయాలనే అమలు చేస్తోందనే ఆరోపణలు ఉన్నాయి..ఒక్కో పనికి ఒక్కో రేటు నిర్ణయించి, ప్రభుత్వ కార్యాలయాన్ని సెటిల్మెంట్ల కేంద్రంగా మార్చేశారనే విమర్శలు లేకపోలేదు.అందులో తోటి ఉద్యోగులని కూడా తేడా లేదు. ఎవరికైనా మేడం దగ్గరి నుంచి ఫైల్ ముందుకు కదలాలంటే ముడుపులు ముట్టాల్సిందే అనే విమర్శలు కార్యాలయంలో బహిరంగగానే వినిపిస్తున్నాయి.. తనకు ఎదురు చెప్పిన వారిని టార్గెట్ చేయడం, మెమోలు జారీ చేపించడం వంటి చర్యలతో తోటి ఉద్యోగులను భయభ్రాంతులకు గురిచేస్తోన్నట్లు తెలుస్తోంది.

**సమస్యలపై నిరక్ష్యం:**

ఆ జిల్లా కార్యాలయానికి పనుల నిమిత్తం వచ్చే ఆ శాఉద్యోగులు,బాధితుల సమస్యలను వినకుండా గంటల తరబడి నిరీక్షించేలా చేస్తూ తన "పవర్"ను ప్రదర్శిస్తోందనే వాదనలు లేకపోలేదు...

**భయం గుప్పిట్లో ఉద్యోగులు**

ఆమె నిరంకుశ వైఖరి భరించలేక కింది స్థాయి సిబ్బంది సతమతమవుతున్నారు.ఎవరైనా ఎదురు తిరిగితే వెంటనే మెమోలు జారీ చేయించడం, ఉన్నతాధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి వేధించడం వంటి చర్యలతో తోటి ఉద్యోగులను భయభ్రాంతులకు గురిచేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇక యూనియన్ నాయకులు కూడా ఆమె అక్రమాలకు వంత పాడుతున్నారా..లేక ఆమె వైఖరి తెలియక మద్దతు ఇస్తున్నారాఅనే చర్చ ఉద్యోగ వర్గాల్లో నడుస్తోంది.మహిళా ఉద్యోగిని అక్రమాలు బాహాటంగా కనిపిస్తున్నా, ఉన్నతాధికారులు మౌనం వహించడం వెనుక మర్మమేమిటని బాధితులు ప్రశ్నిస్తున్నారు. కలెక్టరేట్‌కు అత్యంత సమీపంలో ఉన్న ఆ జిల్లా కార్యాలయంలో జరుగుతున్న అరాచకాలపై జిల్లా కలెక్టర్ పూర్తి విచారణ జరిపి, సదరు ఉద్యోగినిపై కఠిన చర్యలు తీసుకోవాలని తోటి ఉద్యోగులు, బాధితులు కోరుతున్నారు.

## పార్టీలు మారడం.. బట్టలు మార్చినంత ఈజీ కాదు..

### మొదటి పేజీ తరువాయి..

ఆనాడు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తున్న భారతీయ జనతా పార్టీలో రాష్ట్ర, కేంద్ర పార్టీ నేతల ఆశీస్సులతో ఆ పార్టీలో చేరాను. నాటి నుండి నేటి వరకు ఆ పార్టీ బలోపేతానికి బిజెపి కార్యకర్తగా, ఒక పార్లమెంట్ సభ్యునిగా తన వంతుగా కృషి చేస్తున్నానని ఈటల రాజేందర్ అన్నారు. ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గంలో 2023లో జరిగిన సాధారణ అసెంబ్లీ ఎన్నికలలో కొంతమంది గారడీ మాటలు నమ్మి మోసపోయిన హుజురాబాద్ ప్రజలు రెండు సంవత్సరాలుగా బాధపడుతున్నారు. వారంత నాడు నా వెంట బిఆర్ఎస్ పార్టీలో ఉన్నావారే.. ఈనాడు ఆ పార్టీలో అధిక సంఖ్యలో ఉన్నారు. నేను హుజురాబాద్‌లో శాసనసభ్యునిగా లేనన్న విషయం వారందరిని బాధిస్తుంది. వారితో ఉన్న సంబందాలతో కొంతమంది పైశాచిక ఆనందంతో తాను పార్టీ మారబోతున్నానని, కరీంనగర్ లాంటి పట్టణంలో తనపై పోస్టర్లు వేయించడం వారి స్వభావానికి వదిలేస్తున్నాను. ప్రజల కష్టసుఖాలు తెలుసుకుని, పరిణతి చెందిన ఏ రాజకీయ నాయకుడైన ఒక పార్టీ నుండి మరో రాజకీయ పార్టీ మారడానికి ఒంటిపై ఉన్న బట్టలు మార్చినంత ఈజీ కాదని ఈటల రాజేందర్ వాడిగా, వేడిగా అన్నారు. పార్టీలు మారకూడదనే నేనే పలుమార్లు సందేశం ఇచ్చాను. నా గురించి తెలంగాణ సమాజానికి, నా రాజకీయ నిబద్ధదత గురించి నాకంటే వారికే తెలుసన్నారు. రాష్ట్రంలో ముఖ్యంగా హుజురాబాద్ నియోజకవర్గంలో 25ఏళ్లుగా రాజకీయ జీవితంలో ఉన్న తాను అత్యధికంగా పరిచయస్తులు ఉంటారు. అభిమానించేవారు ఉంటారు. ఇప్పటికే వారంత అయ్యో.. ఈటలను దూరం చేసుకున్నాం.. కేసిఆర్ ఈటలను బాధపెట్టి పెద్ద తప్పుచేసారని రాష్ట్ర వ్యాప్తంగా చర్చ నేటికి జరుగుతుంది. మళ్లి వీరందరు కేసిఆర్‌తో కలుస్తారని, అదో రకమైన చర్చ జరుగుతుంది. అలాంటి పిచ్చి పనులు చేయవద్దని మనవి చేస్తున్నానని ఈటల అన్నారు.

**నన్ను భర్తరఫ్ చేయడం.. నా కోళ్ల ఫారంలను కూల్చడం.. కేసిఆర్ చేసిన పెద్ద తప్పు..**

నేను చట్టానికి కట్టుబడి చట్టబద్దంగా కొనుగోలు చేసినవి.. అధికార అహంతో నేల కూల్చివేసి, ఎంతో ఆర్థికంగా నష్టం చేసారని ఈటల రాజేందర్ ఆవేదన వ్యక్తం చేసారు. నేను రాష్ట్ర ముఖ్యమంత్రికి సుదీర్ఘమైన లేఖ రాస్త.. సరైన సందర్భం వస్తే.. ఈటల రాజేందర్ అంటే ఏమిటో.. నా తెలంగాణ బలగం.. నా ప్రజలంటే ఏమిటో.. అప్పుడు తెలుస్తుందని ఈటల అన్నారు. ప్రస్తుతం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మీద తనకు తీవ్రమైన వ్యతిరేకత ఉందని, ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను పక్కన పెట్టి ప్రజావ్యతిరేక విధానాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పాల్పడుతుందని, వారు చేస్తున్న తప్పిదాలను బయటకు పొక్కకుండా అధికార అండదండలతో మీడియాను మేనేజ్ చేస్తున్నారని ఈటల రాజేందర్ తీవ్రంగా అరోపించారు. ప్రజలు ప్రభుత్వం చేస్తున్న తప్పిదాలను కడుపులో పెట్టుకుంటున్నారని, ప్రశ్నించిన నాయకులను ప్రభుత్వం బుకాయిస్తూ, దాబాయిస్తూ.. కాలం దాటేసుకుస్తుందని ఆయన దుయ్యబట్టారు. కేసిఆర్ చేసిన తప్పిదాలపై నేను నాటి నుండి నేటి వరకు ఇంక మదనపడుతూనే ఉన్న.. ప్రజాక్షేత్రంలో నిలదీసే రోజు వస్తుందని ముందుకు సాగుతున్నానని ఆయన అన్నారు.

**బిజెపి పార్టీ ఆరుగురం ఎంపిలం.. ఎమ్మెల్యేలం.. కలిసి ప్రజలకు మేలు చేస్తాం..**

రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ ఆరుగురు పార్లమెంట్ సభ్యులం.. మా శాసనసభ్యులం కలిసి భారతీయ జనతా పార్టీ ఆదేశానుసారం ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టబోతున్నామని మొట్టమొదటి కార్యక్రమం బాలాజీ నగర్‌లో చేపట్టనున్నట్లు ఈటల రాజేందర్ వెల్లడించారు. చిన్న, పెద్ద కుటుంబాల మాదిరిగానే ప్రాంతీయ, జాతీయ రాజకీయ పార్టీలలో సమస్యలుంటాయని అందులో వైవిద్యం కూడ ఉంటుందని ఈటల రాజేందర్ అన్నారు. అధికారంకోసం, ఆధిపత్యం కోసం ఇతర పార్టీల నుండి ఎందరో వస్తు, పోతుంటారని ఈటల అన్నారు. ఒకనాడు 2004-2006 మధ్యలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నన్ను కాంగ్రెస్ పార్టీలోకి రావాలని కోరారు. కోరుకున్న మంత్రి పదవి ఇస్తానన్నారు. అప్పటికి తాను ఈసమంతైన తలగొక్కకుండా తెలంగాణ ఉద్యమంలో కమిట్‌మెంట్‌తో పనిచేసానని ఈటల రాజేందర్ వెల్లడించారు. ఒకనాడు మనందరి ఎజెండా కేసిఆర్‌ను ఒడగొట్టాలని, కాబట్టి రాజగోపాల్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు, జూపల్లి కృష్ణారావు, జి వివేక్ లాంటి వాళ్లు కాంగ్రెస్‌కు పోదమన్నారు. పోయి ఉంటే నేను మంత్రినో.. డిప్యూటీ సిఎంనో.. అయ్యేవాడిని ఏనాడు రాజకీయ పదవుల కోసం పాకులాడలేదని ఈటల రాజేందర్ స్పష్టం చేసారు. కొంతమంది ఇప్పటికి చిల్లరమల్లర మాటలు మాట్లాడుతున్నారని నేను నా రాజకీయ జీవితంలో ప్రజలను, ధర్మాన్ని నమ్ముకున్నానని, సోషల్ మీడియాను తాను ఏనాడు నమ్ముకోలేదని ఈటల స్పష్టం చేసారు. పార్లమెంట్ పరిదిలో తనకు ఉన్న అవగాహన వేరేవారికి ఉండదని డివిజన్ ప్రెసిడెంట్ ఎవరు ఉండాలో.. నాకు తెలుసు.

**మొన్న జరిగిన ఎన్నికల్లో.. హుజురాబాద్ మీ పరిది కాదన్నారు.. అటువైపు నేను పోలేదు..**

ఒక జాతీయ పార్టీలో పనిచేస్తున్నప్పుడు పార్టీ అధిష్టానం ఆదేశాలను తూచతప్పకుండా పాటించడమే రాజకీయ నాయకుని నేజమన్నారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో హుజురాబాద్ మీ పరిధి కాదన్నారు పెద్దలు.. ఆ ఒక్కమాటకు కట్టుబడి అటువైపు పోలేదు. కన్నెత్తి చూడలేదు. హుజురాబాద్‌లో నేను ఉన్నప్పుడు మున్సిపల్ చైర్మన్, జెడ్పిటిసి ఏనాడు ఓడిపోలేదు. ఈసారి కరీంనగర్ పార్లమెంట్‌లో జోక్యం చేసుకోవద్దన్నారు. నేను చేసుకోలేదు.. జిహెచ్ఎంసి పరిధిలో గెలిచేవారికి టికెట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. నా పార్టీ అధిష్టానం ఏది ఆలోచిస్తుందో.. ఆ సమయంలో నేను అదే ఆలోచిస్తా.. అని ఈటల స్పష్టం చేసారు. పార్లమెంట్ సమస్యలపై సిఎస్సార్ నిధులపై ప్రధానికి లేఖ రాసాం.. అబద్దాల పునాదుల మీదనే.. రేవంత్ రెడ్డి గెలిచారని ఇప్పుడు ఆ పునాదులపైననే పాలన కొనసాగుతుందని ఈటల అన్నారు. నియోజకవర్గాల పున:ర్విజనతో దక్షిణ భారతానికి ఎలాంటి అన్యాయం జరగదని ప్రదాని మోది అభయమిచ్చారని ఈటల అన్నారు. హుజురాబాద్ డంపింగ్ యార్డు ఏర్పాటుపై అక్కడి ప్రజలు చేస్తున్న ప్రభుత్వ వ్యతిరేక పోరాటానికి అక్కడి ప్రజలు పిలిస్తే వెళ్లి నాయకత్వం వహిస్తానన్నారు. బిఆర్ఎస్ హాయంలో అప్పటి ప్రభుత్వం తిన్న సొమ్ము కక్కిస్తానని సిఎం బక్వాజ్ మాటాలు మాట్లాడుతున్నారు. భూములు అన్యాక్రాంతం అవుతున్న పట్టించుకోవడం లేదని, ఇంక కోర్టులను కూడా మేనేజ్ చేసే స్థాయికి ప్రభుత్వం దిగజారిందన్నారు. ఈ సమావేశంలో ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే బొడిగే శోభ, వికే మహేష్, జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి, మోహన్ యాదవ్, తిరుపతి యాదవ్, బులెట్ స్వప్న, కాసం వెంకట్ లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అడవి మట్టిని తోడేస్తున్న తోడేళ్లు

### మొదటి పేజీ తరువాయి..

నింపు కుంటున్నారు. మండలంలోని గాజులపల్లె, గాడదుల గండి, శివారం భయారణ్యం ప్రాంతంలో, ఖానాపూర్ , ఎల్ మదుగు, గోపాల్పూర్, గాజుల పల్లె గుట్ట నుండి నిరంతరం అక్రమంగా ఎర్రమట్టి రవాణా యదేచ్ఛగా జరుగుతుంది. ఎర్ర మట్టి అక్రమ రవాణాపై సంబంధిత అటవీశాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడంతో మట్టి మాఫియా రెచ్చిపోతూ యదేచ్ఛగా మట్టిని తరలిస్తున్నారు. ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ లక్షల రూపాయల అడవి మట్టిని అక్రమంగా మట్టి మాఫియా తరలిస్తున్న రెవెన్యూ అధికారులు, అటవీ అధికారులు చర్యలు తీసుకోవడం లో నిరక్ష ్యం గా వ్యవరిస్తున్నారు. ఎలాంటి అనుమతి లేకుండా అడవి లో ఎర్రమట్టి తవ్వకాలు జరుపుతున్న చూసి చూడనట్టు వ్యవరిస్తున్న రెవెన్యూ అధికారులు, ప్రజా ప్రతినిధుల తీరు పట్ల సర్వత్రా విమర్శలు వెళ్ళు వెత్తున్నాయి. మంథని మండల పరిధి లోని ఫారెస్ట్ సమీపంలో ఆదివారం అక్రమ మట్టి తరలింపునకు కొందరు మట్టి వ్యాపారులు ఎలాంటి అనుమతి లేకుండా వందలాది మట్టి ట్రాక్టర్ ట్రిప్పులు తరలిస్తున్న రెవెన్యూ అధికారులు మాత్రం స్పందించడం లేదు . ఆదివారం వస్తే అక్రమ దారులు రెచ్చిపోయి ఎర్రమట్టిని యదేచ్ఛగా తరలిస్తున్నారు. అక్రమంగా మట్టి తరలిస్తున్న విషమం అధికారుల దృష్టికి పోయిన ట్రాక్టర్ లను సీజ్ చెయ్యక పోవడం పట్ల రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు నిరక్ష్యం అర్థమవుతుంది. రెవెన్యూ అధికారులు ఫారెస్ట్ అధికారులు ప్రకృతి సంపదను కాపాడ కుండా అడవి వైపు కన్నెత్తి చూడటం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. అడవిలో నుండి ఎర్ర మట్టి ని అక్రమంగా తరలిస్తున్న చర్యలు తీసుకోవాల్సిన ఫారెస్ట్ అధికారులు, ,రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు ఉండటంతో మట్టి మాఫియా మరింత రెచ్చిపోతుంది. అటవీ ప్రాంతం నుండి అక్రమంగా తరలిపోతున్న మట్టి పై ఉన్నతాధికారులు దృష్టి సారించి మట్టి మాఫియా ఆగడాలను నియంత్రించాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. ఇది ఇలా ఉండగా మంథని ప్రాంత ఎలాంటి అనుమతి లేకుండా మట్టిని తరలించిన ట్రాక్టర్లను జెసిబి లను గుర్తించి తరలించిన మట్టిని గుర్తించి సీజ్ చేసి అక్రమ మట్టి తరలింపుకు అడ్డుకట్ట వేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్ డిమాండ్ చేశాడు.

## ఖాళీ స్థలాలు కబ్జా

### మొదటి పేజీ తరువాయి..

మున్సిపల్ కార్యాలయాలు చుట్టూ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం చుట్టూ చెప్పులరిగేలా తిరిగిన సంబంధిత అధికారులు స్పందించడం లేదని ప్లాట్ యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జగిత్యాల మున్సిపల్ పరిధిలో భూ మాఫియా రెచ్చిపోతోంది.సామాన్యుల ఆస్తులపై కన్నేసి, అధికారుల అండదండలతో అక్రమ ఇంటి నెంబర్లు నమోదు, ప్లాట్ల రిజిస్ట్రేషన్లకు పాల్పడుతున్నారు. కళ్లముందే ఖాళీ స్థలం కనిపిస్తున్నా,కాగితాల్లో మాత్రం, ఉన్నట్లు సృష్టించి,యథేచ్ఛగా క్రయవిక్రయాలు జరుపుతున్నారు.క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సిన మున్సిపల్ అధికారులు, రిజిస్ట్రేషన్ శాఖాధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. .జగిత్యాల రూరల్ మండలం ధర్మారం గ్రామానికి చెంది!!నకోరెపు గంగారాం!!అనే సామాన్యుడు ఎదుర్కొంటున్న ఈ భూ సమస్య,ప్రభుత్వ వ్యవస్థల్లోని లొసుగులకు అద్దం పడుతోంది.బాధితుడు కోరెపు గంగారాం తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల మున్సిపల్ పరిధిలోని కృష్ణానగర్లో వార్డు నెంబర్ 25 , మోతె శివారు,సర్వే నంబర్ 414లో ఆయనకు 4 గుంటల స్థలం 1980 సంవత్సరంలోనే ముస్కరి లక్ష్మణ్ నుండి చట్టబద్ధంగా డాక్యుమెంట్ నెంబర్.1491/1980 కొనుగోలు చేశారు. కాగా అందులో సగం స్థలం 2 గుంటలు తన సోదరి ఎనుగంటి సత్యవతికి గంగారాం 2002లో గిఫ్ట్ డీడ్ ద్వారా ఇచ్చారు.మిగిలిన 2 గుంటల ఖాళీ స్థలం గత 44 ఏళ్లుగా గంగారాం ఆధీనంలోనే ఉంది.అక్కడ ఎటువంటి నిర్మాణాలు లేవు,అది కేవలం ఓపెన్ ల్యాండ్ మాత్రమే.అయితే,గంగారాంకు చెందిన ఈ విలువైన స్థలంపై కన్నేసిన ముస్కరి సురేష్ పురాణిపేట కు చెందిన వ్యక్తి ,ఒక వినూత్నమైన మోసానికి తెరలేపారు.అక్కడ అసలు ఇల్లే లేకపోయినా, జగిత్యాల పట్టణంలోని చిలకవాడకు చెందిన ఎ. రాజశేఖర్ పేరు మీద ఉన్న ఇంటి నంబర్ 12265/ఏ ను అక్రమంగా ఆ ఖాళీ స్థలం చిన్న చెడు ఉన్నట్లు మున్సిపల్ కార్యాలయంలో ఇంటి నెంబరు అక్రమంగా నమోదు చేయించాడు. .చిలకవాడలో ఉన్న ఈ ఇంటి నంబర్‌ను,మోతె శివారులోని గంగారాం ఖాళీ స్థలానికి ఉన్నట్లుగా చూపిస్తూ తప్పుడు రికార్డులు సృష్టించారు.అంతటితో ఆగకుండా,దానిని రెక్టిఫికేషన్ నంబర్ హౌస్ నెంబర్. 11కె ఆర్0002 గా మార్పించి, 144.44 చదరపు గజాల లో ఓ చిన్న ఇల్లు ఉన్నట్లుగా కాగితాల్లో చూపించారు.ఈ తప్పుడు సమాచారంతో కుసుమ వినయ్ అనే వ్యక్తికి 2026లో జనవరిలో డాక్యుమెంట్ నెంబర్.190/2026 తో రిజిస్ట్రేషన్ చేశాడు, మళ్లీ రెక్టిఫికేషన్ నంబర్ హౌస్ నెంబర్. తో 11కె ఆర్0002 నమోదు చేసి మళ్లీ ,936/2026 ఫిబ్రవరి 10న కుసుమ వినయ్ మార్పించుకున్నాడు..ఒక ఖాళీ స్థలానికి ఇంటి నంబర్ ఎలా కేటాయించారు? అసలు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిగిందా? మున్సిపల్ రెవెన్యూ విభాగం నిబంధనల ప్రకారం,కొత్త ఇంటి నంబర్ ఇవ్వాలన్నా లేదా మార్చాలన్నా పక్కాగా తనిఖీలు చేయాలి.కానీ, ఇక్కడ అవేమీ పట్టించుకోకుండానే నంబర్లు కేటాయించడం వెనుక చేతులు మారాయని మున్సిపల్ కార్యాలయంలోని కొందరు అధికారుల హస్తం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.అలాగే రిజిస్ట్రేషన్ సమయంలో ఆస్తి యొక్క ప్రస్తుత స్థితిని నిర్ధారించుకోవాల్సిన బాధ్యత సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంపై ఉంటుంది. ముఖ్యంగా ఇల్లు ఉన్నట్లు చూపి రిజిస్ట్రేషన్ చేస్తున్నప్పుడు,దానికి సంబంధించిన పన్ను రశీదులు,విద్యుత్ బిల్లులు వంటివి సరిచూడాలి. కానీ,కళ్లు మూసుకుని మరీ ఈ అక్రమ డాక్యుమెంట్లను రిజిస్టర్ చేయడం విస్మయానికి గురిచేస్తోంది.బాధితుడి వద్ద 1980 నాటి ఒరిజినల్ డాక్యుమెంట్లు ఉన్నప్పటికీ,ఎటువంటి హక్కు లేని వ్యక్తికి రిజిస్ట్రేషన్ చేయడం అధికారుల వైఫల్యమేనని స్పష్టమవుతోంది.తనకు చెందిన స్థలంలో ఇల్లు లేకున్నా ఇల్లు ఉన్నట్లుగా అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారని అధికారుల చుట్టూ తిరిగినా ఎవరూ స్పందించడం లేదని.లేని ఇంటి నంబరును సృష్టించి నా ఆస్తిని కాజేయాలని చూస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.వెంటనే ఈ అక్రమ రిజిస్ట్రేషన్లను రద్దు చేసి నాకు న్యాయం చేయాలి అని బాధితుడు కోరెపు గంగారాం కన్నీరు మున్నీరవుతున్నారు.జగిత్యాలలో ఇలాంటి భూ మోసాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి.సామాన్యుల ఆస్తులకు రక్షణ లేకుండా పోతోంది.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని,ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని బాధితుడు కోరుతున్నారు.తప్పుడు ఇంటి నంబర్లు ఇచ్చిన మున్సిపల్ సిబ్బందిపై,అలాగే నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్ చేసిన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని బాధితులు పట్టణవాసులు డిమాండ్ చేస్తున్నారు.

## వడగండ్లు.. కడగండ్లు

కంటతడి పెట్టించింది. శనివారం రాత్రి ఉరుముల, మెరుపులతో కురిసిన రాళ్ల వానతో వందల ఎకరాల వరి పంట పూర్తిగా నష్టపోయింది. కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో శనివారం రాత్రి రాళ్ల వాన కురిసింది. ఈ అకాల వర్షంతో వందల ఎకరాల వరి పంట నేలపాలైంది.మరి కొద్ది రోజుల్లో పంట చేతికి వస్తదని గంపెడు ఆశ తో రైతుకు వడగండ్ల వర్షం కడగండ్లు మిగిల్చింది. ఈ అకాల వర్షంతో దాదాపు 200 ఎకరాలు పంట నష్టం వాటిల్లిందని ప్రాథమిక అంచనాకు అధికారులు వచ్చారు.గ్రామానికి చెందిన సగ్గుపట్ల వసంత, అక్కెనపెల్లి రమేష్, కుమ్మరి అధిబాబు, రాజా మల్లేశం, కుమ్మరి దిలీప్, కుమ్మరి రాజు, బైరీ మల్లేశం, పెద్ద మొండయ్య, అక్కెనపెల్లి మైసయ్య , అక్కెనపెల్లి చంద్రయ్యా, బోల్లం శ్రీనివాస్ ,గోవర్ధన్ పాటు మిగిత రైతుల పంటలు సైతం రాళ్ళవానతో పూర్తిగా దెబ్బతిన్నాయి. రైతులు పంట సాగు చేసేందుకు తెచ్చిన మీద పడే పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం వెంటనే స్పందించి, క్షేత్రస్థాయిలో నష్టాన్ని అంచనా వేసి, నష్టపోయిన రైతులను ఆదుకోవాలని బాధిత రైతులు వేడుకుంటున్నారు. నష్టపోయిన పంటలకు పరిహారం అందకపోతే ఆత్మహత్య శరణ్యమని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఎమ్మెల్యే అండదండలతో అక్రమాలు.. 8,9 వార్డ్ కౌన్సిలర్లపై ఆరోపణలు

**మాజీ ఎంపిటిసి, 9వ వార్డు అభ్యర్థి సుర శ్యామ్**

**కౌన్సిలర్ సభ్యత్వాల రద్దుకు డిమాండ్**

**న్యాయపోరాటానికి సిద్ధమని స్పష్టం**



**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** ఎమ్మెల్యే విజయ రమణారావు అండదండలతో 8,9 వార్డ్ కౌన్సిలర్లు అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని మాజీ ఎంపీటీసీ, 9వ వార్డు అభ్యర్థి సూర శ్యామ్, 8వ వార్డు అభ్యర్థి రేవెల్లి తిరుపతి ఆరోపించారు. కౌన్సిలర్ల సభ్యత్వాలను వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఆదివారం సుల్తానాబాద్ పట్టణంలోని సాయిరాం గార్డెన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. 2026 మున్సిపల్ ఎన్నికల్లో 8,9 వార్డుల్లో అక్రమాలు జరిగాయని, దీనిపై పెద్దపల్లి జిల్లా న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. 9వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి తొర్రికొండ ప్రభాకర్ తన ఇంటి లో కిరాయిగా ఉంటున్నట్లుగా చూపిస్తూ 19 దొంగ ఓట్లు నమోదు చేయించారని ఆరోపించారు. మున్సిపల్ ఓటర్ జాబితా సవరణలో అభ్యంతరం తెలిపినా అధికారులు స్పందించలేదని, ఫలితంగా తాను మూడు ఓట్ల తేడాతో ఓడిపోయినట్లు సూర శ్యామ్ పేర్కొన్నారు. ఆర్టీఐ ద్వారా సమాచారం సేకరించగా 4,5,10వ వార్డుల ఓటర్లను ఒకే చిరునామాకు మార్చి దొంగ ఓట్లు వేయించినట్లు తేలిందని చెప్పారు. ఈ విషయంపై ఎమ్మార్వో, ఆర్డీవోలకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదని విమర్శించారు. అలాగే రిజర్వేషన్ విషయంలో కూడా అక్రమాలు జరిగాయని ఆరోపించారు. 2014కు ముందు ఎస్టీ కులంలో ఉన్న బుడగ జంగాలను తెలంగాణ ఏర్పాటుకు అనంతరం అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ జారీ చేసిన జీవో ద్వారా ఎస్సీ కులంలో చేర్చినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో రిజర్వేషన్ నిబంధనలను ఉల్లంఘిస్తూ ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని ఆరోపించారు. 2019లో ఎనిమిదో వార్డులో చింతల రాజు తన భార్య చింతల సునీతను ఎస్సీ కోటాలో కౌన్సిలర్ గా గెలిపించ గా, ప్రస్తుతం అదే కుటుంబం నుంచి మరోసారి ఎస్టీ కోటాలో పోటీ చేయడం ఎలా సాధ్యమైందని ప్రశ్నించారు. అప్పటి మాజీ ఎమ్మెల్యేగా ఉన్న విజయ రమణారావుకు ఈ విషయాలు తెలియవా? ఎస్సీ కోటాలో బీఫామ్ ఇచ్చిన వ్యక్తికి ఇప్పుడు ఎస్టీ కోటాలో బీఫామ్ ఎలా ఇచ్చారని వారు నిలదీశారు. ఇది తెలిసి చేశారా, తెలియక చేశారా లేదా అధికార అహంకారంతో చేసిన చర్యలేనని అనుమానం వ్యక్తం చేశారు. ప్రజలు సంపూర్ణ మెజారిటీతో గెలిపించిన హుందాగా వ్యవహరించాల్సిందిపోయి, కులాలను మార్చుతూ దొంగ ఓట్లతో నాయకులను గెలిపించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. ఇలాంటి రాజకీయాలను ప్రజలు సహించరని, తగిన సమయంలో గట్టి సమాధానం ఇస్తారని హెచ్చరించారు. ఈ వ్యవహారంపై న్యాయస్థానాలను ఆశ్రయించామని, న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. అవసరమైతే హైకోర్టును కూడా ఆశ్రయించేందుకు సిద్ధమని స్పష్టం చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు తిప్పారపు దయాకర్, అనుమాల బాపురావు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## కులం పేరుతో దూషించిన వ్యక్తిపై కేసు నమోదు

**బుగ్గారం ప్రభాతవార్త:**

బుగ్గారం గ్రామానికి చెందిన దూడ కిరణ్ గ్రామపంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తున్నటువంటి వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు, అతనిని కులం పేరుతో దూషించడం ,అతని మీద దాడి చేసిన సంఘటన పై పిర్యాదు చేయడం జరిగింది. పిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి నిందితులు నగునూరి రాజశేఖర్, మట్టి అమర్నాథ్ గర్వందుల రోహన్ ల పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. రాజశేఖర్ సంబంధించిన ఫ్లెక్సీ దూడ కిరణ్ తీసివేసినాడు అనే కారణంతో రాజశేఖర్ దానిని మనసులో పెట్టుకొని తన మిత్రులతో కలిసి దాడి చేసినాడుచేసినట్లు తెలిపారు. ఈ సంఘటనపై భారతీయ న్యాయ సంహిత బి ఎన్ ఎస్ సంబంధిత సెక్షన్లు ఎస్సీ/ఎస్టీ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ జి సతీష్ తెలిపారు. ఎలాంటి కులదూషణలు, దాడులు, శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారు అని ప్రజలకు తెలియజేయడమైనది అని ఎస్ ఐ సతీష్ తెలిపారు.

## 15 ఏళ్ల క్రితం భార్యను హత్య చేసిన నిందితుడు అరెస్ట్

**వేములవాడ, ప్రభాతవార్త:**



వేములవాడ పట్టణ పరిధిలో 2011 సంవత్సరంలో చోటు చేసుకున్న కొండపల్లి జమున దారుణ హత్య కేసులో ఆమె భర్త కొండపల్లి బుచ్చయ్యను పోలీసులు అరెస్ట్ చేశారు. వేములవాడ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ వీరప్రసాద్ అరెస్ట్ వివరాలను ఆదివారం వెల్లడించారు. 2011లో వేములవాడలో కొండపల్లి జమునను ఆమె భర్త బుచ్చయ్య అత్యంత దారుణంగా హత్య చేశాడని తెలిపారు. ఈ ఘటనపై అప్పట్లో కేసు నమోదై విచారణ పూర్తి కాగా, నిందితుడికి శిక్ష కూడా ఖరారైనట్లు తెలిపారు. అయితే కొండపల్లి బుచ్చయ్య శిక్ష పడినప్పటి నుంచి చాలా సంవత్సరాలుగా పోలీసులకు దొరకకుండా తప్పించుకొని తిరుగుతున్నాడని తెలిపారు. ఈ నేపథ్యంలో న్యాయస్థానం అతనిపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేయగా, వేములవాడ పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారని తెలిపారు. ఎస్ఐ శ్రీరామ్మోమన్, కానిస్టేబుళ్లు గోపాల్, ఇమ్రాన్‌లు కలిసి పక్కా సమాచారంతో ప్రజ్ఞాపూర్ వద్ద నిందితుడిని పట్టుకున్నట్లు తెలిపారు. అనంతరం నిందితుడిని కోర్టులో హాజరు పరచగా, న్యాయస్థానం రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. సుదీర్ఘ కాలంగా తప్పించుకొని తిరుగుతున్న నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ చూపిన ఎస్ఐ, సిబ్బందిని సిఐ వీరప్రసాద్ అభినందించారు.

## మహిళ మిస్సింగ్: పోలీసులకు ఫిర్యాదు

**కమలాపూర్: ప్రభాత వార్త:**



కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన పుల్ల సరిత (40) ఏప్రిల్ 4న, శనివారం కమలాపూర్ లోని తన ఇంటి దగ్గర నుండి మనస్థాపానికి గురై వెళ్లిపోవడం జరిగింది. ఈ విషయం తెలిసిన ఆమె కుటుంబ సభ్యులు ఆమెను గాలించడం జరిగింది. కానీ ఆచూకి దొరకలేదు. కాగా తల్లి ఫిర్యాదు మేరకు కమలాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు సిఐ నవీన్ తెలిపారు. ఎవరైనా ఆమెను చూసినట్లయితే వెంటనే కమలాపూర్ ఎస్హెచ్ఓ 8712685125, ఎస్సై 8712685249 లకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## గంగారంలో క్షుద్ర పూజల కలకలం

**పోలీసుల అదుపులో ఇద్దరు..పరారీలో మరికొందరు**

**సుల్తానాబాద్ (కాల్వ శ్రీరాంపూర్) ప్రభాతవార్త:**



మండలంలోని గంగారం గ్రామ శివారులో క్షుద్ర పూజలు నిర్వహిస్తున్న ఘటన స్థానికంగా కలకలం రేపింది. హుస్సేన్ మియా వాగు పరివాహక ప్రాంతంలో ఆదివారం ఉదయం కొందరు వ్యక్తులు రహస్యంగా క్షుద్ర పూజలు చేస్తున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. పోలీసులు చేరుకున్న వెంటనే అక్కడున్న వారిలో కొందరు పరారయ్యారు. కాగా పూజలు నిర్వహిస్తున్న పెద్దపల్లి జిల్లా అప్పన్నపేట గ్రామానికి చెందిన మోటం సమ్మయ్య, రేవెల్లి సంపత్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు. సంఘటన స్థలంలో కోడి, కొబ్బరికాయలు, నిమ్మకాయలు, బొమ్మలు, తాయత్తులు, జీడిగింజలు, పసుపు, కుంకుమ వంటి క్షుద్ర పూజలకు ఉపయోగించే సామాగ్రి కనిపించినట్లు వెల్లడించారు. గతంలో ఇదే ప్రాంతంలో మూఢనమ్మకాల పేరుతో పెద్దపల్లికి చెందిన ఓ బట్టల వ్యాపారి హత్యకు గురైన ఘటన కూడా చోటుచేసుకోవడంతో ఈ సంఘటన మరింత చర్చనీయాంశమైంది. ఇటీవల మోట్లపల్లి గ్రామంలో కూడా ఇలాంటి ఘటన వెలుగుచూసిన నేపథ్యంలో అమాయక ప్రజలను మోసం చేస్తూ కొందరు దొంగ బాబాలు క్షుద్ర పూజల పేరుతో దందా సాగిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని పలు గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## అరుణోదయ రాష్ట్ర 7వ మహాసభలకు పిలుపు

**హైదరాబాద్‌లో ఏప్రిల్ 10, 11న సమావేశాలు**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య తెలంగాణ రాష్ట్ర ఏడవ మహాసభలను జయప్రదం చేయాలని రాష్ట్ర నాయకుడు బతుకుల రాజన్న పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 10, 11 తేదీలలో నిర్వహించబడనున్న మహాసభల సందర్భంగా గోదావరిఖని ఐ ఎఫ్ టి యు కార్యాలయంలో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, శ్రామిక వర్గాల పోరాటాలకు మద్దతుగా, దోపిడి వ్యవస్థలకు వ్యతిరేకంగా అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఒక శక్తిగా ఎదిగిందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తిని, ప్రజా ఉద్యమాల వారసత్వాన్ని తీసుకొని 1974లో ఆవిర్భవించిన ఈ సంస్థ 52 సంవత్సరాలుగా నిరంతర పోరాట మార్గంలో సాగుతోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు, మహిళా నాయకురాళ్లు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రేమ నిరాకరించిందని పురుగుల మందు తాగి యువకుడి ఆత్మహత్య

**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:**

ప్రేమించిన యువతి తన ప్రేమను నిరాకరించిందన్న మనస్తాపంతో ఓ యువకుడు పురుగుల మందు తాగి ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటన జగిత్యాల మండలంలోని అంతర్గాం గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి అంతర్గాం గ్రామానికి చెందిన పొద్దుటూరి అజిత్ 23, గత కొంతకాలంగా ఓ యువతిని ప్రేమిస్తున్నాడు. అయితే సదరు యువతి తన ప్రేమను నిరాకరించిందని తీవ్ర వేదనకు గురైన అజిత్, గత నెల 17వ తేదీ రాత్రి గ్రామంలో గడ్డి మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే అతడిని చికిత్స నిమిత్తం జగిత్యాల, కరీంనగర్, ఆపై మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రులకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో ఆదివారం తెల్లవారుజామున అజిత్ మృతి చెందాడు. మృతుని తల్లి పొద్దుటూరి లక్షి ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## రియల్ ఎస్టేట్, బంగారం స్కీం పేరుతో మోసం

**బాధితురాలి ఆందోళన్యాయం చేయాలని పెద్దపల్లి పోలీసులకు ఫిర్యాదు**



**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

రియల్ ఎస్టేట్, బంగారం స్కీం పేరుతో తనను మోసం చేశారని బాధితురాలు ఒద్దం స్వరూప ఆవేదన వ్యక్తం చేసింది. పెద్దపల్లి శాంతి నగర్‌కు చెందిన భార్యా భర్తలు తోడేటి సంధ్య, బాపు తన వద్ద నుంచి రెండేళ్ల క్రితం 43 లక్షల రూపాయల అప్పు తీసుకున్నారని స్వరూప వెల్లడించింది. ఇప్పటివరకు కేవలం 20 లక్షల రూపాయలు మాత్రమే తిరిగి ఇచ్చారని, మిగతా బకాయిల గురించి అడిగితే దురుసుగా ప్రవర్తిస్తూ దూషిస్తున్నారని ఆరోపించింది. రియల్ ఎస్టేట్ వ్యాపారం, బంగారం స్కీంల పేరుతో తనను నమ్మించి మోసం చేశారని పేర్కొంటూ బాధితురాలు ఆదివారం ఆందోళనకు దిగింది. తనపై దాడికి పాల్పడిన తోడేటి సంధ్య, బాపులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, తన డబ్బులు తనకు ఇప్పించాలని కోరుతూ అప్పు తీసుకున్న వారి ఇంటి ముందే ధర్నా చేపట్టి, అనంతరం పెద్దపల్లి పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు.

## ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి

**గోదావరిఖని ,ప్రభాతవార్త:** రామగుండం 11వ డివిజన్ పరిధిలోని సంజయ్ నగర్ బస్తీలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్తీ పెద్ద బూడిద రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డివిజన్ ఐక్య వేదిక ప్రతినిధి లంక సురేష్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ 1908లో జన్మించి కుల వివక్షలను ఎదుర్కొంటూ విద్యలో ఉన్నత స్థాయికి ఎదిగిన గొప్ప వ్యక్తి అని పేర్కొన్నారు. భారతదేశ ఉప ప్రధానిగా



సేవలందించిన ఆయన, కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి సమానత్వ సాధన కోసం కృషి చేశారని గుర్తుచేశారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ చదువులో ముందుకు రావాలని ఆకాంక్షి ంచిన మహానేతగా ఆయన నిలిచారని అన్నారు. అలాగే, రక్షణ శాఖ మంత్రిగా ఇండోపాక్ యుద్ధ సమయంలో దేశానికి విశిష్ట విజయాలు అందించడంలో కీలక పాత్ర పోషించినట్టు వివరించారు. ఈ కార్యక్ర మంలో జీడి కుమార్, లంక సదానందం, మతంగి కనకరాజు, మారాపెల్లి రవికుమార్, గడ్డం రమేష్, గంగారపు మల్లయ్య, అడ్డూరు రాములు, ప్రకాష్, ఓదెలు తదితర బస్తీ పెద్దలు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతోత్సవాలు

**కోరుట్ల, ప్రభాతవార్త :**

దివంగత భారత దేశ మాజీ ఉప ప్రధాని, సమాతవాది డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడుగా, సంఘసంస్కర్తగా, రాజకీయవేత్తగా వెనుకబడిన



వర్గాల నుంచి ఎదిగి దేశానికి ఎనలేని సేవలు చేసిన మహానేత బాబు జగ్జీవన్ రామ్ అని ఆయన సేవలు భవిష్యత్ తరాలకు ఆదర్శమని పలువురు నాయకులు పేర్కొన్నారు. కోరుట్ల పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద అంగరంగ వైభవంగా జరిగిన ఆయన 119 వ జయంతి ఉత్సవాలలో పాల్గొన్న మున్సిపల్ ఛైర్పర్సన్ తిరుమల వసంత గంగాధర్, కమీషనర్ రవీందర్, బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వై అనూప్ రావు, విగ్రహదాత రుద్ర శ్రీనివాస్, ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్, కౌన్సిలర్లు, పట్టణ ప్రముఖులు మాట్లాడుతూ భారత పార్లమెంటులో 40 ఏళ్లపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా వ్యవహరించాడని, 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ అనే సంస్థను స్థాపించడంలో బాబు జగ్జీవన్ రామ్ కీలకపాత్ర పోషించాడన్నారు. 1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యాడని, ఆ తరువాత కార్మిక ఉద్యమాన్ని నిర్వహించాడన్నారు. 1946లో జోహార్ లాల్ నెహ్రూ ప్రభుత్వంలో అతిపిన్న వయసుకుడైన జగ్జీవన్ రామ్ మంత్రిగా,



అనంతరం జరిగిన పరిణామాల నేపథ్యంలో దేశ ఉప ప్రధానిగా బాధ్యతలు చేపట్టి అనేక సంస్కరణలకు ఆద్యుడుగా నిలిచాడన్నారు. ఈసందర్భంగా పలువురు దళిత సంఘాల నాయకుల కోరిక మేరకు నూతనంగా ఏర్పాటు కానున్న బాబు జగ్జీవన్ రామ్ మినీ ఫంక్షన్ హాల్ ఏర్పాటుకు 5 లక్షల ఎంపీ నిధులు కేటాయిస్తామని బిజెపి నాయకులు వెల్లడించారు. అనంతరం డా పేట భాస్కర్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ సేవలను కొనియాడుతునే ఆయన పేరిట ఏర్పాటు జరుగుతున్న పార్కు స్థలాన్ని, మహాలక్ష్మి దేవాలయ రహదారిని ఛిద్రం చేస్తూ వాగును బొందాలగడ్డగా మారుస్తున్న ఇసుక మాఫియా పై కొరడా ఝులిపించి వాటిని రక్షించవలసిన బాధ్యత పాలకులపై వుందని



డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ అన్నం లావణ్య అనీల్, కౌన్సిలర్లు మోర్తాడ్ లక్ష్మీ నారాయణ, తెడ్డు శ్రీజ విజయ్, సోగ్రాభీ, పొట్ట సురేందర్, కస్తూరి లక్ష్మీనారాయణ, తిరుమల వాసు, ఎలుగూరి కిరణ్, కాంగ్రెస్, బిజేపీ, బిఆర్ఎస్, ఎంఐఎం అధ్యక్షులు, నాయకులు, సమాజ్ వాదీ రాష్ట్ర కార్యదర్శి ముజాయిద్, దళిత సంఘాల ప్రముఖులు చిట్యాల భూమయ్య, లచ్చయ్య, వుయ్యల నర్సయ్య, చెట్పల్లి లక్ష్మణ్, బలిజ రాజారెడ్డి, బెక్కెం అశోక్, సామల్ల దశరథం, శనిగారపు రాజేష్, రామిల్ల రాంబాబు, రాళ్లపల్లి మహేష్, అల్లం రాజేష్, చిట్యాల నిఖీల్, కొండి పెల్లి సురేష్, జాగృతి జిల్లా అధ్యక్షురాలు డి.సుజాత, మున్సిపల్ మేనేజర్ చిట్యాల శ్రీనివాస్, సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్,



అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ అశోక్, సిబ్బంది, సంఘ సభ్యులు పాల్గొన్నారు. కోరుట్ల ఆర్టీసీ డిపోలో.... కోరుట్ల డిపోలో డిపో మేనేజర్ మనోహర్ ఆధ్వర్యంలో ప్రముఖ భారత స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక సంస్కర్త, మాజీ దేశ ఉప ప్రధానమంత్రి, బాబూజీగా ప్రసిద్ధి చెందిన, కార్మిక, రక్షణ, వ్యవసాయ శాఖల మంత్రిగా కీలక పాత్ర పోషించిన బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి వేడుకలు ఆదివారం జరిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో... పట్టణంలోని శ్రీ ప్రభాకర్ గ్రంథాలయంలో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావు 119వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాస భూమయ్య, చింత భూమేశ్వర్, సుతారి గంగమని, పోతుగంటి వెంకటేశ్వర్లు, పాతర్ల విజయ్, రాచకొండ పెద్ద దేవయ్య, ప్రేమ్ సాగర్, గంగాధర్, ప్రకాష్, లక్ష్మీకాంతం, లక్ష్మి, వెంకటేష్ , రాములు, నాయుడు తదితరులు పాల్గొన్నారు

# మన్నెగూడెంలో బాబు జగ్జీవన్ రాం జయంతి

**భీమారం, ప్రభాతవార్త:**

భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామంలో మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్ రాం 119వ జయంతి వేడుకలను అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేడిపల్లి పోలీస్ సబ్ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రాం జీవితం అనేక మందికి ఆదర్శప్రాయమని, సాధారణ కుటుంబంలో జన్మించి అసాధారణ నాయకుడిగా ఎదిగిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. దేశాభివృద్ధికి సంబంధించిన కీలక నిర్ణయాలలో ఆయన పాత్ర



విశేషమని, సుదీర్ఘకాలం పార్లమెంట్ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా సేవలందించిన అనుభవం ఆయన సొంతమని పేర్కొన్నారు. యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా డా. బాబాసాహెబ్ అంబేద్కర్, బాబుజీ వంటి మహనీయుల చరిత్రను తెలుసుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గల్ఫ్ అడ్వైజరీ కమిటీ సభ్యులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, గ్రామ సర్పంచ్ దుంపల నివేదిత రెడ్డి, ఉపసర్పంచ్ తేలు రాజేందర్, గంట శంకర్, మామిడి శ్రీను, దాసరి పరందామ్, గ్యాదె నాగరాజ్, మండల మాదిగ సంఘం అధ్యక్షుడు ఎర్ర గంగరాజం, అంబేద్కర్ మాదిగ యువజన సంఘం అధ్యక్షుడు అంబటి ఈశ్వర్, ఏనుగంటి జలంధర్, ఏనుగంటి మురళి, అంబటి గోపి, సోన్న లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ సమ్మేళనం కరపత్రాల ఆవిష్కరణ

**కోరుట్ల, ప్రభాతవార్త :**

కోరుట్ల పట్టణంలోని భీమునిదుబ్బ బస్తిలో ఈనెల 18వ తేదీన శనివారం సాయంత్రం స్థానిక జీజీఆర్ గార్డెన్స్ లో జరగబోయే హిందూ సమ్మేళన కరపత్రాన్ని సమితి సభ్యులు ఆవిష్కరించారు. ఈ ఆధ్యాత్మిక మహోత్సవానికి బీర్పూర్ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రధాన అర్చకులు స్వామీజీ వొద్దిపర్తి సంతోషాచార్యులు, ప్రధాన వక్తగా ఆర్ఎస్ఎస్ కరీనగర్ విభాగ్ భౌద్ధిక్ ప్రముఖ్ సామల కిరణ్ మార్గదర్శనం చేస్తారని, గోపూజ, లలితా సహస్రనామ పారాయణం, హనుమాన్ చాలీసా పారాయణం, సాంస్కృతిక



కార్యక్రమాలు ఉంటాయన్నారు. అనంతరం అల్పాహార ప్రసాద వితరణ ఉంటుందని సమితి సభ్యులు తెలిపారు. ఈ కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో భీమునిదుబ్బ హిందూ సమ్మేళన నిర్వహణ సమితి అధ్యక్షులు గాడిపెల్లి అంజయ్య, ప్రధాన కార్యదర్శి గట్ల ప్రకాష్, గౌరవ అధ్యక్షులు గుంటుక మహేష్, ముఖ్య సలహాదారులు వనపర్తి చంద్రమోహన్, రాచమడుగు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు చెన్న రఘుపతి, సురేఖ, మాధురి, రామ్మోహన్, ఆర్ఎస్ఎస్ జిల్లా సహ వ్యవస్థ ప్రముఖ్ గట్ల శివకుమార్ కోరుట్ల నగర కార్యవాహ గట్ల ప్రవీణ్, నగర భౌద్ధిక్ ప్రముఖ్ నారవేణి వేణు, బస్తీ ప్రముఖ్ కృష్ణమోహన్ సహాయ కార్యదర్శులు జాల వినోద్, వడ్లకొండ శ్రీనివాస్, సభ్యులు సురేష్, శ్యామ్, గంగరాజాం, సుదర్శన్ గంగాధర్, చరణ్ పాల్గొన్నారు

# కోరుట్ల వార్త



## ఫంక్షన్లో మిగిలిన అన్నం వితరణ

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



కోరుట్ల పట్టణంలోని కల్లూరు రోడ్డుకి చెందిన పిన్నంశెట్టి పూర్ణిత నవీన్ దంపతుల శ్రీమంతం ఫంక్షన్ సందర్భంగా మిగిలిన ఆహార పదార్థాలను పేదలకు వితరణ చేశారు. కోరుట్లకు చెందిన రాజయ్య ఫౌండేషన్ అధినేత నావనంది రమేష్ కు మిగిలిన ఆహారం ఉందని సమాచారం ఇవ్వగా వారు వెళ్లి సేకరించి కోరుట్ల పట్టణంలోని ఆకలితో ఉన్న నిరుపేదలకు అందజేశారు. నిరుపేదల ఆకలి తీర్చిన దంపతులు పూర్ణిత నవీన్ లకి మంచి ఆరోగ్యకరమైన సంతానం కలగాలని ప్రార్థించారు

## కష్టకాలంలో అండగా నిలిచిన శ్రీనివాస్



**మేడిపల్లి, ప్రభాతవార్త:**

మేడిపల్లి మండలంలోని కట్లకుంట గ్రామంలో మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా ఏఎస్ఐ శ్రీనివాస్ నిలిచారు. కష్టాల్లో ఉన్న నిరుపేద కుటుంబాలను గుర్తించి వారికి ఆహార ధాన్యాలు, నిత్యావసర సరుకులు మరియు ఆర్థిక సహాయం అందిస్తూ సానుభూతి చాటారు. ఇటీవల విద్యుత్ షాక్తో ప్రాణాలు కోల్పోయిన నేరత మారుతి కుటుంబానికి 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. రొండి జల కుటుంబానికి కూడా అవసరమైన సరుకులు అందజేశారు. కిట్టవ్వ కుటుంబానికి బియ్యం, నిత్యావసర వస్తువులతో పాటు ఆర్థిక సహాయం చేశారు. . ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ కష్టకాలంలో ముందుండి సహాయం చేసిన ఏఎస్ఐ శ్రీనివాస్ సేవాభావాన్ని ప్రశంసించారు. ఆయన చేసిన సహాయం బాధలో ఉన్న కుటుంబాలకు ఓదార్పు కలిగించిందని తెలిపారు. సమాజంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత మందికి ప్రేరణగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, స్థానికులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ, బార్ అసోసియేషన్ లకు సన్మానం

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీకి నూతనంగా చైర్మన్ గా ఎన్నికైన గడ్డం నారాయణరెడ్డి, డైరెక్టర్ గా ఎన్నికైన సూర శ్రీనివాస్ లకు అంగడి బజార్ లో గల మార్కండేయ దేవాలయంలో భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. జరిగింది. ఎన్నికైన చైర్మన్ డైరెక్టర్లు రైతుల ప్రయోజనాలకు కృషి చేస్తానని అన్నారు. అలాగే నూతనంగా ఎన్నికైన జగిత్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎర్ర నర్సయ్య, మిగతా పదవులకు ఎన్నికైన అందె మారుతీ, బెజ్జంకి ప్రవీణ్, సత్యనారాయణ లను ఏ సీ ఎస్ రాజ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అక్కెనపల్లి కాశీనాథం, సింగం గంగాధర్, వేముల పోచమల్లు, చిట్ల గంగాధర్, బాసెట్టి ప్రభాకర్, నరేందుల శ్రీనివాస్ రెడ్డి, గంగాధర్, కొత్తకొండ బాలన్న, వేముల దేవరాజ్యం, పెడమల వెంకట్రెడ్డి, రవి, బొందుకూరి శ్రీనివాస్, మామిడాల రాములు, సిరిపురం గంగారం, వడ్డేపల్లి మురళి, నాయని సంజీవరావు, గండ్ర ప్రవీణ్ రావ్, తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ జీవితం అందరికీ ఆదర్శం

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. బాబు జగ్జీవన్ రామ్ జీవితం అందరికీ ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్లు పి. చంద్రయ్య, శ్రీనివాస్ రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి, వివిధ కుల సంఘాల ప్రతినిధులతో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ ఉప ప్రధానిగా, వివిధ పదవులలో పని చేసి డా. బాబు జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించారని, అంటరానితనాన్ని రూపుమాపేందుకు ప్రజలను సంఘటిత పరుస్తూ పోరాడారని తెలిపారు. కేంద్ర వ్యవసాయ, కార్మిక, ఆహారం, ఉపాధి పునరావాసం, రవాణా తంతి తపాలా, రైల్వే, రక్షణ శాఖల క్యాబినెట్



మంత్రిగా, ఉప ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలు అందించారని తెలిపారు. 100 సంవత్సరాల తరువాత పరిస్థితులను ముందే గ్రహించి రచించిన పుస్తకాలతో ప్రజలలో చైతన్యం తీసుకువచ్చారని, వర్ణ వ్యవస్థను నిర్మూలించేందుకు కృషి చేశారని తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ సామాజిక సమానత్వం కోసం అహర్నిశలు శ్రమించారని, రాజ్యాంగంలో పొందుపరిచిన సామాజిక సమానత్వం ఫలాలను నేడు మనం అనుభవిస్తున్నామని తెలిపారు. మహనీయులు ఆచరించిన సన్మార్గాలను ప్రతి ఒక్కరు అనుసరించాలని, భావితరాలకు మహానుభావుల జీవిత చరిత్రలు తెలిసేలా ప్రభుత్వం కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిని కాపాడుకుందాం

**అవసరమైతే మరో ఉద్యమం..**

**ప్రభుత్వ నిర్ణయాలతో 40 వేల మంది కార్మికులకు ముప్పు**

**మెడికల్ బోర్డు, కారుణ్య నియామకాలను వెంటనే చేపట్టాలి**

**రౌండ్ టేబుల్ సమావేశంలో ఎమ్మెల్సీ కవిత వెల్లడి**

**గోదావరిఖని సింగరేణి నాయకులతో కలసి సమావేశం**

**గోదావరిఖని ,ప్రభాతవార్త:** తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న సింగరేణి సంస్థను కాపాడుకోవడానికి అవసరమైతే మరో భారీ ఉద్యమానికి సిద్ధమవుతామని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. ఆదివారం బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో సేవ్ సింగరేణి పేరుతో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. హింద్ మజ్దూర్ సభ సహకారంతో జరిగిన ఈ భేటీలో సింగరేణి కార్మికుల సమస్యలు, ప్రభుత్వ ప్రస్తుత విధానాలపై సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. ప్రస్తుత కాంగ్రెస్



ప్రభుత్వం అనుసరిస్తున్న అనాలోచిత నిర్ణయాల వల్ల సంస్థలో పనిచేస్తున్న సుమారు 40 వేల మంది కార్మికుల భవిష్యత్తు అంధకారంలో పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సింగరేణి గనులను ప్రైవేటు వ్యక్తులకు లేదా మైన్ డెవలప్‌మెంట్ ఆపరేటర్లకు కట్టబెట్టే ప్రయత్నాలను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. లాభాల్లో ఉన్న గనులను సంస్థే నేరుగా అభివృద్ధి చేయాలని ఆమె డిమాండ్ చేశారు. కార్మికుల చిరకాల వాంఛ అయిన మెడికల్ బోర్డును తక్షణమే ఏర్పాటు చేయాలని, పెండింగ్‌లో ఉన్న వారసుల సమస్యలను పరిష్కరించాలని కవిత కోరారు. కారుణ్య నియామక ప్రక్రియను వేగవంతం చేసి అర్హులైన వారికి ఉపాధి కల్పించాలని హితవు పలికారు. అలాగే, భూగర్భ గనుల్లో కఠిన పరిస్థితుల్లో పనిచేసే కార్మికులకు ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు ఇవ్వాలని కేంద్రాన్ని కోరారు. సింగరేణి అస్తిత్వాన్ని కాపాడుకునేందుకు రాజకీయాలకు అతీతంగా కార్మిక సంఘాలన్నీ ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్‌తో పాటు పలువురు కార్మిక నేతలు, తెలంగాణ జాగృతి ప్రతినిధులు పాల్గొన్నారు.

# కాట్నపల్లి లో యువత, విద్యార్థులకు క్రికెట్ బ్యాట్ల పంపిణీ



**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామ యువత, పాఠశాల విద్యార్థులు క్రీడల వైపు మళ్లేలా కాట్నపల్లి గ్రామ యువ నాయకుడు తాళ్లపల్లి మనోజ్ గౌడ్ ఆధ్వర్యంలో క్రికెట్ బ్యాట్లను పంపిణీ చేశారు. గ్రామంలోని అన్ని కాలనీలకు చెందిన యువతకు ఈ క్రీడా సామగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా మనోజ్ గౌడ్ మాట్లాడుతూ, నేటి యువత మొబైల్ ఫోన్లకు పరిమితమవుతూ క్రీడల నుండి దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మొబైల్ వినియోగం అధికమవడం వల్ల చెడు వ్యసనాలకు లోనయ్యే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.యువత వ్యసనాలకు దూరంగా ఉండి, గ్రామీణ క్రీడలకు దగ్గర కావాలని సూచించారు.యువత క్రీడల్లో రాణించేందుకు అవసరమైన సహాయం అందించడానికి తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువతతో పాటు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ గుడి వద్ద నీటి సమస్య పరిష్కారానికి నూతన బోరు

**రూ.70వేల సొంత ఖర్చులతో నూతన బోరు వేయించిన**

**ఏఎంసీ కమాన్ పూర్ వైస్ చైర్మన్**

**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ గ్రామంలోని ఎల్లమ్మ గుడి వద్ద నీటి సమస్య పరిష్కారానికి ఏఎంసీ కమాన్ పూర్ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, వెంకటలక్ష్మి రూ.70వేల స్వంత ఖర్చులతో నూతన బోరు వేయించారు. ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ జెడ్పీటీసీ చొప్పరి సదానందం, ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ ముఖ్య అతిథులుగా హాజరై పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గౌడ కుటుంబాల ఆరాధ్య దైవమైన ఎల్లమ్మ గుడికి వచ్చే భక్తుల సౌకర్యార్థం మద్దెల రాజయ్య దంపతులు తమ సొంత



నిధులతో బోరు వేయించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు వాజిద్ పాషా, యువజన మండల అధ్యక్షులు బక్కతట్ల వినీత్, అడవిశ్రీరాంపూర్ గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:**



మండలంలోని కూనారం గ్రామంలో ఆదివారం మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు..ఈ సందర్భంగా నిర్వాహకులు ప్రము ఖులు గ్రామ ప్రజలతో కలిసి మహనీయునికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆయన సేవలు మరువలేనివని దళితుల హక్కుల కోసం ఆయన జీవితాంతం పోరాడా రని గుర్తు చేశారుఈ కార్యక్రమంలో కూనారం గ్రామ సర్పంచ్ మంతెన రాజయ్య తో పాటు మండల మాజీ ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్ మాజీ జడ్పీటీసీ వంగళ తిరుపతి రెడ్డి ఉప సర్పంచ్ బోడకుంట్ల తిరుపతి మాజీ ఎంపీటీసీ కొల్లూరి రమాదేవిరాజమల్లు జయంతి వేడుకల నిర్వాహకులు ఎడెల్లి మల్లేష్,గుంపుల శంకర్ లతోపాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పోత్కపల్లి మాజీ సర్పంచ్ ప్రథమ వర్ధంతి

**ఓదెల,ప్రభాతవార్త:**



ఓదెల మండలంలోని పోత్కాపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సర్వ పుల్లమ్మ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు మాజీ సర్పంచ్ సర్వ నారాయణ సతీమణి మాజీ సర్పంచ్ సర్వ పుల్లమ్మ ప్రథమ వర్ధంతి ఆదివారం హన్మకొండలోని సుబేదారిలో ఆమె కుమారులు సర్వ రవీందర్ నాథ్, శ్రీధర్ ల నివాసంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్, పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ తోపాటు పలువురు నాయకులు అధికారులు హాజరై మాజీ సర్పంచ్ కు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్వ పుల్లమ్మ పోత్కాపల్లి సర్పంచ్ గా చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్వ పుల్లమ్మ కుటుంబ సభ్యులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతో కలిసి పని చేయాలని కోరుతున్నాం

**జగిత్యాల డిసిసి అధ్యక్షులు గాజంగి నందయ్య**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;** మాజీ మంత్రి జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీతో కలిసి పని చేయాలని కోరుతున్నామని జగిత్యాల డిసిసి అధ్యక్షులు గాజంగి నందయ్య పేర్కొన్నారు.జగిత్యాల పట్టణంలోజగిత్యాల జిల్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యంగి నందయ్య మాట్లాడుతూ రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా అవ్వకముందు కాంగ్రెస్ పార్టీ వెంటిలేటర్ పై ఉంది.. దాన్ని రేవంత్ రెడ్డి బ్రతికించాడు అన్నా అన్నారునాలుగు దశాబ్దాలుగా నేను మీ వెంటే ఉన్నా. పార్టీ ఎన్నడు మిమ్మల్ని ఇబ్బంది పెట్టలేదు..గౌరవంగానే చూసింది అన్నారుమీరు ఏ కార్యకర్తను కూడా ధరూరు దాటినివ్వలేదు ఎందుకని అన్నారుగత 20 సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీని విమర్శించిన మీరు ఈరోజు కాలేశ్వరం లేకపోతే తెలంగాణ నే లేదు అనే విధంగా మాట్లాడడం ఎంతవరకు సమంజసము అన్నారునెల రోజులలోనే బి ఆర్ ఎస్ పై మీకెందుకు ఇంత ప్రేమ వచ్చింది తెలపాలన్నారురేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎందుకు దిగిపోవాలి.. సంక్షేమ పథకాలు అమలు చేసినందుకా చెప్పాలి అన్నారుమీకు మంత్రి పదవి ఇచ్చి ఉంటే మీరు పార్టీకి రాజీనామా చేసేవారు కాదు కదా..? మీరే ప్రశ్నించారు మంత్రి పదవి నాకు ఎందుకు ఇవ్వలేదు అని అన్నారు కదామీ అనుచరులు డిసిసి అధ్యక్షుడు 20 లక్షలకు కౌన్సిలర్ టికెట్ అమ్ముకున్నాడు అని విమర్శిస్తే మీరు ఎందుకు వారించలేదు అన్నారు. ఈ సమావేశంలో జగిత్యాల మున్సిపల్ చేర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, పిసిసి కార్యదర్శి గిరి నాగభూషణం, వ్యవసాయ మార్కెట్ కమిటీ చేర్మన్ నారాయణ రెడ్డి,కాంగ్రెస్ సేవాదల్ రాష్ట్ర కార్యదర్శి ముఖేష్ ఖన్నా, ఎన్నారై సెల్ కన్వీనర్ చాంద్ పాషా, మైనారిటీ జిల్లా అధ్యక్షులు మన్సూర్ కౌన్సిలర్లు దుమాల రాజ్ కుమార్, చీటి లక్ష్మీనారాయణ, కూతురు రాజేష్, కూతురు శేఖర్, క్యాదాసు నవీన్, ప్రశాంతరావు, రవీందర్ రావు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బీరం రాజేష్, ఎన్. ఎస్. యూ. ఐ అధ్యక్షులు చెట్టే భార్గవ్, మాజీ కౌన్సిలర్ వీరబత్తిని శ్రీనివాస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వేసవిలో ఉపాధి హామీ కూలీలు జాగ్రత్తలు పాటించాలి

**అధిక ఉష్ణోగ్రతల వల్ల హీట్ స్ట్రోక్ ప్రమాదం.**
**కూలీలు ఆరోగ్య రక్షణకు జాగ్రత్తలు పాటించాలి**
**మండల వైద్యాధికారి డాక్టర్ ఎల్లాల అంజిత్ రెడ్డి.**



**మెట్‌పల్లి, ప్రభాతవార్త:** ప్రస్తుత వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీలు ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని మెట్పల్లి మండల వైద్యాధికారి డాక్టర్ ఎల్లాల అంజిత్ రెడ్డి అన్నారు. ఈసందర్భంగా ఆదివారం ఆయన పత్రికా ప్రకటనలో మాట్లాడుతూ.. ఎండల తీవ్రత కారణంగా హీట్ ఎగ్జాషన్,హీట్ స్ట్రోక్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉన్నందున కూలీలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అత్యంత అవసరమని తెలిపారు. ఉపాధి హామీ పనులు సాధారణంగా బహిరంగ ప్రదేశాలలో జరుగుతాయని, కూలీలు నేరుగా ఎండకు గురికావడం వల్ల తలనొప్పి, అలసట,వాంతులు,అధిక దాహం,శరీర బలహీనత వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. కొన్నిసార్లు హీట్ స్ట్రోక్ వంటి ప్రమాదకర పరిస్థితులు కూడా ఏర్పడే అవకాశం ఉందని,అందువల్ల పని స్థలాల్లో తగినంత తాగునీరు,నీడ ఏర్పాట్లు ఉండేలా చూసుకోవాలని సూచించారు.పని చేసే సమయంలో తలపై గుడ్డ లేదా టోపీ ధరించడం మంచిదని,శరీరంలో నీరు తగ్గకుండా ఉండేందుకు తరచుగా నీరు,మజ్జిగ, నిమ్మరసం వంటి ద్రవాలు తీసుకోవాలని సూచించారు. అధిక ఎండ ఉన్న సమయంలో కొంత విరామం తీసుకోవడం ద్వారా శరీరానికి విశ్రాంతి కల్పించుకోవాలని, ఎవరైనా కూలీకి తల తిరగడం, వాంతులు,తీవ్రమైన అలసట వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే పని ఆపి నీడలో విశ్రాంతి తీసుకోవాలని,అవసర్మైతే సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి వెళ్లి వైద్య చికిత్స పొందాలని తెలిపారు.

**ఉపాధి హామీ కూలీలు పాటించాల్సిన ముఖ్యమైన జాగ్రత్తలు..**

తరచుగా తగినంత నీరు త్రాగాలి. .. తలపై గుడ్డ,టోపీ లేదా తల కవర్ ధరించాలి. .. మధ్యాహ్నం ఎక్కువ ఎండలో పని చేసే సమయంలో విరామం తీసుకోవాలి. .. మజ్జిగ,నిమ్మరసం, ఓఆర్ఎస్ వంటి ద్రవాలు తీసుకోవాలి. .. లేత రంగు,సడలిన దుస్తులు ధరించాలి. .. తల తిరగడం, అలసట వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే విశ్రాంతి తీసుకోవాలి. .. అవసరమైతే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలి వేసవి కాలంలో ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, ముఖ్యంగా బహిరంగ ప్రదేశాల్లో పని చేసే ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా ఈ జాగ్రత్తలు పాటించాలని డా. ఎల్లాల అంజిత్ రెడ్డి తెలిపారు.

# మెట్‌పల్లి వార్త

## కౌన్సిలర్ శిరీష నవీన్‌లను సన్మానించిన మున్నూరు కాపులు

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:



14వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ గా గెలుపొందిన దొనికేల శిరీష నవీన్ లను మున్నూరు కాపు దుబ్బవాడ సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఆదివారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సమావేశంలో శాలువ, పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. మున్నూరు కాపు ల సంక్షేమం కోసం కృషి చేస్తామని కౌన్సిలర్ శిరీష నవీన్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు తోట ప్రసాద్, ఉపాధ్యక్షుడు జైపాల్, కార్యదర్శి ఆగ సురేష్, క్యాషియర్ ఉసికేల లక్ష్మణ్, తోట శివ కుమార్, దోమకొండ రమేష్, జంగిటి గంగాధర్, అరిగేలా భూమయ్య, శివన్నోళ్ల రాజు, గోల్కొండ నాగరాజు, శ్రీనివాస్, రామ్ రెడ్డి, నునుగొండ చంద్ర మోహన్, గుర్రాల కిషన్, గందే వేణు గోపాల్, విజయ్, దొమ్మటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే రాములు సేవలు చిరస్మరణీయం

మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:** మెట్ పల్లి మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి పనులు తర తరాలుగా గుర్తుండి పోయేలా చేశారని మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి పేర్కొన్నారు. ఆదివారం మాజీ ఎమ్మెల్యే మూడవ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని కోమిరెడ్డి రాములు నివాసంలో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే రాములు నియోజకవర్గం కి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్రోళ్ల హన్మండ్లు యాదవ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ కొమిరెడ్డి తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ బత్తుల ప్రసాద్, వాజిద్ బెగ్, బండారి శివ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మల్లాపూర్,ప్రభాతవార్త:



లయన్స్ క్లబ్ ఆఫ్ మల్లాపూర్ ఆధ్వర్యంలో నిర్వహించే రేకుర్తి కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తిరుపతి పేర్కొన్నారు. ముత్యంపేటలో ఆదివారం కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ.. ఈనెల 10న శుక్రవారం రోజున మండలంలోని ముత్యంపేట గ్రామపంచాయతీ పరిధిలో రేకుర్తి కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఈ వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని, దీనిని ముందుగా రేషన్ కార్డు ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకుని వచ్చి ఆపరేషన్ చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తేలు నరేష్,నాయకులు గంగ నరసయ్య,విష్ణు,రాజేష్ శశిధర్ రెడ్డి,మిల్క్ నవీన్, విష్ణు, పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం కార్యవర్గం ఎన్నిక

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:



మున్నూరు కాపు దుబ్బవాడ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన సంఘం అధ్యక్షుడు తోట ప్రసాద్, కార్యదర్శి ఆగ సురేష్ లు తెలిపారు. ఆదివారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ సంఘం ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా తోట ప్రసాద్, కార్యదర్శి గా ఆగ సురేష్, ఉపాధ్యక్షుడిగా నాగుల జైపాల్, క్యాషియర్ గా ఉసికేల లక్ష్మణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గా తోట శివ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దొనికేల నవీన్, దోమకొండ రమేష్, జంగిటి గంగాధర్, అరిగేలా భూమయ్య, శివన్నోళ్ల రాజు, గోల్కొండ నాగరాజు, శ్రీనివాస్, రామ్ రెడ్డి, నునుగొండ చంద్ర మోహన్, గుర్రాల కిషన్, గందే వేణు గోపాల్, విజయ్, దొమ్మటి శంకర్, సిర్ప నవీన్, షేర్ వేణు, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ సేవలు చిరస్మరనీయం

సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వర్ రావు .



**మెట్ పల్లి కల్చరల్,ప్రభాత వార్త:** బాబు జాగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరనీయం అని మెట్ పల్లి సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు అన్నారు. బార్ అసోసియేషన్, మండల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సంయుక్త ఆధ్వర్యం లో ఆదివారం బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి కార్యక్రమం, న్యాయ విజ్ఞాన సదస్సు పట్టణంలో నిర్వహించారు. జగ్జీవన్ ఫోటోకి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మాజీ ఉప ప్రధాన మంత్రి బాబు జగ్జీవన్ రామ్ పార్లమెంట్ సభ్యులుగా ఉన్నప్పుడు వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పుల కోసం అనేక చట్టాల్ని రూపొందించారని కొనియాడారు. కార్మికుల పక్షాన కూడా చట్ట సభల వేదికగా పోరాడిన బాబు జగ్జీవన్ ఈనాటి యువతకి ఆదర్శనీయం అన్నారు.ఈకార్యక్రమంలో ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి దయ్యా రాజారాం, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి రామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్ల రాజేందర్, సంయుక్త కార్యదర్శి మగ్గిడి నరసయ్య, సాంస్కృతిక కార్యదర్శి కాజీపేట స్రవంతి, కోశాధికారి శంకర్, సీనియర్ న్యాయవాదులు మగ్గిడి వెంకట నరసయ్య, కంతి మోహన్ రెడ్డి, గడ్డం శంకర్ రెడ్డి , రాంపల్లి జగన్ ,జెడి సుధాకర్, తలారి రాజశేఖర్, కోలా అశోక్, బాస రాములు, బత్తుల నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

-- జయంతి వేడుకల్లో పాల్గొన్న ప్రణవ్

**జమ్మికుంటహుజురాబాద్, ప్రభాత వార్త:** దేశంలో సామాజిక న్యాయం అందరికి అందేలా కొట్లాడిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని, దేశ రక్షణ, కార్మిక, వ్యవసాయ రంగంలో, తొలి ఉప ప్రధానిగా విశిష్ట సేవలు అందించారని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని సైదాపూర్ క్రాస్ రోడ్డు గల ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ... స్వాతంత్ర్యం అనంతరం మన స్వయంపాలనలో దేశ ప్రగతిలో పాలుపంచుకున్నారని, వారి ఆశయాలను కొనసాగిస్తూ తెలంగాణ ప్రభుత్వం వారి బాటలో నడుస్తూ రాష్ట్ర ప్రగతిని కాంకిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని, కౌన్సిలర్లు, నిర్వాహకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**చెల్పూర్‌లో...**హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ వంతడుపులా కస్తూరి ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... జగ్జీవన్ రామ్ చేసినటువంటి సేవలను గురించి వివరించి, ఆయన ఆశ సాధనకు సమిష్టి కృషి ఎంతో అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నెరేళ్ళ శ్రీనివాస్, మాజీ సర్పంచులు నెరేళ్ళ మహేందర్ గౌడ్, పొలంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, వార్డ్ సభ్యులు, గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.



## జీవితంపై విరక్తి చెంది వృద్ధుడు ఆత్మహత్య



**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :** మండలంలోని యామాపూర్ గ్రామానికి చెందిన జంబుక ఆశన్న 78 జీవితంపై విరక్తి చెంది ఆదివారం ఉదయం ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు గ్రామ సుంకరిగా పని చేసిన ఆశన్న గత సంవత్సరం నుంచి పని మానేసి ఇంటి వద్ద ఒక్కడే ఉంటున్నాడు, మృతుడి భార్య 20 సంవత్సరాల క్రితమే మరణించగా మృతుడికి ముగ్గురు కుమారులు ఉన్నారు. ఇంటి వద్ద ఒంటరిగా ఉన్నప్పటి నుంచి ఒంటరిగా బాధపడుతూ వయసు పైబడిన కారణంగా జీవితం పై విరక్తి చెంది అతని ఇంటి ముందు గల రేకుల షెడ్డు కి తాడుతో ఊరు పెట్టుకొని మరణించినాడని మృతుడి చిన్న కోడలు జంబుక మమత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**గంభీరావుపేట, ప్రభాతవార్త**

:స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్త మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి వేడుకలు ఆదివారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. సర్పంచ్ మల్లు గారి పద్మ ఆధ్వర్యంలో స్థానిక మేజర్ పంచాయతీ కార్యాలయ ఆవరణలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జయంతి పురస్కరించుకుని కేక్ కట్ చేశారు. భారతదేశానికి విశేష సేవలందించిన బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని కోరారు. సమతావాది సంఘసంస్కర్తగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి,



పంచాయతీ కార్యదర్శి వినీల్ రెడ్డి, అంబేద్కర్ సంఘాల మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల శంకర్, మాజీ సర్పంచ్ అక్కపల్లి బాలయ్య, వార్డు సభ్యులు దేవసాని కృష్ణ, ఎగదండి స్వామి, వరలక్ష్మి ్ర, గ్యార దేవరాజు, చిలుక ప్రశాంత్, అర్జున్, పంచాయతీ ఆపరేటర్ శిల్పా, సిబ్బంది పంతులు వారి సత్యం, గౌస్ ఉద్దీన్, శంకర్, ఇరిగి సందీప్, లక్కం నాంపల్లి లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో ముందుకువెళ్తాం

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త**

: భారత దేశ మాజీ ఉప ప్రధాని, దివంగత బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో ముందుకువెళ్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ప్రాంగణంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఆదివారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఎస్పీ మహేష్ బి గితే, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరయ్యారు. బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి ప్రభుత్వ విప్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, పంపిణీ చేశారు. తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు పాటలు ఆలపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేదీన మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహాన్ని హైదరాబాద్ లో సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించనున్నారని వెల్లడించారు. సిరిసిల్ల, వేములవాడ లో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



మహనీయులు సేవలు గుర్తు చేస్తూ వారు జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామని ప్రభుత్వ విప్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, పీడీ హౌసింగ్ వెంకట మాధవ రావు, మైనింగ్ ఏడీ క్రాంతి కుమార్, ఉద్యానవన అధికారి శరత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, డీవైఎస్ఓ రాందాస్, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిశోర్ కుమార్, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి భారతి, ఏఎస్ డబ్ల్యూఓ విజయలక్ష్మి ్ర, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, మున్సిపల్ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.**

.తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర సమరయోధుడు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను మండల కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోని మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల స్మరణలో 40 సంవత్సరాల ప్రజా జీవితం, పార్లమెంట్ లో అనుభవం కలిగిన వ్యక్తిగా అంటరానితనం నిర్మూలనకు, బడుగు వర్గాల అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి జీవన్ రామ్ అని అన్నారు. ఆయన సిద్ధాంతాలు, ఆశయ సాధన కోసం పాటుపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్, నాయకులు నరసింగం గౌడ్, లింగాల భూపతి, బైరినేని రాము, మచ్చ శ్రీనివాస్, ప్రతాపరెడ్డి, ఆసాని సత్యనారాయణ రెడ్డి, సర్పంచ్ సాగర్ గౌడ్, మునిగేలా రాజు, బండి పరశురాములు, సుద్దాల కర్ణాకర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ కొత్త రవి, ప్రశాంత్, పయ్యావుల శ్రీనివాస్, నాగేంద్రం, హన్మండ్లు, ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లెల్లలో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు.

**.తంగళ్ళపల్లి, ప్రభాతవార్త..**

తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలోని వ్యవసాయ విశ్వావిద్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి ని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి స్థానిక నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సమాజంలోని పీడిత వర్గాల అభ్యున్నతి కోసం, జీవితాంతం కృషి చేసిన బాబు జగ్జీవన్ రామ్ చిరస్థాయిగా నిలుస్తారనీ అన్నారు. దేశ నిర్మాణంలో, వ్యవసాయ, కార్మిక రంగాల్లో అయన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. అనగారిన వర్గాలకు విద్య, ఉపాధి రాజకీయ హక్కులను కల్పించడంలో జగ్జీవన్ రామ్ పాత్ర ఎంతో గొప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు

## పేదలకు వరం సీఎం సహాయ నిధి

**.తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.**

.తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టోని మాట్లాడుతూ ఆపద సమయంలో వైద్య ఖర్చుల కోసం అండగా ఉండాలని ప్రభుత్వం ద్వారా సీఎం సహాయ నిధి నుండి ఆర్థిక సాయం అందించడం జరుగుతుందన్నారు. అనంతరం లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, సర్పంచ్ సాగర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరసింగం గౌడ్, మండల మహిళా అధ్యక్షురాలు హారిక రెడ్డి, జిల్లా ఫిషర్ ప్రధాన కార్యదర్శి చెన్నమనేని ప్రశాంత్, డైరెక్టర్ ఆరేపల్లి బాలు, మునిగల రాజు, చందు, వెంకన్న, ప్రభుదాస్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆయా గ్రామాల్లో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకులు

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

మండలములోని ఆయా గ్రామాల్లో భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఆదివారం అధికారులు అధికారికంగా నిర్వహించారు. చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పేదల పాలిట పెన్నిధి అని పలువురు కొనియాడారు. దేశానికి ఆదర్శ ప్రాయుడు అని, ఆశయ సాధనకు అందరు కృషి చేయాలనీ పలువురు సర్పంచులు సూచించారు. అధికారికంగా నిర్వహించే కార్యక్రమంలో అధికారులు పాల్గొనలేదనే విమర్శలు వెళ్ళు వెత్తాయి. ఈ కార్యక్రమంలోమండల స్థాయి అధికారులు ఆయా గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే కవ్వంపల్లి రాక

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

మండలములోని ఆయా గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్స వానికి స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సోమవారం రానున్నారని పార్టీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి తెలిపారు. మండలములోని కిష్టారావుపల్లెలో నిర్మించిన పంచాయతీ భవన ప్రారంభంతో పాటు మండల కేంద్రములో చెక్కుల పంపిణితో పాటు మొక్కజొన్న, పొద్దు తిరుగుడు పంట కొనుగోలు కేంద్రాల ప్రారంభం, పత్తికుంట పల్లెలో అసంపూర్తిగా ఉన్న ఫంక్షన్ హాలు పనుల ఆరంభం కార్యక్రమం లో పాల్గొంటారన్నారు.

# సిరిసిల్ల వార్త



## డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



భారత మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని మండలంలోని పెద్దలింగాపూర్ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గన్నెరం వసంత నర్సయ్య, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పాల్గొని చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పెద్దలింగాపురం గ్రామంలోబిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎండి హైదర్ పాషా అఫీజా కూతురు పెళ్లికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలోమాజీ జడ్పీ వైస్ చైర్మన్ వేణు, మండల పార్టీ అధ్యక్షులు నర్సింహ రెడ్డి, నాయకులు రమేష్, ర్యాగటి రమేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు

## సారంపల్లి లో ఉచిత వైద్య శిబిరం

**..తంగళ్ళపల్లి ప్రభాతవార్త.**



.తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ గుగ్గిళ్ళ లావణ్య నర్సయ్య ల ఆధ్వర్యంలో వేద మల్టీ స్పెషలిటీ హాస్పిటల్ సిద్దిపేట, సారంపల్లి గ్రామ బిడ్డ డాక్టర్ బాలసాని ప్రశాంత్ గౌడ్ సహకారంతో డాక్టర్ ఆదర్శ్ చిల్డ్రన్ స్పెషలిస్ట్, డాక్టర్ శ్రీధర్ జనరల్ ల్యాప్రోస్కోపీ సర్జన్ లచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో పిల్లలకు, పెద్దలకు వైద్య పరీక్షలు నిర్వహించి వైద్యులు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన వైద్యులకు గ్రామ పంచాయతీ పాలకవర్గం, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుగ్గిళ్ళ లావణ్య నర్సయ్య, వార్డ్ సభ్యులు సుంకటి రమేష్, రాధ వినయ్, ఎండి ఖాదర్, బుర్ర భారతవ్వ, దాసరి లలిత, గుండి శారద, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మునిగేలా రాజు, కాంగ్రెస్ పార్టీ మానవ హక్కుల యువజన విభాగం జిల్లా అధ్యక్షులు గుగ్గిళ్ళ భరత్ గౌడ్, బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ కోల అంజనేయులు, సుంచుల కుమారస్వామి, గడ్డమీది శ్రీనివాస్, జింక ఆనందం, సుంచుల కిషన్, బాలుసాని రమేష్, బుర్ర శ్రీనివాస్, కోల ఎల్లయ్య, దాసరి ఆంజనేయులు, రాముల బాబు, గుగ్గిళ్ల రాము, అభిషేక్, శరత్, బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు

## ఆర్టీసీ డ్రైవర్ ఉదారత

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



మండలములోని కిష్టారావుపల్లె గ్రామ పరిధిలోని ముస్కుపల్లె కు చెందిన ముస్కు రమేష్ ఆదివారం తన ఉదారత చాటుకున్నారు. తెలంగాణ రోడ్డు రవాణా సంస్థలోడ్రైవర్ గా పని చేస్తున్న రమేష్ తన స్వంత ఖర్చులతో గుంతల మయంగా ఉన్న రోడ్డును చదును చేయించాడు. ముస్కుపల్లె నుండి వయా ఓబుళాపూర్ మీదుగా సిరిసిల్ల వెళ్లే రోడ్డు పూర్తిగా గుంతలుగా మారడముతో తనే స్వంత ఖర్చులతో ఓబుళాపూర్ వరకు ట్రాక్టర్ ల సాయముతో మొరంతో రోడ్డును చదును చేయించి ఆదర్శంగా నిలిచారు. నిత్యం డ్రైవర్ లు పడుతున్న కష్టాలను దృష్టిలోపెట్టుకొని కార్యక్రమం చేపట్టినట్లు రమేష్ తెలిపారు. నాయకులు చేపట్టని పనిని డ్రైవర్ రమేష్ చేపట్టినందుకు ప్రజల నుండి ప్రశంసలు పొందారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే రోడ్డుకు శాశ్వత పరిష్కారం చూపించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# మహనీయుల ఆశయాలు కొనసాగించాలి

## -ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





జగిత్యాల పట్టణంలోని మంచినీళ్ళ బావి దగ్గర షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఆదివారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూస్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ నిరుపేద కుటుంబంలో జన్మించి కేంద్రమంత్రిగా, ఉప ప్రధానిగా దేశ ప్రజలకు ఎనలేని సేవలు అందించారని తెలిపారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆనాటి ప్రభుత్వం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కూతురు మీరా కుమారికి స్పీకర్ పదవి ఇచ్చి సముచితంగా గౌరవించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. దేశానికి సేవలు అందించిన మహనీయులు విగ్రహాలు జిల్లా కేంద్రంలో ఏర్పాటుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. జిల్లాలో కూడళ్లు అభివృద్ధికి 10 కోట్లు మంజూరు చేశామని, అలాగే రహదారుల అభివృద్ధి కూడా జరుగుతుంది కాబట్టి దేశ ప్రజలకు సేవకులు అందించిన మహనీయుల విగ్రహాలు ఏర్పాటుకు కృషి చేస్తామని, విగ్రహాలు ఏర్పాటుకు ప్రతి ఒక్కరు సహకరించాలని అందరినీ కోరారు. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ బీహార్ లోని చిన్న కుగ్రామంలో జన్మించిన డా బాబు జగ్జీవన్ రామ్ దేశానికి కేంద్ర మంత్రిగా, ఉప ప్రధానిగా తన అమూల్యమైన సేవలందించారని ఆయన సేవలను కొనియాడారు. స్వాతంత్ర్య పోరాటంలో చురుకుగా పాల్గొన్న గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడని తెలిపారు. ప్రతి ఒక్కరూ కృషి, పట్టుదలతో సాధన చేస్తే విజయం సాధ్యమవుతుందని నిరూపించిన గొప్ప వ్యక్తి డా బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. అన్ని వర్గాలకు సమాన అవకాశాలు మరియు సామాజిక న్యాయం కోసం డా బాబు జగ్జీవన్ రామ్ విశేషమైకృషి చేశారని తెలిపారు. అంతకుముందు వివిధ సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ డా. బాబు జగ్జీవన్ రావ్ యొక్క గొప్పదనాన్ని వివరించడం జరిగింది. తదనంతరం డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి, జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి కె. రాజ్ కుమార్, జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు, ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కమిటి సభ్యులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## బలహీన వర్గాల హక్కుల రక్షకుడు జగ్జీవన్ రామ్

మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




బడుగు బలహీన వర్గాల హక్కుల రక్షకుడు, భారత మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు జగిత్యాల పట్టణంలో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి తన స్వగృహంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ స్వాతంత్రం కోసం పోరాడిన యోధుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన జగ్జీవన్ రామ్ ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడిన గొప్ప నేత అని కొనియాడారు. ఇందిరా గాంధీ మంత్రివర్గంలో ఉంటూనే అత్యవసర పరిస్థితిని ఎదిరించి రాజీనామా చేసిన ధైర్యశాలి అని, ఆయన పోరాట పటిమ నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. దేశంలో హరిత విప్లవం ద్వారా ఆహార భద్రత కల్పించడంలో జగ్జీవన్ రామ్ పోషించిన పాత్ర చిరస్మరణీయమని, ఆయన అడుగుజాడల్లో నడుస్తూ రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో బాబు జగ్జీవన్ రామ్ కుమార్తె మీరా కుమార్ తన విశేష అధికారాలతో సహకరించి తెలంగాణ ప్రజల కల సాకారం చేశారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో నిరుపేద వర్గాలకు అండగా నిలవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ముఖ్యంగా విద్యా, వ్యవసాయ రంగాల్లో వైఫల్యాలు కనిపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం 270 కోట్ల రూపాయలు విడుదల చేసినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం తన వాటా చెల్లించకపోవడం వల్ల ఆ నిధులు వెనక్కి వెళ్లడం దురదృష్టకరమని విమర్శించారు. వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర కల్పించాలని, బలహీన వర్గాలకు రావాల్సిన రిజర్వేషన్ హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు. మహనీయుల జయంతి ఉత్సవాలు నిర్వహించడమే కాకుండా, వారి ఆశయాలను అమలు చేసినప్పుడే నిజమైన నివాళి అని, జీవితం చివరి అంకం వరకు అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాటం చేస్తానని జీవన్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ అమర్ రహే అంటూ నినదించారు.

# ఘనంగా గండి వేంకటేశ్వరస్వామి ప్రథమ వార్షికోత్సవం

## కమనీయం.. రామణీయం గండి వెంకన్న కళ్యాణం

సారంగాపూర్ ప్రభాత వార్త :





మండలం లో ని రేచపల్లి గ్రామంలో ఆదివారము రోజు ఉదయం "శ్రీ గండి వెంకటేశ్వరస్వామి ప్రథమ వార్షిక మహోత్సవము ఘనంగా నిర్వహించారు ఈ సందర్భముగా అలిమేలు మంగ, భూదేవి సమేత గండి వేంకటేశ్వరస్వామి తిరుకళ్యాణ మహోత్సవము కామణీయం రమనీ యంగా నిర్వహించారు ఉదయం గ్రామములో స్వామివారి ఎదురుకోలు నిర్వహించారు ఉదయం విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనము, రక్షా బంధనము, నవ కలశ స్థాపన, మూల విరాట్ పంచామృతాభిషేకము, కుంభ ప్రోక్షణ, మూలమంత్ర హోమము, ప్రాయశ్చిత్త హవనము, పంచసూక్త హవనము, మన్యుసూక్త హవనము, పూర్ణాహుతి, శ్రీ అలిమేలు మంగ భూదేవి సమేత శ్రీ గండి వేంకటేశ్వరస్వామి తిరుకళ్యాణ మహోత్సవము, తీర్థప్రసాద వితరణ, మంగళాశాసనము, పండిత సన్మానము కార్యక్రమాలు నిర్వహించారు భక్తులకు అన్న ప్రసాదం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ వేడుకల్లో గ్రామ భక్తులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# జగిత్యాల వార్త

## బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి ఉత్సవాలు అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంఘాల అధ్యక్షుడు ఎలగుర్తి రవి, రాష్ట్ర కార్యదర్శి కొత్తూరి స్వామి నాయకత్వం వహించారు. మండల కేంద్రంలోని బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నేతలు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో నాయకులు ఆయన సేవలను స్మరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి కొత్తూరి స్వామి మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ భారత ఉప ప్రధానమంత్రిగా, కేంద్ర రక్షణ శాఖ మంత్రిగా, కార్మిక శాఖ మంత్రిగా దేశానికి విశేష సేవలందించారని పేర్కొన్నారు. ముఖ్యంగా అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి, సామాజిక న్యాయం పట్ల ఉన్న నిబద్ధత ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అన్నారు. ఆయన ఆలోచనలను యువత అనుసరించాలని పిలుపునిచ్చారు. అనంతరం రాబోయే అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14న ఉత్సవాల కోసం కమిటీని ప్రకటించారు. కమిటీ అధ్యక్షుడిగా పర్లపెల్లి అఖిల్, ఉపాధ్యక్షుడిగా చిటిపాక రమేష్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కొడిమ్యాల సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి, ఉప సర్పంచ్ గుర్రం నరసయ్య, మాజీ వైస్ ఎంపీపీ పర్లపెల్లి ప్రసాద్, రామకిష్టాపూర్ సర్పంచ్ నేరెళ్ల మహేష్, దోమకొండ నర్సయ్య, దుబ్బాక నారాయణ, పర్లపెల్లి ప్రభుదాస్, రామంచ లక్ష్మణ, లింగాల అజయ్, గోల్కొండ రాజు, పెంట మల్లేశం, పడిగెల దేవయ్య, పెంట రామయ్య, శంకర్, శేఖర్, అరవింద్, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజెన్స్ ఆధ్వర్యంలో బాబు జగజ్జీవన్ రాం జయంతి వేడుకలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



:తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్స్ సంఘాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో బాబు జగజ్జీవన్ రాం 119జయంతి, సమానత్వ దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఆదివారం సీనియర్ సిటిజెన్స్ కార్యాలయంలో బాబు జగజ్జీవన్ రాం చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్బంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ సమానత్వ దినోత్సవం సందర్బంగా సామాజిక సాధికారత కు పునరంకితమవుదా మన్నారు. 1991లో భారత ప్రభుత్వం బాబూ జగజ్జీవన్ రాం చిత్రం తో పోస్టల్ స్థాంపు విడుదల చేసి గౌరవించిదన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజెన్స్ జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, పెన్షనర్ల జిల్లా కార్యదర్శి పి. సి హన్మంత్ రెడ్డి, నాయకులు పూసాల అశోక్ రావు, ఎం. డి యాకూబ్, ప్రకాష్ రావు, విఠల్, రాజేందర్ రావు, యా కూబ్ హుస్సేన్, ఎం. డి. ఎక్ బాల్, మానాల కిషన్, సింగం గంగాధర్, కట్ట గంగాధర్, కస్తూరి శ్రీమంజరి, జలజ, సింగం పద్మ, బక్కశెట్టి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ వార్త



# జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

## దళితుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

వ్యవసాయ శాఖ మంత్రిగా,రక్షణ శాఖ మంత్రిగా,ఉపప్రధాని గా దేశానికి 30 ఏళ్ల సేవలందించిన జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు అందరం కృషి చేద్దామని జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. జగ్జీవన్ రామ్ 119వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం జిల్లా కేంద్రంలోని మంచిర్యాల చౌరస్తా వద్ద ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహానికి ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు, వివిధ సంఘాల నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మేడిపల్లి సత్యం మాట్లాడారు. మహనీయుల మాదిరి మనం కూడా ఉన్నతంగా ఆలోచించి గొప్ప పనులు చేయాలని సూచించారు. ఇండో పాక్ యుద్ధ సమయంలో దేశాన్ని కరువు నుంచి కాపాడిన మహనీయుడని జగ్జీవన్ రాము ను కొనియాడారు.తెలంగాణ రాష్ట్ర సాధన లోనూ జగ్జీవన్ రామ్ కుమార్తె అప్పటి లోక్ సభ స్పీకర్ కీలక పాత్ర పోషించి బిల్లు పాస్ చేయించారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం దళితులకు అధిక ప్రాధాన్యత నిస్తుందన్నారు. దళితులకు ఇందిరమ్మ ఇల్లు, అసైన్డ్ భూములు ఇచ్చినట్లు తెలిపారు.కాంగ్రెస్ హయాంలో ఎస్సీ వర్గీకరణ జరిగిందని.. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ కు చట్టబద్ధత కల్పించడంతో నేడు అనేక గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వివరించారు.జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు అనుగుణంగా ప్రతి ఒక్కరు ఉన్నత చదువులు చదివి సమాజ అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు.కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ ఎస్సీ సంక్షేమ శాఖ ద్వారా, ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా అందించే సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలపై అవగాహన పెంచుకోవాలని పేర్కొన్నారు.మీ సమస్యలను మా దృష్టికి తీసుకువస్తే పరిష్కరించి అండగా ఉంటామని భరోసానిచ్చారు. దేశానికి జగ్జీవన్ రామ్ అందించిన సేవలు వెలకట్టలేనివని.. ఆ మహనీయుడు స్ఫూర్తితో ముందుకు సాగుదామని పేర్కొన్నారు. కరీంనగర్ సీపీ గౌస్ ఆలం మాట్లాడుతూ న్యాయ శాఖ మంత్రిగా, రక్షణ శాఖ మంత్రిగా, వ్యవసాయ శాఖ మంత్రిగా దేశానికి 30 ఏళ్లు సేవలందించిన మహనీయుడు జగ్జీవన్ రామ్ అని అన్నారు. సమానత్వం కోసం ఎంతో కృషి చేశాడని వివరించారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల విచారణ, పరిహారం అందించే విషయంలో ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే దేశ అభివృద్ధి కోసం మనం చేసే వృత్తిలో బలహీన వర్గాలకు అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. నగరపాలక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మహనీయుల ఆలోచనలు, పనులను స్ఫూర్తిగా తీసుకొని.. మన హక్కులు, విధులు తెలుసుకోవాలన్నారు.ఈ సందర్భంగా అంబేద్కర్ స్టడీ సర్కిల్ లో చదివి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన పలువురు, సంక్షేమ వసతిగృహాల్లో ఉంటున్న విద్యార్థులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా కులాంతర వివాహాలు చేసుకున్న పలువురికి ప్రోత్సాహకాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల (రెవెన్యూ) కలెక్టర్ లక్ష్మీ కిరణ్, కరీంనగర్ ఆర్డిఓ మహేశ్వర్, జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు, అంబేద్కర్ యువజన సంఘం, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.




## జిల్లాకోర్టులో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**కరీంనగర్ లీగల్,ప్రభాతవార్త:**

కరీంనగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ఆవరణలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి సిహెచ్ కిరణ్ కుమార్ ల ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా న్యాయవాదులు జగ్జీవన్ రామ్ సేవలను, ఆదర్శాలను ఈ సందర్భంగా కొనియాడారు.అనంతరం స్వీట్ల పంపిణి గావించారు.ఈ కార్యక్రమం లో దేవకిషన్,బెజ్జంకి శ్రీకాంత్, మదన్ బాబు, సజ్జన్ కుమార్, పూరెల్లి రాములు, బాలకిషన్ రావు, ముద్దమళ్ళ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

**న్యాయవాదుల క్రికెట్ పోటీలు:**

కరీంనగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలో క్రికెట్ పోటీలను నిర్వహించారు. కరీంనగర్, వరంగల్ బార్ అసోసియేషన్ న్యాయవాదుల మధ్య నిర్వహించిన ఈ క్రికెట్ పోటీలలో వరంగల్ జట్టు కరీంనగర్ జట్టుపై విజయం సాధించింది. విజయం సాధించిన వరంగల్ జట్టు ను కరీంనగర్ అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్ ప్రధాన కార్యదర్శి సిహెచ్ కిరణ్ కుమార్, ఇతర కార్యవర్గ సభ్యులు అభినందించారు.



## సామాజిక బాధ్యతగా ఆవో గావ్ చలే

### ఐఎంఏ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త :**

సామాజిక బాధ్యతతోనే ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో "ఆవో గావ్ చలే" పేరుతో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని ఐఎంఏ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు డా.ఏ.శైలజ, డా.ఎన్.మహేష్ బాబులు అన్నారు. ఆదివారం చింతకుంటలోని రైతు వేదికలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డా.ఏ.శైలజ మహిళలలో రక్తహీనత సంబంధిత పరీక్షలు, ఈఎన్‌టి నిపుణులు డా.ఎన్.మహేష్ బాబు వినికిడి సంబంధిత పరీక్షలు, డా.శ్రీధర్ చాట్లా రక్తపోటు, మధుమేహం సంబంధిత పరీక్షలు, శిశు వైద్య నిపుణులు డా.మల్లికార్జున్ పోషకాహార లోపంతో ఉన్న పిల్లలకు పరీక్షలు, కంటి వైద్య నిపుణులు డా.జ్యోతి రెడ్డి కంటి పరీక్షలు, చూపు లోపాలు, ఇన్‌ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డా.వి.నీలిమ ఇన్‌ఫెర్టిలిటీ పై సామాజిక అవగాహన, వేరువేరుగా తగిన పరీక్షలు చేసి, సుమారు 200 మందికి ఉచిత మందులు, చికిత్స అందించారు. యశోద కృష్ణ హాస్పిటల్, సివివిఎంవి హాస్పిటల్, వాసర హాస్పిటల్ లకు చెందిన ల్యాబ్ టెక్నీషియన్ లు, సిబ్బంది శిబిరంలో సేవలందించారు. ఈ కార్పొరేటర్ గడ్డి ప్రదీప్, మోహన్, శ్రావణ్, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.




## అంధుల పాఠశాలలో 'హ్యాపీ సండేస్' సందడి

**కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:**

నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా నిర్వహిస్తున్న 'హ్యాపీ సండేస్' కార్యక్రమంలో ఆదివారం స్థానిక అంధుల పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ ప్రతిభను ఆవిష్కరించి అందరినీ ఆకట్టుకున్నారు. చిన్నారుల ఆటలు, పాటలు, నృత్య ప్రదర్శనలు అక్కడి వాతావరణాన్ని ఉత్సాహ భరితంగా మార్చాయి. విద్యార్థుల ప్రదర్శనలను చూసిన అధికారులు, అతిథులు వారి ప్రతిభను ప్రశంసించారు. సరైన ప్రోత్సాహం, అవకాశాలు లభిస్తే ఈ పిల్లలు అద్భుతాలు సృష్టించగలరని అభిప్రాయ పడ్డారు. కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేషన్ మెడికల్ హెల్త్ అధికారి సుమన్ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలున్న విద్యార్థుల అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు సమాజం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఉత్తమ ప్రతిభను కనబరిచిన మొదటి 10 మందికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఏంహెచ్ఓ సుమన్ కుమార్ తో పాటు యోగ టీచర్ మల్లిక, అజయ్ కుమార్, అంధుల పాఠశాల టీచర్ దేవిక, శానిటేషన్, డిఆర్ఎఫ్ సిబ్బంది, దాదాపు 80 మంది విద్యార్థులు పాల్గొన్నారు.




## ఘనంగా స్వర్ణోత్సవ వేడుకలు.

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :**

శ్రీ రామచంద్ర మిషన్ జోనల్ కోఆర్డినేటర్ వెంకటరమణ, జిల్లా కోఆర్డినేటర్, అశోక్ ల ఆధ్వర్యంలో ఆదివారం తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీ సెంటర్లో" స్వర్ణోత్సవ వేడుకలు" ఘనంగా నిర్వహించారు. 1975 సంవత్సరంలో కరీంనగర్ కేంద్రం సహజ మార్గ పద్ధతిగా ప్రారంభమై నేటికీ 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ సర్వోత్సవ వేడుకలు నిర్ణయించినట్లు నిర్వాహకులు తెలిపారు. స్వర్ణోత్సవ వేడుకల్లో భాగంగా అభ్యాసులు ధ్యానంతో పాటుగా హార్ట్ ఫుల్ నెస్ తో



కలిగే ప్రయోజనాలు వివరించారు. దాదా పు ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి 450 మంది అభ్యాసకులు హాజరయ్యారు. ధ్యానంతో ప్రతి ఒక్కరూ విశా నిర్దేశకులుగా మారాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెంటర్ కోఆర్డినేటర్ రాజేశం, సీనియర్ ప్రీ సిస్టర్ సింగమరాజు, రామకృష్ణ కాలనీ సర్పంచ్ గుజ్జుల శ్వేత ప్రణీత్ రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అభ్యాస కులు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్ బీజేపీ మండల అధ్యకులుగా చింతం శ్రీనివాస్...

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా మండలంలోని మక్తపల్లి గ్రామానికి చెందిన చింతం శ్రీనివాస్



ను నియమిస్తూ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా అధ్యక్షులు చింతం శ్రీనివాస్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు ఈ పదవి బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, బీజేపీ కార్యకర్తలు అందరి సహకారంతో బిజెపి పార్టీ ని మరింత బలోపేతం చేస్తానని అన్నారు. ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## అన్ని రంగాలలో ఆర్యవైశ్యుల వాటా అవసరం

### ఆవోపా సలహాదారుడు స్వరాజ్య బాబు

**కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త:**

అన్ని రంగాలలో ఆర్యవైశ్యుల వాటా ఉండాలని ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర ముఖ్య సలహాదారు గంజి స్వరాజ్ బాబు పిలుపునిచ్చారు. జిల్లా ఆవోప ఆధ్వర్యంలో కృష్ణనగర్ లోని ఆవోపా భవనంలో ఆదివారం ఇటీవల గెలుపొందిన ఆర్యవైశ్య కార్పొరేటర్ లకు, బార్ సభ్యులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ అన్ని రంగాల్లో ఆర్య వైశ్యులు ముందుకు సాగాలని, అందరు ఐక్య మత్యంగా, సహాయ సహకారాలు అందించుకొని, బలమైన శక్తిగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆవోప జిల్లా అధ్యక్షుడు కొమురవెల్లి వెంకటేశం, గెలుపొందిన కార్పొరేటర్లు వంగల పవన్, కొలిపాక రమ్యశ్రీ శ్రీనివాస్, బార్ అసోసియేషన్ లో గెలుపొందిన బండ శివకుమార్, నీరుమళ్ళ సంధ్యారాణి, అవోపా రాష్ట్ర ఉపాధ్యక్షులు సామ నారాయణ, జిల్లా అవోపా ప్రధాన కార్యదర్శి అయిత ఈశ్వర ప్రసాద్, కోశాధికారి కట్కూరి సుధాకర్, ఉపాధ్యక్షులు కొత్త ప్రకాశ్, పబ్బ అరుణ, కొండూరు శ్రీనివాస్, తోడుపనూరు దశరథం, తదితరులు పాల్గొన్నారు.



## డంపింగ్ యార్డ్ రద్దుకై మున్సిపల్ తీర్మానం

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

హుజూరాబాద్ శివారులోని సిర్సపల్లి-గణేష్ నగర్ పరిధిలో ప్రజలకు ఇబ్బందిగా మారిన డంపింగ్ యార్డ్‌ను రద్దు చేస్తూ మున్సిపల్ కార్యాలయంలో అధికారికంగా తీర్మానం చేశారు. పట్టణ ప్రజల ఆరోగ్యం, విజ్ఞప్తులను దృష్టిలో ఉంచుకుని మున్సిపల్ పాలకవర్గం ఈ నిర్ణయం తీసుకుంది. మున్సిపల్ చైర్‌పర్సన్ గొంటాల సుహాసిని, వైస్ చైర్మన్ గూడూరి అంజలి, వార్డు కౌన్సిలర్లు అందరూ కలిసి ఈ రద్దు తీర్మానాన్ని ఆమోదించారు. ఆమోదించిన తీర్మాన పత్రాన్ని డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాటంలో ఉన్న అఖిలపక్ష జేఏసీ కమిటీ ప్రతినిధి ఈశ్వర్ రెడ్డికి ఆదివారం మున్సిపల్ నేతలు స్వయంగా అందజేశారు. నివాస ప్రాంతాలకు ఇబ్బందిగా ఉన్న యార్డ్‌ను తొలగించేందుకు తీసుకున్న ఈ చర్యపై పట్టణ ప్రజలు, జేఏసీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## హుజూరాబాద్ శివారులో డంపింగ్ యార్డ్ రద్దు చేయాలని అర్ధనగ్న నిరసన

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

పట్టణ పరిసర ప్రాంతంలో ప్రభుత్వం ఏర్పాటు చేయతలపెట్టిన డంపింగ్ యార్డ్ ను వెంటనే రద్దు చేయాలని కోరుతూ 14వ రోజు హుజూరాబాద్ లో అంబేద్కర్ విగ్రహం వద్ద ఆర్యవైశ్య సంఘ నాయకుడు అకినపల్లి రమేష్ ఆదివారం అర్ధ నగ్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రజల ఇబ్బందులను గుర్తించి రద్దు చేయాలన్నారు. అనంతరం రైతు ప్రజాసంఘాల జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు మాట్లాడుతూ... జనాభిప్రాయ సేకరణ చేయకుండా హుజూరాబాద్ మున్సిపల్ సరిహద్దు ప్రాంత సిర్సపల్లి లో గుట్టుచప్పుడు కాకుండా ఎలాంటి పర్యావరణ నిబంధనలు పాటిం చకుండా నిర్మించ తలపెట్టిన డంపింగ్ యార్డు ను రద్దు చేస్తూ రెండు వారాల్లోగా అధికార ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే తెలంగాణ ఉద్యమం తరహాలో ఉద్యమించి వేలాది మందితో హుజూరాబాద్ హైవే ను చతుర్ముఖ వ్యూహం తో అష్ట దిగ్బంధనం చేస్తామని అన్నారు. కౌన్సిలర్ గందె శ్రీనివాస్ మాట్లాడుతూ... ప్రజల అభిప్రాయాలను గుర్తించి ప్రభుత్వం వెంటనే డంపింగ్ యార్డ్ ను రద్దు చేయాలన్నారు. ఓఆర్ఆర్ పక్కన ఉన్న అందమైన ప్రదేశా న్ని డంపింగ్ యార్డుగా కాకుండా పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కరీంనగర్ - వరంగల్ మధ్యలో ఉన్న ఈ ప్రాంతాన్ని సరైన ప్రణాళికతో అభివృద్ధి చేస్తే మంచి టూరిజం స్పాట్గా మారే అవకాశం ఉందన్నారు. డంపింగ్ యార్డు వల్ల కాలుష్యం, దుర్వాసన, వ్యాధులు పెరిగి ప్రజల ఆరోగ్యానికి ముప్పు ఏర్పడుతుందని, పర్యాటక కేంద్రం ద్వారా ఉపాధి అవకాశం పెరిగి ప్రాంతానికి మంచి పేరు వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సుద్దాల హరి శంకర్, చందా చంద్ర గుప్త, శీలా రాజేంద్రప్రసాద్, పలువురు నాయకులు పాల్గొన్నారు.



## మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో ప్రాధాన్యం

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో ప్రాధాన్యంగా నిలుస్తాయని అనంతపురం స్పోర్ట్స్ డైరెక్టర్ పుల్లూరు సాయి కృష్ణ తెలిపారు. మండలంలోని సింగాపూర్ గ్రామంలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో కమలా ట్రోఫీ - 26 క్రీడలు ఆదివారం ముగిసాయి. ఈ సందర్భంగా అనంతపురం స్పోర్ట్స్ డైరెక్టర్ పుల్లూరు సాయి కృష్ణ మాట్లాడుతూ విద్యార్థికి చదువు పట్ల ఉత్సాహాన్ని ప్రేరేపించే అంశాలలో క్రీడలు ప్రముఖ పాత్ర వహిస్తాయని అన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కే. శంకర్ మాట్లాడుతూ... విద్యార్థులందరిని ఒక సమూహముగా చేర్చేందుకు క్రీడలు దోహదపడతా యన్నారు. క్రీడలు ఒక విద్యార్థిని సమాజంలో ముఖ్యమైన వ్యక్తిగా తీర్చిదిద్దుతాయన్నారు. గెలుపు, ఓటమి అవి ఆటలో ఒక భాగమన్నారు. క్రీడాకారులు ఆటలో పాల్గొనడం వలన వారి యొక్క సామర్థ్యము మరింత పెరుగుతుందని అన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ వి. శ్రీనివాస రావు, సమన్వయకర్తలు లిఖిత, ముఖేష్, కే. పవన్ కుమార్, యు. శేఖర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా చల్ల పంపిణీ కార్యక్రమం ..

కమలాపూర్: ప్రభాత వార్త.

కమలాపూర్ మండల కేంద్రంలో శ్రీరామనవమి ఉత్సవాలను పురస్కరించుకుని, ఆదివారం సీతారాముల రథోత్సవం సందర్భంగా త్రినేత్ర వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో చల్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఎస్సై దిలీప్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై



దిలీప్ మాట్లాడుతూ, సీతారాముల రథోత్సవం కార్యక్రమం సందర్భంగా సీతారాములను దర్శించుకోవడానికి అన్ని గ్రామాల నుండి వేలాదిమంది భక్తులు రావడం జరుగుతుందని, ఎండ విపరీతంగా ఉన్నందున త్రినేత్ర వెల్ఫేర్ అసోసియేషన్ వారు చల్ల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. త్రినేత్ర వెల్ఫేర్ అసోసియేషన్ వారు చేసేటువంటి ఈ సేవా కార్యక్రమం నో భక్తులు ప్రజలు వారిని అభినందించారు. ఈ సేవా కార్యక్రమం భవిష్యత్తులో కూడా కొనసాగాలని, త్రినేత్ర వెల్ఫేర్ యూత్ అసోసియేషన్ వారికి అందరూ సహకరించాలని ఎస్సై దిలీప్ కోశారు. ప్రజలు త్రినేత్ర యూత్ అసోసియేషన్ వారిని అభినందిస్తూ, వారి సేవా కార్యక్రమాలకు సల్యూట్ చేస్తున్నారు. ఇట్టి కార్యక్రమంలో త్రినేత్ర వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రాం 119వ జయంతి..

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త :

జమ్మికుంట గాంధీ చౌరస్తాలో పూజ్య బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి కార్యక్రమాన్ని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ స్వాతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త, రాజకీయవేత్త, బీహార్ లోని వెనుకబడిన వర్గాలనుంచి వచ్చాడని, అతను బాబూజీగా ప్రసిద్ధుడన్నారు. భారత పార్లమెంటులో 40 ఏళ్ల పాటు వివిధ కేంద్ర మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా వ్యవహరించాడన్నారు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతని కీలకపాత్ర పోషించాడన్నారు. 1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యారని, ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించాడని తెలియజేస్తూ వారి ఆశయాలను వారి సాధనను ముందు ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఆయన చిత్రపటానికి పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు గుడెపు సారంగపాణి, ఇల్లంతకుంట మండల అధ్యక్షులు పెద్ది కుమార్, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్స్ చందరాజు, ఒగ్గు రమేష్, కుతాడి తిరుపతి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేశిని కోటి, బొంగోని వీరన్న, యండి సలీం, యువజన నాయకులు మహేష్, పోతుల శ్రీనివాస్, గద్దం రమేష్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.



## చలో హన్మకొండ......మహాధర్నాకు.

వీణవంక,ప్రభాత వార్త:

ఈ నెల 7న హన్మకొండ లో జరిగే ఆర్టిజెన్ విద్యుత్ ఉద్యోగుల ధర్నాను అన్ని వర్గాల ఉద్యోగులు హాజరై విజయవంతం చేయాలని రాష్ట్ర ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు ఉట్ల ప్రభుదాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపాడు. ఈ ధర్నాకు తెలంగాణ వ్యాప్తంగా ఆర్టిజన్ కార్మికులు, ఎస్పీఎం కార్మికులు, అన మాదు కార్మికులు, పీస్ రేట్ వర్కర్స్, స్పాట్ బిల్లర్స్, భూములు ఇచ్చి సబ్ స్టేషన్ లలో పనిచేస్తున్న ఆపరేటర్లు ,ఇతర కార్మికులు నల్ల చొక్కాలు ధరించి అధిక సంఖ్యలో హాజరై ధర్నాను విజయ వంతం చేయాలని కోరాడు.



# హుజూరాబాద్ వార్త

## ఐరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

జమ్మికుంట పట్టణ పరిధిలోని హుజూరాబాద్ రోడ్ మారుతి నగర్ లో ఉన్న దుర్గాభవాని ఫ్లైయాష్ బ్రిక్స్ వద్ద ప్రయాణికుల సౌకర్యార్థం ఆదివారం ఐరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఆకుల శశిరేఖా



నరసయ్య దంపతుల సహకారంతో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాన్ని స్థానిక 8వ వార్డు కౌన్సిలర్ కొలుగూరి సురేష్ 9 వ వార్డు కౌన్సిలర్ పొనగంటి రాము 11వ వార్డు కౌన్సిలర్ పొనగంటి విష్ణులు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో వేసవికాలంలో రైతులు కూలీలు ప్రయాణికుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. నిర్వాహకులు మాట్లాడుతూ తమ మనవరాలు ఐరా పేరు మీద ఏర్పాటు చేసిన ఐరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రస్తుతం చలివేంద్రంతో పాటు భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు.

## ఏసుక్రీస్తు పునరుద్ధానుడు.

### ఈస్టర్ వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్.

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

సమస్త మానవాళి కోసం ఏసుక్రీస్తు ప్రేమ, శాంతి , సత్యమును సమాధానము కలిగి ఉండాలని, సిలువలో మరణించి తిరిగి మూడవరోజు పునరుద్ధానుడిగా నిలిచాడని, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ అన్నారు, ఆదివారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని గేతెమనే ప్రార్థన మందిరంలో క్రైస్తవ సహోదరి, సహోదరులతో ఈస్టర్



పండగ సెలబ్రేషన్స్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ సమస్త మానవాళి కోసం ఈ లోకానికి వచ్చి గుడ్ ఫ్రైడే పర్వదినాన సిలువలో మృతి నొంది తిరిగి ఆదివారము ఉదయం పునర్దానుడిగా ఏసుక్రీస్తు జీవము గల దేవునిగా లేచాడని, క్రైస్తవ సహోదరి సహోదరులు ఈస్టర్ పండగ ను ఘనంగా నిర్వహించుకున్నారు పేర్కొన్నారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ వైస్ చైర్మన్ జావిద్, సింగిల్ విండో చైర్మన్ పొన్నగంటి సంపత్, కౌన్సిలర్ కొలుగూరి సురేష్, 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పిడుగు భాగ్య తోపాటు క్రైస్తవ సహోదరి సహోదరులు సంఘ పెద్దలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సభకు భారీగా జన సమీకరణ చేయాలి

## ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి సభకు భారీగా జన సమీకరణ చేయాలని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోమవారం ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం పిప్పిరి గ్రామానికి విచ్చేస్తున్నారు. ఈ పర్యటనను పురస్కరించుకొని ఆదివారం ఆదిలాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



సభకు పెద్ద ఎత్తున జన సమీకరణ చేసి విజయవంతం చేయాలని నాయకులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. అంతకుముందు కంది శ్రీనివాస్ రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్ విజయరమణ రావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిరుపేదల అభ్యున్నతికి బాబు జగ్జీవన్ రామ్ చేసిన కృషి అనన్యం

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



నిరుపేదల అభ్యున్నతికి బాబు జగ్జీవన్ రామ్ చేసిన కృషి అనన్యమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కొనియాడారు. ఆదివారం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బస్టాండ్ సమీపంలో నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోయ శ్రీ హర్ష బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ జీవితంలో అంటరానితనం నుంచి ఉప ప్రధాని పదవి వరకు అనేక ఒడిదుడుకులు ఎదుర్కొని ఎదిగారని తెలిపారు. 29 ఏళ్ల వయస్సులోనే శాసన మండలి సభ్యునిగా, 1937లో బీహార్ అసెంబ్లీకి ఎన్నికయ్యారని వివరించారు. 1946లో తాత్కాలిక ప్రభుత్వంలో మంత్రిగా, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 30 ఏళ్ల పాటు కేంద్రంలో వివిధ మంత్రిత్వ శాఖలలో పని చేశారని పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ జీవితాన్ని దేశానికి అంకితం చేసిన మహనీయుడు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. చిన్న వయస్సులోనే కేంద్ర మంత్రిగా పనిచేయడంతో బేబీ మినిస్టర్ గా పిలవబడేవారని, 1971 యుద్ధ సమయంలో రక్షణ మంత్రిగా, వ్యవసాయ మంత్రిగా హరిత విప్లవాన్ని ప్రోత్సహించారని తెలిపారు. రాజ్యాంగ సవరణల ద్వారా అణగారిన వర్గాలకు న్యాయం చేశారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి ఎం. రవీందర్, వివిధ ఎస్సీ సంఘాల నాయకులు, ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా క్రిసెంట్ వార్షికోత్సవ వేడుకలు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండలంలోని ఇప్పలపల్లి గ్రామపంచాయతీ పరిధి లో ఉన్న క్రీసెట్ పాఠశాలలో శనివారం పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా క్రిసెంట్ స్కూల్స్ చైర్మన్ అయాజ్ మండల ప్రభుత్వ మెడికల్ ఆఫీసర్ శ్రీనివాస్ గూడెం సర్పంచ్ చిట్ల రామ్ పాఠశాల సి.ఇ.ఓ తాహా బిలాల్ , మేనేజింగ్ డైరెక్టర్ జమీరొద్దీన్ హాజరయ్యారుఈ సందర్భంగా చైర్మన్ . అయాజ్ మాట్లాడుతూ, ప్రారంభం నుంచే క్రిసెంట్ పాఠశాల విద్యార్థుల సమగ్ర కోసం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం, క్రమశిక్షణ, విలువలు అనే మూడు మూలస్తంభాలపై పాఠశాల ముందుకు సాగుతోందని వివరించారు.ప్రస్తుత విద్యా సంవత్సరంలో విద్యార్థులు సాధించిన విజయాలు పాఠశాల గౌరవాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాయి.అబాకస్‌లో డిస్ట్రిక్ట్ లెవెల్ విజయాలు, స్పెల్ బీ ఎక్స్పీరియెన్షియల్ ఇంగ్లీష్‌లో స్టేట్ లెవెల్ ప్రతిభ, స్పోర్ట్స్‌లో స్టేట్ స్థాయి ప్రావీణ్యం, అలాగే కరాటేలో బ్లాక్ బెల్ట్ నేషనల్ గోల్డ్ మెడల్స్ సాధించడం పాఠశాలకు గర్వకారణమని పేర్కొన్నారు.సి.ఇ.ఓ తాహా బిలాల్ మాట్లాడుతూ, గత విద్యా సంవత్సరం చెప్పిన విధంగా డిజిటల్ క్లాసెస్, ప్రీప్రైమరీ ప్రైమరీకి ప్రత్యేక క్యాంపస్, ఆధునిక ప్లే ఏరియా, అబాకస్ క్లాసులు, ఎక్స్పీరియెన్షియల్ ఇంగ్లీష్ స్పెల్ బీ ప్రోగ్రామ్స్, ఇంగ్లీష్ సైన్స్ ల్యాబ్స్, అలాగే అదనపు ఆట మైదానం ఏర్పాటు చేసి, ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని,వచ్చే విద్యా సంవత్సరంలో మరింత అభివృద్ధి దిశగా పాఠశాలను ముందుకు తీసుకెళ్లేందుకు సమగ్ర ప్రణాళికతో పనిచేస్తామని హామీ ఇచ్చారు. వేడుకలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, నాటికలు, సంగీత ప్రదర్శనలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. ప్రతి ప్రదర్శనలో వారి ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత, వేదికపై ధైర్యం స్పష్టంగా ప్రతిబింబించాయి.ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో హాజరై చిన్నారులను హర్షిస్తూ, ప్రోత్సహిస్తూ కార్యక్రమాన్ని మరింత విజయవంతంచేశారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎండి జాఫర్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# దేశ రక్షణలో బాబూ జగ్జీవన్ రామ్ పోషించిన పాత్ర అద్వితీయం

-పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



దేశ రక్షణలో బాబూ జగ్జీవన్ రామ్ పోషించిన పాత్ర అద్వితీయమని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కొనియాడారు. ఆదివారం రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో భారత మాజీ ఉప ప్రధానమంత్రి బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా సీపీ అంబర్ కిషోర్ ఝా బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సీపీ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమం లోనూ, స్వరాజ్యం వచ్చిన తర్వాత ఆధునిక భారత నిర్మాణంలోనూ ఆయన స్ఫూర్తిదాయకమైన సేవలు అందించారని పేర్కొన్నారు. గొప్ప రాజకీయవేత్తగా సామాజిక సమానత్వం కోసం జీవితాంతం పోరాడి, అనేక పదవులను చేపట్టి తనదైన ముద్ర వేశారని తెలిపారు. జగ్జీవన్ రామ్ జీవితాంతం బడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని, దేశ రక్షణ మంత్రిగా ఆయన వేసిన బాటలు దేశాన్ని సురక్షితంగా ఉంచాయని వివరించారు. ముఖ్యంగా యూనిఫాం సేవల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, బాబూ జగ్జీవన్ రామ్ సాయుధ దళాలకు ప్రత్యేక గౌరవం ఇచ్చి దేశ రక్షణలో అందరినీ భాగస్వాములను చేశారని గుర్తు చేశారు. మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ సమాజం, రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేందర్ గౌడ్, ఆర్.ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రావు ఆశయాలను ఆచరించాలి

నాయబ్ తహసీల్దార్ గర్రెపల్లి శంకర్

సుల్తానాబాద్,ప్రభాతవార్త:



బాబు జగ్జీవన్ రావు ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని సుల్తానాబాద్ నాయభ్ తాహసిల్దార్ గర్రెపల్లి శంకర్ అన్నారు.బాబు జగ్జీవన్ రావు జయంతి సందర్భంగా సుల్తానాబాద్ తహశీల్దార్ కార్యాలయంలో ఆదివారం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నాయబ్ తహసీల్దార్ గర్రెపల్లి శంకర్ హాజరై మాట్లాడుతూ,బాబు జగ్జీవన్ రావు సమాజంలో సమానత్వం కోసం చేసిన సేవలు ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు.ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది కలిసి బాబు జగ్జీవన్ రావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ వినయ్, జూనియర్ అసిస్టెంట్ సుకుమార్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఖనిలో ఘనంగా పోచమ్మ బోనాలు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** గౌడ సంఘం ఆధ్వర్యంలో గోదావరిఖని పట్టణంలో ఆదివారం పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. రామగుండం కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్ ల నుండి గౌడ కులస్తులు డప్పు చప్పుళ్ళు, బ్యాండు భాజాలతో బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి పోచమ్మ అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మహంకాళి స్వామి, కార్పొరేటర్లు గట్ల రమేష్, ముస్తఫా, గౌడ సంఘం నాయకులు హనుమంతు గౌడ్, కోట రవి గౌడ్,బాలసాని స్వామి గౌడ్, మంద రమేష్ గౌడ్, వంగ శ్రీనివాస్ గౌడ్, అశోక్ గౌడ్, మాచిడి మహేందర్ గౌడ్, రవి గౌడ్,గున్నాల శ్రీధర్ గౌడ్, ఆరెల్లి కుమార్ గౌడ్, జనార్దన్ గౌడ్, సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**కాల్వశ్రీరాంపూర్. ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు ఆదివారం భారత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మాట్లాడుతూ ఆయన దేశమునకు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు పాల రాజేశం , సర్పంచులు బంగారి రమేష్ ఎండి మునీర్, ఉప సర్పంచ్ గోలి సుధాకర్, వార్డు మెంబర్ రాజేష్, ఆయా పార్టీల నాయకులు ఆడెపు రాజు, మాజీ సర్పంచ్ మాదాసు సతీష్, ఒరుగంటి కొమరయ్య, ఎండి మున్నీర్, దంతనపల్లి ధర్మయ్య, ఆడెపు శ్రీనివాస్, బందెల సంపత్, ఎండి రజాక్, చాంద్ పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌తోనే పేదింటి కల సాకారం



కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రజా పాలనలో పేదల అభివృద్ధి జరుగుతుందని, పేదల సొంతింటి కల కాంగ్రెస్ తోనే సాకారమైందని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం కోనరావుపేట మండలం సుద్దాల లో ఇందిరమ్మ ఇంటి నూతన గృహప్రవేశ మహోత్సవంలో పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడు మహమ్మద్ గియాజ్ దంపతులకు నూతన వస్త్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందన్నారు. ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీలని నెరవేరుస్తూ అభివృద్ధిలో ముందుకు సాగుతుందన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో ప్రజలను మోసం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగారాజు, ఉప సర్పంచ్ సాయి, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

ప్రభాత వార్త చందుర్తి



మండల కేంద్రంలో ఆదివారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య ఆధ్వర్యంలో అమరవీరుల స్తూపం వద్ద ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పెంటయ్య మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించారని తెలిపారు. సామాజికంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి అపారమని పేర్కొన్నారు. దళితులు, కార్మికులు, పేద ప్రజలకు హక్కులు కల్పించేందుకు ఆయన జీవితాంతం పోరాడుతూ సామాజిక న్యాయం సాధనకు కృషి చేశారని కొనియాడారు. సమానత్వం, న్యాయం, సోదరభావం వంటి విలువలను ఆయన తన జీవితంలో ఆచరణలో పెట్టారని పేర్కొన్నారు. నేటి యువత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట మాజీ సర్పంచ్ దుమ్మ ఆనంద్ ఉపసర్పంచి బాసూజీ వేణు వార్డు సభ్యులు నేరెళ్ల రాజేందర్, హరిబాబు నాయకులు రవీందర్ రెడ్డి, ఇస్మాయిల్,గుడిసె రమేష్, లచ్చిరెడ్డి, నర్సయ్య,లింగంపల్లి అంజయ్య,లక్కర్స్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టుదలతో చదివితే ఉన్నత లక్ష్యాన్ని సాధించవచ్చు.



రామడుగు ప్రభాతవార్త :

విద్యార్థులు పట్టుదలతో చదివితే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చునని ట్రస్మా రాష్ట్ర ముఖ్య సలహాదారు యాదగిరి శేఖర్ రావు విద్యార్థులకు సూచించారు.. శనివారం రామడుగు మండలం గోపాలరావుపేటలోని అక్షర పాఠశాల ఆవరణలో 16వ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగ శేఖర్ రావు హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుతం అర్బన్ ప్రాంతాల నుండి కాకుండా గ్రామీణ పేద విద్యార్థులే ఉన్నత లక్ష్యాలను సాధిస్తున్నారని అన్నారు.. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో ఉర్రూతలూగించారు..ఈ కార్యక్రమంలోఉప సర్పంచ్ బుర్ర నరేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మాజీ సర్పంచ్ కర్ర సత్య ప్రసన్నారెడ్డి, కర్ర అశోక్ రెడ్డి పాఠశాల కరస్పాండెంట్ మినుకుల మునిందర్ రాధ వార్డు సభ్యులు ఉపాధ్యాయుల బృందం తల్లిదండ్రులువిద్యార్థులు పాల్గొన్నారు..

## ఈవో అంజన రెడ్డికి వేములవాడ ఇన్చార్జి బాధ్యతలు

మల్యాల/ ప్రభాతవార్త



కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయ ఈవోగా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన అంజనారెడ్డికి వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఇంచార్జి బాధ్యతలు అప్పగించారు, వేములవాడ ఈవో గా ఉన్న రమాదేవి 13 రోజులు సెలవు పై వెళ్లడంతో ఆస్థానంలో కొండగట్టు ఈవో కు ఇన్చార్జి అప్పగిస్తూ దేవదాయ శాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు, దీంతో ఆయన వేములవాడ ఆలయంకు ఆదివారం వెళ్లి శ్రీ స్వామివారిని దర్శించుకున్న అనంతరం బాధ్యతలు స్వీకరించగా, ఆలయ ఏఈఓ శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో అర్చకులు, వేద పండితులు ఆశీర్వచనాలు అందజేసి స్వామివారి శేష వస్త్రం లడ్డు ప్రసాదాలు అందించి స్వాగతించారు,

## జిల్లా మేరు సంఘం నూతన కార్యవర్గాన్ని అభినందించిన ఎమ్మెల్యే సంజయ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలో నూతనంగా ఎన్నుకోబడిన జిల్లా మేరు సంఘం నూతన కార్యవర్గాన్ని శాసనసభ్యులు డా. యం. సంజయ్ కుమార్ ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు జిల్లాలో మేరు కుల వృత్తుల వారు బట్టలు కుట్టి జీవనం కొనసాగిస్తున్నారని, వారికీ ఉన్న సమస్యలు ప్రభుత్వం దృష్టిలో ఉన్నాయని, వారి కోసం సొసైటీ లు కూడా ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నదని,కుల వృత్తుల వారికి తాను ఎప్పుడు అండగా ఉంటానని, నూతన కార్యవర్గానికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా మేరు సంఘం అధ్యక్షులు గట్ల. ప్రతాప్, ప్రధాన కార్యదర్శి కొట్టూరి రమేష్, కోశాధికారి కొక్కు. గణేష్, ఉపాధ్యక్షులు కొత్తకొండ రాజు, సహాయ కార్యదర్శి రాపర్తి సతీష్,ప్రచార కార్యదర్శి రామగిరి కార్తీక్, కార్యవర్గం సభ్యులు సింగు. సురేష్, రాపర్తి. వెంకటేష్, కులసభ్యులు వోదెల. గంగాధర్, వెన్న. మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం : ఎమ్మెల్యే సంజయ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

వైశ్య సోదరులు కలిసి ఏర్పాటు చేసుకున్న ఆధ్యాత్మిక ఆర్యవైశ్య కుటుంబం చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనియమని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ కొనియాడారు. ఆధ్యాత్మిక ఆర్యవైశ్య కుటుంబం మొదటి వార్షికోత్సవం సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు ఉపయోగపడే విధంగా తీసుకుంటున్న కార్యక్రమాలు హర్షించతగ్గవని అన్నారు. ఇటీవలే ఆరోగ్యరీత్యా అందరికి వైద్యం



అందుబాటులో ఉండే విధంగా ఆధ్యాత్మిక కుటుంబ సభ్యులకు హెల్త్ కార్డులు, వేద బ్రహ్మనోత్తములకు సాహిత్యాన్ని అందజేయడం సూర శ్రీనివాస్ తో పాటు సభ్యులందరికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు. రామ్ మందిరం అధ్యక్షులు మోతే ఉమాకాంత్ శర్మతో పాటు 21 వేద బ్రాహ్మణులు సభ్యులందరికి ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మిక కుటుంబం పక్షాన సాహిత్యాన్ని వేద పండితులకు అందజేశామని అధ్యక్షులు సూర శ్రీనివాస్ తెలిపారు.కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగ భూషణం, ఆడువాల లక్ష్మణ్,బాసెట్టి ప్రభాకర్, గుడిస భద్రయ్య, ఎలగందుల కైలాసం, నూనె కుమార్, మార కైలాసం, కే ఎల్ వి కృష్ణ, నల్మాస్ రాజశేఖర్, ర్నాయచ హరీష్ యాంసాన్ని శ్రీనివాస్, యాంసాన్ని సూర్యప్రకాష్, కట్కూరి చంద్రమోహన్, బొల్లం పాపయ్య, మంచాల లచ్చయ్య, కంటాల శ్రీనివాస్, ఊటూరి సంపత్, మార రాజేశం, జిల్లా ప్రకాష్,రాజేష్ ని జీవన్, వావిలాల శేఖర్, వెలిశాల భద్రయ్య, బొల్లిసాని శ్రీనివాస్, చక్కినం ప్రసాద్, గౌరిశెట్టి బాల ప్రసాద్, బాసెట్టి హరీష్ , మోటూరు సంపత్ కుమార్ లు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



## కొండగట్టు అంజన్న సేవలో సీపీ అంబర్ కిషోర్ ఝా



మల్యాల /ప్రభాతవార్త

ప్రముఖ పుణ్యక్షేత్రమై కొండగట్టు లోని కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని ఆదివారం రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.ఈ సందర్భంగా,శ్రీస్వామివారి దర్శనం అనంతరం ఆలయ అర్చకులు వేదోక్త మంత్రాలతో ఆశీర్వచనం అందించారు. ఆలయ పర్యవేక్షకులు సునీల్ శాలువాతో సత్కరించి, స్వామి వారి జ్ఞాపికతో పాటు లడ్డు ప్రసాదం అందజేశారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల డీఎస్పీ రఘుచందర్, మల్యాల సీఐ నీలం రవి, ఎస్సై నరేష్ కుమార్ పాల్గొన్నారు.

## కొండగట్టు అసెంబ్లీ నియోజకవర్గం ప్రతిపాదనలపై అఖిలపక్షం భేటీ



మల్యాల/ ప్రభాతవార్త

పార్లమెంటు , అసెంబ్లీ స్థానాల పునర్విభజన అంశంపై కేంద్రం కసరత్తు చేస్తున్న నేపథ్యంలో, జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం కొండగట్టును అసెంబ్లీ స్థానంగా, జగిత్యాల జిల్లా కేంద్రాన్ని పార్లమెంటు స్థానంగా ఏర్పాటు ప్రతిపాదనల కోసం ఆదివారం మల్యాల లో అఖిలపక్షం మొదటి సమావేశం నిర్వహించారు, పుణ్యక్షేత్రమైన కొండగట్టును అసెంబ్లీ నియోజకవర్గం ప్రతిపాదనలపై పలువురు తమ అభిప్రాయాన్ని వెల్లడించారు, అంతేకాకుండా జగిత్యాలను కూడా పార్లమెంటు నియోజకవర్గం ఏర్పాటు చేయాలని ఇందుకోసం దశల వారిగా ముందుకు వెళ్లేందుకు అఖిలపక్షం నిర్ణయించింది, కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు ,మేధావులు, యువకులు సీనియర్ సిటిజన్ లు పాల్గొన్నారు, కాగా ఇదే సమయంలో మల్యాల మండల కేంద్రాన్ని అసెంబ్లీ నియోజకవర్గం ప్రతిపాదన కూడా తెరపైకి వచ్చింది, అతిపెద్ద గ్రామం మండల కేంద్రం మల్యాల అయితే అభివృద్ధి చెందుతుందని మరికొందరు అభిప్రాయపడుతున్నారు,

## మల్యాల లో జగ్జీవన్ రామ్ జయంతి

మల్యాల/ ప్రభాతవార్త

మల్యాల క్రాస్ రోడ్డు వద్ద ఆదివారం స్వాతంత్ర సమరయోధుడు మాజీ, ఉపరాష్ట్రపతి బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతిని ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు, సమాజంలో అనగారిన వర్గాల సంక్షే మం కోసం అలుపెరగని కృషిచేసిన ఆయన సేవలను పలువురు కొనియాడారు, కార్యక్రమంలో పలువురు అంబేద్కర్ సంఘం నాయకులు, సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు,

# వేములవాడ వార్త

# బాబు జగ్జీవన్ రామ్ చూపిన సమానత్వ మార్గమే దేశానికి దిక్సూచి

**- విప్ ఆది శ్రీనివాస్**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:





వేములవాడ రూరల్ మండలంలోని చెక్కపల్లి గ్రామంలో జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జగ్జీవన్ రామ్ దేశానికి విశేష సేవలు అందించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం అనంతరం దేశ నిర్మాణంలో జగ్జీవన్ రామ్ కీలక పాత్ర పోషించారని, సామాజిక న్యాయం అందరికీ చేరేలా నిరంతరం పోరాడిన మహనీయుడని కొనియాడారు. కార్మిక, వ్యవసాయ, రక్షణ రంగాల్లో ఆయన చూపిన దూరదృష్టి దేశాభివృద్ధికి పునాది అయిందన్నారు. దేశానికి తొలి ఉప ప్రధానిగా సేవలందిస్తూ పరిపాలనా నైపుణ్యాన్ని చాటారని తెలిపారు. సమాజంలోని అణగారిన వర్గాల హక్కుల కోసం జగ్జీవన్ రామ్ చేసిన కృషి ఈ తరానికి ఆదర్శమని, ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని తెలంగాణ ప్రభుత్వం సామాజిక సమానత్వ దిశగా ముందుకు సాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ కదాసు అనిల్ , మాజీ సర్పంచ్ జైపాల్ రెడ్డి, ఏడపల్లి అనిల్ కుమార్ , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వేములవాడ రూరల్ మండల అధ్యక్షుడు వకులాభరణం శ్రీనివాస్ , సోయినేని కర్నాకర్ ,సంగ స్వామి యాదవ్ , ఏడపల్లి విష్ణు మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సామాజిక న్యాయానికి ప్రతీక బాబు జగ్జీవన్ రామ్

**వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు**

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:



వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ దేశ రాజకీయాల్లో, సామాజిక రంగంలో విశిష్ట సేవలు అందించిన మహనేత అని అన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి, సామాజిక సమానత్వ స్థాపనకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. బాబు జగ్జీవన్ రామ్ చూపిన మార్గం నేటి తరానికి కూడా ఆదర్శప్రాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వేములవాడ రాజన్న ఆలయ ఇన్‌ఛార్జి ఈవో బాధ్యతల స్వీకరణ

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆలయ ఈవో ఎల్.రమాదేవి 13 రోజుల సెలవుపై వెళ్లి నేపథ్యంలో కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానం ఈవో అంజనా రెడ్డిని ఇన్‌ఛార్జి ఈవోగా నియమిస్తూ ఎండోమెంట్స్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇన్‌ఛార్జి ఈవోగా బాధ్యతలు స్వీకరించేందుకు ఆలయానికి చేరుకున్న అనంతరం అంజనా రెడ్డి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు, వేద పండితులు వారికి ఆశీర్వచనాలు అందజేశారు. తరువాత ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి జి. శ్రావణ్ కుమార్ శేష వస్త్రం, స్వామివారి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం ఈవో ఛాంబర్‌లో అంజనా రెడ్డి ఇన్‌ఛార్జి ఈవోగా అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు, అర్చకులు, వేద పండితులు పాల్గొన్నారు.



# ఆలయ అభివృద్ధికి రూ.లక్ష విరాళం

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆలయ అభివృద్ధికి భక్తులు తమవంతుగా సహకారం అందిస్తున్నారు. ఇందులో భాగంగా హైదరాబాద్ ఎల్బిఐ నగర్‌కు చెందిన జొన్నగాని రాజేష్ గౌడ్ సరిత దంపతులు వారి తండ్రి జొన్నగాని యాదగిరి కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారి ఆలయ అభివృద్ధి నిధికి రూ.లక్ష విరాళంగా సమర్పించారు. అనంతరం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, వేద పండితులు వారికి ఆశీర్వచనం అందజేసి, లడ్డూ ప్రసాదం అందించారు. ఈ విరాళాన్ని సహాయ కార్యనిర్వహణ అధికారి జి.శ్రావణ్ కుమార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో అకౌంట్ అడ్వైజర్ ఆగమరావు, జూనియర్ అసిస్టెంట్ మమత తదితరులున్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో నిర్వహించిన ఉచితమెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఆదివారం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో వేములవాడ మాతృశ్రీ, ఎల్లారెడ్డిపేట అశ్విని హాస్పిటల్స్ సంయుక్తంగా నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి రోగులు అధిక సంఖ్యలో తరలివచ్చి వైద్య పరీక్షలు చేసుకున్నారు. శిబిరంలో పాల్గొన్న రోగులకు రక్త,మూత్ర, గుండె, కంటి పరీక్షలు చేసిన అనంతరం ఉచితంగా మందులను అందజేశారు. ఈ సందర్భంగా మాతృశ్రీ హాస్పిటల్ వైద్యుడు సంతోష్ కుమార్ మాట్లాడుతూ సుద్దాల గ్రామాన్ని దత్తత తీసుకున్నామని ప్రతి బుధవారం ఆస్పత్రిలో ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తామని, అంతేకాకుండా తమ వద్ద వైద్య సదుపాయాలు లేక వచ్చే రోగులకు ఇతర ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ శిబిరంలో 300 పైగా రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. సర్పంచ్ కుంటెల్లి నాగరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్లయ్య , ఉప సర్పంచ్ సాయి కిరణ్, మాజీ సర్పంచ్ బాలరాజు,వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి బోనాల పండుగకు ప్రభుత్వ విప్‌కు ఆహ్వానం

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండల కేంద్రంలో ఈనెల 8వ తేదీ నుండి జరగనున్న శ్రీ పెద్దమ్మతల్లి బోనాల పండుగకు రావాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను చందుర్తి మండల ముదిరాజ్ సంఘం నాయకులు ఆహ్వానించారు, సంఘం అధ్యక్షులు ఎడ్ల శ్రీనివాస్ ఎన్నారై మోతే బాబు, మోతె రాములు నాయకులు గామ ప్రభాకర్, మట్కాం నారాయణ, శివ కుమార్, శంకర్, తిరుపతి కళ్యాణ్ తదితరులు ఆది శ్రీనివాస్‌ను శాలువాతో సన్మానించి జాతరకు ఆహ్వానించారు.

# పెద్దమ్మ జాతరను విజయవంతం చేయండి

చందుర్తి ప్రభాతవార్త:

చందుర్తి మండల కేంద్రంలో ఈనెల 8వ తేదీ నుండి పదవ తేదీ వరకు మూడు రోజులపాటు జరిగే పెద్దమ్మతల్లి పండగ జాతరను విజయవంతం చేయాలని ముదిరాజ్ సంఘం నాయకులు పిలుపునిచ్చారు, ఈ సందర్భంగా పెద్దమ్మ తల్లి దేవాలయంలో ఆదివారం వారు మాట్లాడుతూ పెద్దమ్మతల్లి ఉత్సవాల్లో భాగంగా ఈనెల 8వ తేదీన పెద్దమ్మతల్లికి జోగు ఎత్తే కార్యక్రమం, 9వ తేదీన పోచమ్మ తల్లి బోనాలు, పదవ తేదీన శుక్రవారం పెద్దమ్మ తల్లి బోనాలను ఇంటింటికి సమర్పించడం జరుగుతుందని ఈ పెద్దమ్మతల్లి ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరవుతున్నట్లు వారు తెలిపారు, వీరితో పాటు జిల్లా మత్స్యశాఖ, ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు కూడా హాజరవుతున్నట్లు ఈ ఉత్సవాలకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి పెద్దమ్మ తల్లి జాతర ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.



# వడగండ్ల బాధిత రైతును ఆదుకోవాలి

**సిపిఐ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి రాములు**

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

వడగండ్ల బాధిత రైతులను ప్రభుత్వ మాదుకోవాలని సిపిఐ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి కదారి రాములు డిమాండ్ చేశారు. ఆదివారం కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో వడగండ్ల వానతో నష్టపోయిన పంట పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు చేతికచ్చిన పంట రాళ్ళవాన వల్ల నేలమ్మట్ట కావడం బాధాకరమన్నారు. దాదాపు 200ఎకరాల పంట నష్టం జరిగిందని, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టం అంచనా వేసి పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. వడ్లగడ్ల వానతో కౌలు రైతులు సైతం తీవ్రంగా నష్టపోయారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో స్కీమ్ లు పెట్టినా రైతులకు అందించడం లో పూర్తిగా విఫలమయ్యామని ఆరోపించారు. నష్టపోయిన రైతులకు రైతు భీమా అందించాలని, కొండాపూర్ చెరువు, మరిమడ్లలో 80 ఎకరాల పోడుభూములకు ఎస్సీ, ఎస్టీ,బీసీ మైనార్టీలకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట సగ్గుపట్లదేవయ్య, వడగొల్ల మల్లేశం, లాల్ భీమశంకర్, భగవాన్ రెడ్డి, దప్పుల అశోక్, దప్పులరాజయ్య, దప్పుల అనిల్ లు ఉన్నారు.



# సమాజంలో సమానత్వ స్థాపన కోసం బాబూ జగ్జీవన్ రామ్ నిరంతర కృషి

### -గ్రామ శాఖ అధ్యక్షుడు అలువోజు రవీందర్
### -ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ జయంతి

**ముత్తారం, ప్రభాతవార్త:**



సమాజంలో సమానత్వ స్థాపన కోసం బాబూ జగ్జీవన్ రామ్ నిరంతరం కృషి చేశారని బి.ఆర్.ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు అలువోజు రవీందర్ కొనియాడారు. ఆదివారం ముత్తారం మండల కేంద్రంలో బి.ఆర్.ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబూ జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ నిర్మాణంలో ఆయన పాత్ర కీలకమని, వెనుకబడిన వర్గాల అభివృద్ధికి రిజర్వేషన్ విధానాల అమలులో ప్రధాన పాత్ర పోషించారని పేర్కొన్నారు. సుమారు 30 ఏళ్ల పాటు కేంద్ర మంత్రిగా, దాదాపు 50 ఏళ్ల ప్రజా ప్రతినిధిగా సేవలు అందించిన అరుదైన నాయకుడని, భారత దేశ ఉప ప్రధానిగా కూడా సేవలు అందించిన ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అమ్ము రజిత, మండల బిసి సంఘం అధ్యక్షుడు చల్ల సమ్మయ్య, ఏఎంసి అధ్యక్షుడు పప్పు చంద్రమోళి, వార్డు సభ్యులు పింగళి మోనిక సురేందర్, మొగిలి ప్రశాంత్, నాయకులు ఆలుగం రాజన్న, కలవేన బాలమల్లు, గుడి శ్రీనివాస్ రెడ్డి, పింగళి యుగంధర్ రెడ్డి, రామిండ్ల శ్రీశైలం, మల్యాల రాజయ్య పాల్గొన్నారు.

# పద్మశాలిల ప్రతిష్టను పెంపొందించడానికి కృషి చేస్తా

### -మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్

**మంథని ప్రభాతవార్త:**



ఉమ్మడి కరీంనగర్ జిల్లా పద్మశాలి ప్రతిష్టను పెంపొందించే విధంగా పద్మశాలి కులాన్ని అభివృద్ధి చెందే విధంగా తనవంతుగా కృషి చేస్తానని మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రంలో పద్మశాలి కులానికి చెందిన ప్రజాప్రతినిధులకు మున్సిపల్ చైర్మన్ లకు ఉమ్మడి జిల్లా పద్మశాలి భవన్లో పద్మశాలి సంఘం నాయకులు సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీ మంత్రి శ్రీధర్ బాబు సహాయ సహకారాల తో అతని ఆశీస్సులతో తాను మందని మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన అని తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పద్మశాలి సంఘానికి అవసరమైన సహాయ సహకారాలు నిధులను సమకూర్చడంలో తన వంతుగా కృషి చేస్తానని అన్నారు. తన కులస్తులు పద్మశాలి లలో ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు సన్మానం చేయడం ఎంతో అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా పద్మశాలి సంఘం నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మంథని మున్సిపల్ చైర్మన్ తో పాటు మంథని మండలం చిన్న ఓదాల గ్రామ సర్పంచ్ రాజయ్య ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంథని ప్రాంతానికి చెందిన పద్మశాలి సంఘం నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు భీముని వెంకటస్వామి, రామ్ రాజశేఖర్, మెన్దే రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలు కొనసాగిద్దాం

### జగ్జీవన్ రామ్‌కు నివాళులు అర్పించిన ఎమ్మార్పీఎస్

**మంథని రూరల్ ప్రభాతవార్త:**

మహనీయుల మాసంగా ఏప్రిల్ మాసం కాగా ఆదివారం ఏప్రిల్ 5 భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ జగ్జీవన్ రామ్ 119 లో జయంతి సందర్భంగా మంథని లో ఆయన కు ఎమ్మార్పీఎస్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు ఆయన సేవలను, ఆయన ఆశయాలను గుర్తు చేసుకొన్నారు.ఆయన సూచించిన విధంగా హక్కులకోసం బిచ్చమెత్తకుండా పోరాడి మాత్రమే సాధించుకోవాలని ఇచ్చిన పిలుపును ఆదర్శం చేసుకోని ముప్పై ఏళ్ల సుదీర్ఘ పోరాటం



అనంతరం ఎమ్మార్పీఎస్ విజయాన్ని సాధించిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మంథని సామ్యేల్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరు కాగా ఎమ్మార్పీఎస్ నాయకులు మంథని లింగయ్య, సింగారపు సుధాకర్, ఏల్పుల శ్రావణ్, రవికిరణ్ రిషి,ప్రణయ్ సమ్మ రాజు తదితరులు పాల్గొన్నారు.

# యేసు క్రీస్తు త్యాగం గొప్పది

**మంథని రూరల్ ప్రభాతవార్త:**



యేసు క్రీస్తు త్యాగం గొప్పదని ఆయన సిలువ లో మరణించి సమాధి చేయబడి మూడో రోజు సమాది నుండి లేచి పునరుత్తానుడయ్యాడని హైదరాబాదు నుండి వచ్చిన దైవజనులు జూలియాస్ పేర్కొన్నారు. క్రైస్తవుల పర్వదినం ఈస్టర్ పండగ సందర్భంగా ఆదివారం మంథని పట్టణంలోని సీయేను చర్చిలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఈయన మాట్లాడుతూ మరణాన్ని గెలిచిన యేసుక్రీస్తును ఆరాధించడం ఎంతో భాగ్యమని ప్రేమ, సహనం, శాంతికి నిర్వచనం యేసు క్రీస్తు అని అన్నారు. మానవులందరి పాపక్షమాపణ కోసం సిలువ మరణం పొందిన గొప్ప మహనీయుడు యేసు అన్నారు. అతడి అనుగ్రహం ప్రతి ఒక్కరిపై ఉండాలని అన్నారు. అనంతరం పాస్టర్ మహేష్ మాట్లాడుతూ యేసు క్రీస్తు పునరుత్థానం క్రైస్తవ చరిత్రలో ఒక కీలకమైన ఘట్టంమని ఆది అతని దైవత్వానికి శతాబ్ధాల క్రితం చేసిన ప్రవచనాల నెరవేర్పుకు అంతిమ రుజువు అని పేర్కొన్నారు. క్రీస్తు బోధనలు అందరు అవగతం చేసుకొని సన్మార్గంలో ముందుకు వెళ్లాలన్నారు. ఈ సందర్భంగా సీయోను చర్చి క్వాయర్ టీమ్ ఆలపించిన ఈస్టర్ పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం సహపంక్తి భోజనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీయోను పాస్టర్లు మంథని మార్క్ అజ్మీరా దయారాజు, కలువల శామ్యూల్, చిప్పకుర్తి సుధాకర్, సంఘ పెద్దలు అంకరి కుమార్, మంథని ప్రసాద్, అందే రమేష్, చింతకుంట్ల ప్రేమ్ కుమార్, దాసరి సదానందం,రామగిరి కుమార్, ఈర్ల సదానందంతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ కాంగ్రెస్ నాయకుని కుటుంబానికి పరామర్శ

**ముత్తారం, ప్రభాతవార్త:**

ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ అల్లం గోవర్ధన్ ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ జెడ్పీటీసీ చొప్పరి సదానందం, ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ, ఏఎంసీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా అల్లం గోవర్ధన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారి జ్ఞాపకార్థం ఒక పాటను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు వాజిద్ పాషా, ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు అల్లం కుమార స్వామి, యువజన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కతట్ల వినీత్, సీనియర్ నాయకులు జక్కుల సాయి గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షులు పర్శ ఓదెలు, ఏఎంసీ డైరెక్టర్ జాగరి సమ్మయ్య, గ్రామ యువజన అధ్యక్షులు దొమ్మటి రాజేందర్, సీనియర్ నాయకులు అల్లం స్వామి, లక్కం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# మంథని వార్త



## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**రామగిరి ప్రభాతవార్త:**



స్వాతంత్ర సమరయోధుడు మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు రామగిరి మండలం లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. రామగిరి తాసిల్దార్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు రెవిన్యూ ఇన్స్పెక్టర్ కె మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ స్వతంత్ర సమరయోధుడు మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జీవితాంతం అనగారిన వర్గాల హక్కుల కోసం సామాజిక న్యాయం కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ లు యశ్వంత్, వరలక్ష్మి, నరేష్, శివ,జిపిఓలు పేరుక వెంకటేశ్వర్లు, కలవేన రాజేశం, బండారి వెంకటేశ్వర్లు,రికార్డ్ అసిస్టెంట్ స్వప్న తదితరులున్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**మంథని ప్రభాతవార్త:**



మంథని మున్సిపల్ పరిధిలోని 4వ వార్డులో ఆదివారం రేనే ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.ఐటీ మంత్రి శ్రీధర్ బాబు టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు ఆదేశాల మేరకు 4వ వార్డు కౌన్సిలర్ ఎరుకల స్రవంతి రమేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. గంగాపురి లో మంథని రెనె హాస్పిటల్ వారి సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో సుమారు దాదాపు 80 మంది ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకున్నారు. బీపీ, షుగర్ తదితర పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రెనె హాస్పిటల్ మేనేజర్ శ్రీను, ఇంచార్జి ఆర్ల శేఖర్, శ్యామ్, స్టాఫ్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఆర్ సైట్‌లో విద్యుత్ లైట్‌ల ఏర్పాటు

**రామగిరి ప్రభాతవార్త:**



రామగుండం ఆర్జీ3 డివిజన్ సింగరేణి ప్రభావిత గ్రామమైన రత్నాపూర్ గ్రామ పంచాయితీ పరిధి రాంనగర్ ప్రాంతంలోని ఐ.కే.పి ఆర్ఆర్ సైట్‌లో విద్యుత్ దీపాలు (స్ట్రీట్ లైట్) లు ఆదివారం బిగించారు. ఈ పనులను సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు పరిశీలించారు. ఆర్ అండ్ఆర్ సైట్లో వీధి దీపాలు బిగించాలని గత నెల 14వ తేదీన ఆర్జీ3 జీఎం సుంకర మధుసూదన్ కు సర్పంచ్ పల్లె ప్రతిమా పివి రావు వినతి పత్రం అందించారు. దీంతో ఆయన ఆదేశాలతో అడిషనల్ మేనేజర్ కోలా శ్రీనివాస్ ఈ వీధి దీపాలు పెట్టించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పల్లె ప్రతిమా పివి రావు సింగరేణి యాజమాన్యం కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు బత్తిని ప్రశాంత్, పున్నం మనీతేజ, బత్తుల రాజమణి రమేష్,అల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

గొల్లపల్లి, ప్రభాతవార్త:

బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా 119వ జయంతి వేడుకలను గ్రామపంచాయతీ పాలకవర్గం, బాబు జగ్జీవన్ రామ్ సంఘం, అంబేద్కర్ సంఘం సంయుక్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ బాబూజీగా ప్రసిద్ధి చెందిన ఆయన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు, దళిత నాయకుడు మరియు మాజీ ఉప ప్రధానిగా దేశానికి విశేష సేవలు అందించారని కొనియాడారు. సామాజిక న్యాయం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాన్ని స్మరించుకుంటూ ఈ దినాన్ని 'సమతా దివస్'గా కూడా జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నల్ల నీరజరెడ్డి, కాంగ్రెస్ పార్టీ



మండల అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజిరెడ్డి, బాబు జగ్జీవన్ రామ్ సంఘ సభ్యులు గంగాధర మధు, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు చెవులమద్ది సంతోష్ ,వార్డు సభ్యులు, వివిధ కుల సంఘాల నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

బుగ్గారం ప్రభాతవార్త:



బుగ్గారం మండలం కేంద్రంలో ఆదివారం రోజున స్వాతంత్ర్య సమరయోధుడు మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు స్థానిక గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జయంతి సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించారు. సర్పంచ్ నక్క రాజవ్వ ఉప సర్పంచ్ జంగ లావణ్య శ్రీనివాస్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ సంఘసంస్కర్త, రాజకీయవేత్త దళితుల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు అని కొనియాడారు. ఆయన జీవితం, ఆయన అందించిన సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజవ్వ, ఉపసర్పంచ్ జంగ లావణ్యశ్రీనివాస్, గ్రామపంచాయతీ సెక్రటరీ అక్బర్, వార్డు సభ్యులు రాజు, పోసరాజు, జక్కుల లింగన్న, పొన్నం సత్తన్న, సుంకం ప్రశాంత్, జంగ రవి, దసర్థి పున్నం, నగునూరి శ్రీనివాస్ , దసర్తి రవి, కొడిమ్యాల రాజన్న, కొల్లూరి గంగారెడ్డి, సాన మల్లేష్, పరుమలకొమురయ్య, కేతి చిలుకన్న, బొడ్డు అశోక, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఏర్పాటు

గొల్లపల్లి, ప్రభాతవార్త:



గొల్లపెల్లి మండలంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ బాధ్యతలను క్రింది విధంగా నియమించారు. అధ్యక్షులుగా తడగొండ విజయ్ కుమార్ ఎంపిక చేయగా, ఉపాధ్యక్షులుగా తాండ్ర కిరణ్, సంగేమ్ కళ్యాణ్‌ను ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా మద్దూరి నవీన్, కార్యదర్శిగా చెవులమద్ది సంతోష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు ప్రారంభించినట్లు సభ్యులు తెలిపారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి పట్టణం తోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో దివంగత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జగ్జీవన్ రామ్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్ , మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, దేవస్థానం మాజీ చైర్మన్ జక్కు రవీందర్, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాల పండుగ

గొల్లపల్లి, ప్రభాతవార్త:



రేణుక ఎల్లమ్మ పట్నాల సందర్భంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో మండలంలోని ఇస్రాజ్ పల్లి గ్రామంలో పోచమ్మ బోనాల జాతరను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శ్రీ రేణుక ఎల్లమ్మ పట్నాల పండుగ పురస్కరించుకుని ఆదివారం నిర్వహించిన ఈ వేడుకల్లో గౌడ సంఘం సభ్యులు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది. భక్తులు ,మహిళలు యువతీ డీజే చప్పుల్ల మధ్య నృత్యాలు చేసుకుంటూ పోచమ్మ ఆలయానికి తరలి వెళ్లి అమ్మవారికి బోనాలు నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ వీధులన్నీ పండుగ శోభతో కళకళలాడగా, సంప్రదాయ నృత్యాలు, మంగళ వాయిద్యాలు వేడుకలకు మరింత అందం చేకూర్చాయి. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు వడ్లకొండ సత్య గౌడ్, ఉపాధ్యక్షుడు కొండ వెంకటేష్ గౌడ్, కార్యదర్శి కొండ శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. అలాగే గౌడ సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు, శ్రీ రేణుక ఎల్లమ్మ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

ప్రభాతవార్త: పెగడపల్లి:

మండలం కేంద్రంలో దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన దేశం కోసం చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిహెచ్‌పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్, జిల్లా సహాయకార్యదర్శి శనిగరపు ప్రవీణ్, జిల్లా ఉపాధ్యక్షులు రాచర్ల సురేష్, అంబేద్కర్ సంఘము ఉత్సవ కమిటీ చైర్మన్ కొత్తూరి బాబు, మండల కన్వీనర్ బొమ్మేన పురుషోత్తం. నియోజకవర్గ నాయకులు దీకొండ అజయ్ కుమార్, ఆత్మకూరి రాజేష్, భోగ అంజయ్య, ఆవుల తిరుపతి, దావుల రవీందర్, కొత్తూరి చందు, బొమ్మన రవి, రాచర్ల శ్రీనివాస్, మోలానా. బండపెల్లి రాజు, తాండ్ర రాజు, తదితరులు పాల్గొన్నారు.



## ధర్మపురి వార్త



## గణపతి దేవాలయంలో అభిషేకం

ధర్మపురి, ప్రభాతవార్త:



సంకష్టహర చతుర్థి పర్వదిన సందర్భంగా ధర్మపురి శ్రీ రామ లింగేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన గణపతి దేవాలయంలో అర్చకులు, వేద పండితులు ఆదివారం స్వామి వారికి అభిషేకం నిర్వహించారు. దేవస్థానం వేద పండితులు పా లెపు ప్రవీణ్ శర్మ ఆధ్వర్యంలో అర్చకులు వేద పండితులు స్వామివారికి హారతి, మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు చేపట్టిన అనంతరం అభిషేకం నిర్వహించారు. స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల్లోని క్షేత్రానికి వచ్చిన భక్తులు గణపతి ఆలయంతో పాటు శ్రీ రామలింగేశ్వర స్వామి, శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాలను దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు.

## మైనర్లకు వాహనాలు ఇస్తే చర్యలు తీసుకుంటాం

ధర్మపురి, ప్రభాతవార్త:



ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ధర్మపురి రెండవ ఎస్ఐ రవీందర్ అన్నారు. స్థానిక సీఐ రాం నర్సింహారెడ్డి ఆదేశాల మేరకు ధర్మపురి పట్టణంలోని స్థానిక నంది నంది చౌక్ వద్ద పోలీస్ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేపట్టారు. మైనర్లు నడుపుతున్న 10 వాహనాలను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. అలాగే ట్రిపుల్ రైడింగ్ తో వెళ్తున్న ద్విచక్ర వాహనదారులపై జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపిన వారిపై చర్యలు తీసుకుంటామని, నెంబర్ ప్లేట్స్ లేకుండా వాహనాలు నడపకూడదని హెచ్చరించారు.

## ముగిసిన హనుమాన్ చాలీసా సప్తాహ మహోత్సవం

భక్తిశ్రద్ధలతో పాల్గొంటున్న మహిళలు

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆవరణలో గల శేషప్ప కళావేదికపై గత వారం రోజులుగా నిర్వహిస్తున్న హనుమాన్ చాలీసా సప్తాహ మహోత్సవ కార్యక్రమం ఆదివారం ముగిసింది. ధర్మపురికి చెందిన సంగనభట్ల నరేందర్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇట్టి కార్యక్రమానికి మహిళ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని హనుమాన్ చాలీసా ను పఠించారు. చివరి రోజు స్థానిక బ్రాహ్మణ సంఘ భవనంలో ఏర్పాటుచేసిన వేదికపై శ్రీ సీతా రామాంజనేయ స్వాముల ఉత్సవమూర్తులను ఆసీనులను చేసి అభిషేకం నిర్వహించారు. తదుపరి భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. గత నాలుగు సంవత్సరాల నుండి హనుమాన్ చాలీసా సప్తాహ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కార్యక్రమ నిర్వాహకులు నరేందర్ శర్మ తెలిపారు

# డంపింగ్ యార్డు ఏర్పాటు రద్దు చేసే వరకు.. నిద్రపోను.. ప్రభుత్వాన్ని పోనివ్వను

***ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి**



జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: రాజకీయాలలో పదవులు ముఖ్యంకాదని, ఓట్లు వేసి ప్రజాప్రతినిధిగా తనను ఎన్నుకున్న హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల ప్రాణాలు ముఖ్యమని, ప్రజల ఆరోగ్యంకంటే నాకు ఏది ముఖ్యం కాదని, వివాదస్పద డంపింగ్ యార్డు నిర్ణయాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా వెనక్కి తీసుకునే వరకు ప్రజలతో కలిసి పోరాడుతానని, నా పోరాటం ఆగదని, అంత వరకు నేను నిద్రపోను.. ప్రభుత్వాన్ని నిద్రపోనివ్వనని కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి హెచ్చరించారు. ఆదివారం హుజురాబాద్ అంబేద్కర్ చౌక్ వద్ద గత 15రోజులుగా కొనసాగుతున్న దీక్ష శిబిరంలో కూర్చున్న నాయకులకు మద్దతుగా తాను దీక్షలో కూర్చొని ప్రభుత్వంపై తాను దుమ్మెత్తిపోసారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కరీంనగర్, వరంగల్ జిల్లాల కాంగ్రెస్ పార్టీ పెద్దలు అపార అనుభవం కలిగిన వారు రెండు కార్పోరేషన్ల పరిధిలోని చెత్త, చెదారం, వ్యర్థ పదార్థాలను తీసుకువచ్చి హుజురాబాద్ నియోజకవర్గం హుజురాబాద్-సిర్సపల్లి గ్రామాల మధ్యన పారాబోస్తే ఇక్కడ వంద గ్రామాల ప్రజల ఆరోగ్యాలు ఏమవుతాయో.. గుండెల మీద చేయివేసుకుని ఆలోచన చేయాలని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి హితవు పలికారు. పట్టణ శివారులో వివాదస్పద డంపింగ్ యార్డు ఏర్పాటుకు వ్యతిరేకంగా పట్టణంలోని ఆర్యవైశ్య, వర్తక సంఘ నాయకులు చేపట్టిన 14వ రోజు దీక్షకు ఎమ్మెల్యే మద్దతు పలికారు. మున్సిపల్ కౌన్సిలర్, సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నేత గండె శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ప్రభుత్వంపై ఘాటుగా విమర్శలు చేసారు. రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి.. ఆరు గ్యారెంటీలను అటకెక్కించి, సిద్ధాంతాలు లేని రాష్ట్ర సిఎం ధనార్జనే ధ్యేయంగా ప్రభుత్వాన్ని ముందుకు సాకుతున్నాడని కౌశిక్‌రెడ్డి తీవ్రంగా దుయ్యబట్టారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొడంగల్ నియోజకవర్గంలోని ప్రజల ఆరోగ్యం ఆయనకు ఎంత ముఖ్యమో..? హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రజల ఆరోగ్యం తనకు అంతే ముఖ్యమని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అన్నారు. నాపై కోపం ఉంటే.. నేను మీ తప్పిదాలను ప్రశ్నిస్తున్నందుకు ఇంకెన్ని కేసులైన నాపై పెట్టండి.. హుజురాబాద్ ప్రజల ప్రాణాలు కాపాడండి అంటూ కౌశిక్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం డంపింగ్ యార్డు ప్రతిపాదనను విరమించుకుంటున్నట్లు అధికారికంగా ప్రకటించాలని లేనిపక్షంలో అమరణ నిరాహారదీక్షలకైన వెనుకాడబోమని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి హెచ్చరించారు. బిఆర్ఎస్ నేత గండె శ్రీనివాస్ మాట్లాడుతూ రెండు కార్పోరేషన్ల పరిధిలోని చెత్త తీసుకువచ్చి ఇక్కడ హుజురాబాద్ ప్రాంత ప్రజలకు చితిపేరుస్తున్నారా..? ఇది ప్రజాస్వామ్యమా..? నిరంకుశత్వమా..? అంటూ గండె శ్రీనివాస్ సూటిగా ప్రశ్నించారు. తక్షణమే డంపింగ్‌యార్డు ఉపసంహరించుకోకపోతే నియోజకవర్గంలోని రెండు లక్షల మంది ఓటర్లతో ముఖ్యమంత్రి ఇంటిని చుట్టుముడుతామని గండె శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సుద్దాల హరిశంకర్, అఖిల పక్షాల సంఘం నాయకులు పల్కాల ఈశ్వర్‌రెడ్డి, పోల్సాని రామారావు, వెంకట్‌రావు, రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, జైపాల్ రెడ్డి, కొండల్‌రెడ్డి, మూక శ్రీనివాస్, నార్ల రాజేందర్, పుల్లూరి శ్రీకాంత్, ఎర్రం రాజన్న, నార్ల నారయణ, బలుగు పున్నం, శేఖర్, రఘువీర్, చంద్రగుప్త, గంగిశెట్టి ప్రభాకర్, రేణికుంట్ల సురేష్, ఆకినపల్లి రమేష్, రాంకిషన్‌లతో పాటు వందలాది మంది పాల్గొన్నారు.

# ఘనంగా పునరుత్థాన వేడుకలు

- ఇంద్రానగర్‌లో భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు
- ప్రేమ, ఆశ సందేశం పంచిన సంఘ పాస్టర్

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం ఇంద్రానగర్‌లోని హోలీ ఫైర్ ఫెలోషిప్ సంఘంలో పునరుత్థాన ఆదివారాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ప్రభువైన యేసుక్రీస్తు మృతిపై విజయం సాధించి తిరిగి లేచిన మహిమను స్మరించుకుంటూ విశ్వాసులు ప్రత్యేక ప్రార్థనలు, కీర్తనలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ బాధ్యులు పాస్టర్ దేవవర కుమార్ సందేశమిస్తూ, పునరుత్థానం క్రైస్తవ విశ్వాసానికి మూలస్తంభమని, అది నూతన జీవితం, ఆశ, ప్రేమకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ధర్మమార్గంలో నడుచుకుంటూ సేవాభావంతో జీవించాలని పిలుపునిచ్చారు. సిస్టర్ సంధ్యా రాణి ప్రార్థనలు నిర్వహించి సమాజ శ్రేయస్సు కోసం దేవుని ఆశీర్వాదాలు కోరారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు ఎస్తేర్, జోసెఫ్, పద్మ, స్వప్న, సీను, కుమార్ తదితరులు పాల్గొని ఆరాధనలో భాగస్వాములయ్యారు. భక్తి గీతాల గానం, సాక్ష్య వాక్యాలు కార్యక్రమానికి ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పించాయి. చివరగా సంఘ పెద్దలు పాల్గొన్న వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# వడగండ్ల బాధితులను ఆదుకుంటాం

**మరిమడ్లలో పంట నష్టంను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వ విప్, అడిషనల్ కలెక్టర్**

**పంట నష్టం పై అంచనాలు వేయాలని అధికారులకు ఆదేశం**

**రైతులకు భరోసా కల్పించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

కోనరావుపేటరూరల్ ప్రభాతవార్త:



వడగండ్ల వానలతో వరి పంట నష్టపోయిన బాధిత రైతులకు అండగా ఉంటామని రాష్ట్ర ప్రభుత్వ విప్,స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ భరోసా ఇచ్చారు. ఆదివారం కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో శనివారం రాత్రి వడగండ్ల వానతో నష్టపోయిన పంట పొలాలను జిల్లా అడిషనల్ కలెక్టర్ నగేష్ తో కలిసి రాష్ట్ర ప్రభుత్వం విప్,స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులు అధైర్య పడవద్దని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అని, ప్రభుత్వం నుండి పరిహారం అందేలా కృషి చేస్తామన్నారు. పంట నష్టం వివరాలను అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నివేదిక అందించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. పంట నష్టం పై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి బాధిత రైతులకు పరిహారం అందేలా పాటుపడతామన్నారు. అకాల వర్షాలతో నష్టపోయిన పంటలకు పరిహారం గత ప్రభుత్వ హయంలో చెల్లించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. చేతికి వచ్చిన పంట వానలతో నష్టపోవడం బాధాకరమన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, అధికారులు ఉన్నారు.

## సామాజిక సమత కోసం కృషి చేసిన
# మహనీయుడు జగ్జీవన్ రామ్

**ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

పెద్దపల్లి, ప్రభాతవార్త: సామాజిక సమత కోసం కృషి చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్



రామ్ అని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పేర్కొన్నారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తా వద్ద జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ పెద్దపల్లి ఆధ్వర్యంలో నిర్వహించిన భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలకు ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ సామాజిక సమానత్వం కోసం జగ్జీవన్ రామ్ పడిన తపన ఆదర్శనీయమని పేర్కొన్నారు. జగ్జీవన్ రామ్ సేవలు దేశానికి గర్వకారణమని కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, మాజీ జెడ్పీటీసీ గోపగాని సారయ్య గౌడ్, కౌన్సిలర్స్ గుజ్జుల కుమార్, మొలుగూరి కమల్, ఈర్ల స్వరూప, మామిడిపెల్లి బాపయ్య, బొంకూరి కైలాసం, తాడూరి శ్రీమాన్, పట్టణ కౌన్సిలర్లు, దళిత సంఘాల నాయకులు, ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళి అర్పించిన జిల్లా ఎస్పీ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: స్వాతంత్ర్య సమరయోధులు, సంఘ సంస్కర్త మరియు సమానత్వ ఉద్యమానికి నిలువెత్తు ఉదాహరణగా నిలిచిన గొప్ప నాయకుడు, భారత మాజీ ఉపప్రధానమంత్రి బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జగ్జీవన్‌రామ్ ఫోటోకు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ... సామాజిక అసమానతలకు ఎదురు చెప్పుతూ, అణగారిన వర్గాల అభ్యుదయానికి పాటుపడిన సంఘసంస్కర్త అని విద్య, వ్యవసాయం, రక్షణ, కార్మిక రంగాల్లో కీలకంగా సేవలందించిన జగ్జీవన్‌రామ్ భారత సమాజ నిర్మాణంలో తనదైన ముద్ర వేశారు అన్నారు. మనం కూడా ఆయన ఆశయాలను స్మరించుకుంటూ, సమానత్వం, సోదరత్వం కలిగిన సమాజ నిర్మాణం కోసం ప్రయత్నించాలని ఎస్పీ గారు అన్నారు. ఆ మహనీయులను స్మరిస్తూ.. మాతృదేశానికి మన వంతు సేవ చేయడమే స్వాతంత్ర్య సమరయోధులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు .ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ సైదులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



# ఎన్‌పిడిసిఎల్ ద్వారానే నాణ్యమైన విద్యుత్ సరఫరా

**▶సీఎండి కర్నాటి వరుణ్ రెడ్డి ▶వేములవాడలో సబ్ స్టేషన్ల తనిఖీ**

వేములవాడ, ప్రభాతవార్త: సిరిసిల్ల సహకార విద్యుత్ సంస్థ (సెస్) లైసెన్స్ పునరుద్ధరణ కాకపోవడంతో బాధ్యతలు ఎన్‌పిడిసిఎల్ అప్పగించబడిన నేపథ్యంలో, క్షేత్ర స్థాయిలో నాణ్యమైన విద్యుత్ సేవలు అందిస్తున్నామని ఎన్‌పిడిసిఎల్ సీఎండి కర్నాటి వరుణ్ రెడ్డి తెలిపారు. ఆదివారం వేములవాడలోని భీమేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చెక్కపల్లి రోడ్డులోని విద్యుత్ సబ్ స్టేషన్‌ను, అలాగే 132/33 కెవి సబ్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్‌సరఫరా అందించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. అధికారులు, సిబ్బంది నేరుగా వినియోగదారుల వద్దకు వెళ్లి సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరిస్తున్నారని చెప్పారు. గడిచిన ఐదు రోజులలోనే జిల్లాలో 250 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు



మంజూరు చేసినట్లు వెల్లడించారు. గతంలో సెస్ ద్వారా 1400 కనెక్షన్లు మాత్రమే ఇవ్వగా, మరో 2500 పెండింగ్‌లో ఉన్నా యని, వీటిని త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు తెలిపారు. సిరిసిల్ల మగ్గాల కార్మికుల విద్యుత్ బిల్లుల సమస్యలను పరిష్కరిస్తూ కేటగిరి 3 కింద బిల్లింగ్ అవుతున్న వాటిని 4ఏ కిందకు మారుస్తున్నట్లు వెల్లడించారు. వేసవిలో ఎటువంటి పవర్ అవుటేజీలు లేకుండా సమ్మర్ యాక్షన్ ప్లాన్ అమలు చేస్తున్నామని సీఎండి స్పష్టం చేశారు.

## మృతి చెందిన స్నేహితుని కుటుంబానికి చిన్ననాటి స్నేహితుల ఆర్థిక చేయూత...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

గుండె పోటుతో అకాల మరణం పొందిన తమతో పాటు కలిసి చదువుకున్న చిన్ననాటి స్నేహితుడు నేరెళ్ల రంజిత్ కుటుంబానికి అండగా



మేమున్నామంటూ ముందుకువచ్చి మైత్రి అన్న మాటకు సరైన నిర్వచనాన్ని అందించారు సాటి పూర్వ విద్యార్థి మిత్రులు కొండపాక కిరణ్, బండి రాజు,మారబోయిన అంజిబాబు, మంగ అశోక్,ఆవుల రమేష్,ల్యాడల్ల తిరుపతి, గంగారపు సురేష్,తుమ్మ కరుణాకర్, పల్లకొండ రమేష్, ఇతర మిత్రులు కలిసి ఆర్థిక చేయూతను అందించారు. జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన నేరెళ్ల రంజిత్ ఇటీవల గుండె పోటుతో అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న 200102 పదవ తరగతి బ్యాచ్ మిత్రులు తమవంతుగా మిత్రుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించారు. అదే తనువుగా రూ.13500 ఆదివారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

## శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా చల్ల పంపిణీ కార్యక్రమం ..

కమలాపూర్: ప్రభాత వార్త.

కమలాపూర్ మండల కేంద్రంలో శ్రీరామనవమి ఉత్సవాలను పురస్కరించుకుని, ఆదివారం సీతారాముల రథోత్సవం సందర్భంగా త్రినేత్ర వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో చల్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఎస్సై దిలీప్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్సై



దిలీప్ మాట్లాడుతూ, సీతారాముల రథోత్సవం కార్యక్రమం సందర్భంగా సీతారాములను దర్శించుకోవడానికి అన్ని గ్రామాల నుండి వేలాదిమంది భక్తులు రావడం జరుగుతుందని, ఎండ విపరీతంగా ఉన్నందున త్రినేత్ర వెల్ఫేర్ అసోసియేషన్ వారు చల్ల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు.త్రినేత్ర వెల్ఫేర్ అసోసియేషన్ వారు చేసేటువంటి ఈ సేవా కార్యక్రమం నో భక్తులు ప్రజలు వారిని అభినందించారు. ఈ సేవా కార్యక్రమం భవిష్యత్తులో కూడా కొనసాగాలని, త్రినేత్ర వెల్ఫేర్ యూత్ అసోసియేషన్ వారికి అందరూ సహకరించాలని ఎస్సై దిలీప్ కోశారు.ప్రజలు త్రినేత్ర యూత్ అసోసియేషన్ వారిని అభినందిస్తూ, వారి సేవా కార్యక్రమాలకు సల్యూట్ చేస్తున్నారు. ఇట్టి కార్యక్రమంలో త్రినేత్ర వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాములోరిని దర్శించుకున్న ఎమ్మెల్యే గండ్ర...

### ఎమ్మెల్యేను సన్మానించిన దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామిని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు దర్శించుకున్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీ సీతారామచంద్రస్వామిని దర్శించుకోవడానికి వచ్చిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఇల్లందకుంట దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు శాలువాతో సన్మానం చేసి దేవుని చిత్రపటాన్ని బహుకరించి సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పూర్వ కాలము నుండి పేరు ప్రఖ్యాతలు పొందిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానికి రావడం ఆనందంగా ఉందని అన్నారు.ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు పరమేష్ కిరణ్, రాజేందర్, గోపాల్, కిషన్,శ్రీనివాస్, మల్లేష్,రామ్ రెడ్డి నగేష్ మాజీ ఎంపిటిసి రామ్ స్వరన్ రెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులు మహేష్ కిరణ్,టేకుమట్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సతీష్,అభి తదితరులు పాల్గొన్నారు.



## మేయర్ క్యాంపు కార్యాలయం ప్రారంభం

### ప్రారంభించిన కేంద్ర సహాయ మంత్రి

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:

కరీంనగర్ రూరల్ మండలం తీగలగుట్టపల్లిలో మేయర్ నూతన క్యాంపు కార్యాలయాన్ని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ఆదివారం ప్రారంభించారు . అనంతరం మేయర్



కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, కార్పొరేటర్లు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి, పార్టీ శ్రేణులతో కలిసి కేంద్ర సహాయ మంత్రి చేతుల మీదుగా కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మేయర్‌కు వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ క్యాంపు కార్యాలయం ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజా సమస్యల పరిష్కార వేదికగా పనిచేస్తుందని తెలిపారు. నగర అభివృద్ధికి నూతన పాలకవర్గం కట్టుబడి పనిచేస్తుందన్నారు. మేయర్ మాట్లాడుతూ కార్యక్రమానికి విచ్చేసిన కేంద్ర సహాయ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా సేవలందిస్తామని, విలీన గ్రామాలు, శివారు ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## తెలుగు వెలుగు పురస్కార అవార్డుకు ఎంపిక.

### పిట్టల మల్లయ్య కు సర్పంచ్ కిషన్ సన్మానం

మానకొండూర్,ప్రభాతవార్త :

మానకొండూరు మండలంలోని పచ్చునూర్ గ్రామానికి చెందిన పిట్టల మల్లయ్య (వార్డు సభ్యుడు), తెలుగు వెలుగు పురస్కార గ్రహీత అవార్డుకు ఎంపిక పట్ల గ్రామ సర్పంచ్ పార్నంది కిషన్, ఉప సర్పంచ్ అనిల్ గౌడ్, పాలకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా సన్మానం చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ కిషన్ మాట్లాడుతూ.. పచ్చునూర్ గ్రామానికి చెందిన పిట్టల మల్లయ్య గత కొంతకాలంగా సాహిత్య కళా రంగంలో అందిస్తున్న సేవలను గుర్తించి ఇటీవల గ్రేటర్ వరంగల్ జిల్లాలో స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి 2026 సంవత్సరం ఉత్సవాల సందర్భంగా తెలుగు వెలుగు జాతీయ పురస్కారం అవార్డు గ్రహీతగా జాతీయ చైర్మన్ పోలోజు రాజ్ కుమార్ ఆచార్య చేతుల మీదుగా పిట్టల మల్లయ్య కు అవార్డు ను అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్, పాలకవర్గం, గ్రామస్తులు ఘనంగా సన్మానం చేపట్టి ప్రత్యేకంగా అభినందించారు.



## కార్పొరేటర్లకు సత్కారం

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:

బేడ బుడగ జంగం రాజకీయ చైతన్య వేదిక ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో గెలుపొందిన కార్పొరేటర్లు, కౌన్సిలర్లకు సత్కార కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్‌గా విజయం సాధించిన భూపతి రవీందర్‌ను శాలువాతో సత్కరించారు. ఆయన



విజయం బేడ బుడగ జంగం సమాజానికి గర్వకారణమని నాయకులు పేర్కొన్నారు. సమాజం రాజకీయంగా మరింత ఎదగాలంటే యువ నాయకత్వం అవసరమని అభిప్రాయపడ్డారు. ముఖ్య అతిథులుగా మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు హాజరై అభినందనలు తెలిపారు. బేడ బుడగ జంగం సమాజం సామాజిక, రాజకీయ రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షి ంచారు. విశిష్ట అతిథిగా డాక్టర్ ఎన్ఆర్ వెంకటేశం పాల్గొని సమాజ ఐక్యత, రాజకీయ చైతన్యం పెంపొందించు కోవాలని పిలుపునిచ్చారు. ప్రత్యేక అతిథులుగా కళ్యాణం నరసింహ, డాక్టర్ కళ్ళెం ఆంజనేయులు, గౌరవ అతిథులుగా కడమంచి సహదేవుడు, సిరిపాటి వేణు, మోటం రామ్ కుమార్, ఆర్గనైజర్ కళ్యాణం శరత్ చంద్ర తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ, రాష్ట్ర, స్థానిక నాయకులు, యువజన నాయకులు, సమాజ సభ్యులు పాల్గొన్నారు.

## పచ్చునూరులో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

మానకొండూర్,ప్రభాతవార్త :

మండలంలోని పచ్చునూరు గ్రామంలో ఆదివారం దేశ మాజీ ఉప ప్రధాని 119 వ జయంతి వేడుకలను గ్రామ సర్పంచ్ పార్నంది కిషన్



ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రామపంచాయతీ కార్యాలయంలో మహానేత బాబు జగ్జీవన్ రామ్ వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కిషన్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ భారతదేశానికి అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనిల్ గౌడ్, అంబేద్కర్ సంఘం నాయకులు పాముల రమణ, వార్డు సభ్యులు, గ్రామస్తులు దళిత నాయకులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిన గొప్ప నేత జగ్జీవన్ రామ్..

### మానకొండూరు సిఐ శ్రీలత

మానకొండూర్, ప్రభాతవార్త :

భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషిచేసిన గొప్ప నేత అని మానకొండూర్ సిఐ శ్రీలత అన్నారు. ఆదివారం మానకొండూర్, దేవంపల్లి, అన్నారం, గంగిపల్లి, కొండపలకల, లింగాపూర్ గ్రామాలలో బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను దళిత సంఘం నేతల ఆధ్వర్యంలో నిర్వహించారు. దేవంపల్లి గ్రామంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో మానకొండూరు సిఐ శ్రీలత పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. భారతదేశానికి అపూర్వమైన సేవలు అందించిన మహనేత బాబు జగ్జీవన్ రామ్ అని వారి సేవలను కొనియాడారు. దేశ ఉప ప్రధానిగా పేద ప్రజల సంక్షేమం కోసం ఆయన ఎంతో కృషి చేశారని తెలిపారు. యువత ఆయనను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతి నిధులు దళిత నేతలు పాల్గొన్నారు.

# వంతెన నిర్మాణంతో ట్రాఫిక్ మళ్లింపు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల పట్టణంలోని నిజామాబాద్ హైవేపై హ్యాంగౌట్ హోటల్ సమీపంలో గల మంచినీళ్ల బావి వద్ద నూతన వంతెన నిర్మాణ పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో, 2026 ఏప్రిల్ 06 నుండి పట్టణంలో ట్రాఫిక్ మళ్లింపులు అమలు చేస్తున్నట్లు టౌన్ పోలీసులు ప్రకటించారు. ఈ నిర్మాణ పనుల దృష్ట్యా వాహనదారులు ఇబ్బంది పడకుండా ప్రత్యామ్నాయ మార్గాలను సూచించారు. దీని ప్రకారం, జగిత్యాల నుండి నిజామాబాద్ వెళ్లే ఆర్టీసీ బస్సులు, భారీ వాహనాలు బీట్ బజార్ చౌరస్తా, ఎల్ఎల్ గార్డెన్, లింగంపేట, అంతర్గాం గ్రామం మీదుగా బైపాస్ రోడ్డుకు చేరుకోవాలి. మూడు, నాలుగు చక్రాల వాహనాలు బీట్ బజార్, ఇస్లాంపురా రోడ్ రాజేశుని గుట్ట మీదుగా హైవేకు వెళ్లాల్సి ఉంటుంది. కరీంనగర్ నుండి నిజామాబాద్ వెళ్లే వాహనాలు కరీంనగర్ హైవేలోని ధరోర్ కాలువ నుండి అంతర్గాం, చెల్గల్ గ్రామాల మీదుగా బైపాస్ రోడ్డును ఉపయోగించుకోవాలి. అలాగే మంచిర్యాల్, లక్షెట్టిపేట్, ధర్మపురి, పెద్దపల్లి ప్రాంతాల నుండి వచ్చే వారు రాజీవ్ చౌరస్తా నుండి చిన్న కాలువ చౌరస్తా మీదుగా ధరోర్ కాలువ చేరుకుని అక్కడి నుండి బైపాస్ రోడ్డుకు వెళ్లాల్సి ఉంటుంది. నిజామాబాద్, ఆర్మూర్ వైపు నుండి జగిత్యాల వచ్చే భారీ వాహనాలు చెల్గల్, అంతర్గాం బైపాస్ రోడ్డు ద్వారా ధరోర్ కాలువ చేరుకొని కరీంనగర్ లేదా జగిత్యాల వైపు మళ్లవలెను. ఆర్టీసీ బస్సులు స్వప్న ధాబా వద్ద నుండి అంతర్గాం, లింగంపేట మీదుగా పట్టణంలోకి ప్రవేశించాలి. నిజామాబాద్ నుండి వచ్చే చిన్న వాహనాలు రాజేశుని గుట్ట ఖమాన్, ఇస్లాంపురా రోడ్ మీదుగా రావాలని పోలీసులు స్పష్టం చేశారు. కేవలం పట్టణంలో పని ఉన్న చిన్న వాహనాలు మాత్రమే ఈ ఇస్లాంపురా మార్గాన్ని వాడాలని, మిగిలిన వారు బైపాస్ రోడ్డునే వినియోగించాలని కోరారు. వంతెన నిర్మాణం సజావుగా సాగేందుకు వాహనదారులు ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం

**జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్**



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** వైశ్య సోదరులు కలిసి ఏర్పాటు చేసుకున్న ఆధ్యాత్మిక ఆర్యవైశ్య కుటుంబం చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనియమని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ కొనియాడారు. ఆధ్యాత్మిక ఆర్యవైశ్య కుటుంబం మొదటి వార్షికోత్సవం సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు ఉపయోగపడే విధంగా తీసుకుంటున్న కార్యక్రమాలు హర్షించతగ్గవని అన్నారు. ఇటీవలే ఆరోగ్యరీత్యా అందరికి వైద్యం అందుబాటులో ఉండే విధంగా ఆధ్యాత్మిక కుటుంబ సభ్యులకు హెల్త్ కార్డులు, వేద బ్రహ్మోనోత్తములకు సాహిత్యాన్ని అందజేయడం సూర శ్రీనివాస్ తో పాటు సభ్యులందరికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు. రామ్ మందిరం అధ్యక్షులు మోతే ఉమాకాంత్ శర్మతో పాటు 21 వేద బ్రాహ్మణులు సభ్యులందరికి ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మిక కుటుంబం పక్షాన సాహిత్యాన్ని వేద పండితులకు అందజేశామని అధ్యక్షులు సూర శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగ భూషణం, ఆడువాల లక్ష్మణ్, బాసెట్టి ప్రభాకర్, గుడిస భద్రయ్య, ఎలగందుల కైలాసం, నూనె కుమార్, మార కైలాసం, కే ఎల్ వి కృష్ణ, నల్మాస్ రాజశేఖర్, ర్నాయచ హరీష్ యాంసాన్ని శ్రీనివాస్, యాంసాన్ని సూర్యప్రకాష్, కట్కూరి చంద్రమోహన్, బొల్లం పాపయ్య, మంచాల లచ్చయ్య, కంటాల శ్రీనివాస్, ఊటూరి సంపత్, మార రాజేశం, జిల్లా ప్రకాష్, రాజేష్ ని జీవన్, వావిలాల శేఖర్, వెలిశాల భద్రయ్య, బొల్లిసాని శ్రీనివాస్, చక్కినం ప్రసాద్, గౌరిశెట్టి బాల ప్రసాద్, బాసెట్టి హరీష్ ,మోటూరు సంపత్ కుమార్ లు పాల్గొన్నారు.

## భీమన్న దేవస్థానంను దర్శించుకున్న టీజీఎన్‌పిడిసిఎల్ సీఎండి

**వేములవాడ, ప్రభాతవార్త:**

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయాన్ని టీజీ ఎన్‌పిడిసిఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి మండపంలో ఆలయయ అర్చకులు, వేద పండితులు వారికి ఆశీర్వచనం అందజేశారు. అనంతరం ఆలయ సహాయ కార్యనిర్వహణ అధికారి జి.శ్రావణ్ కుమార్ స్వామివారి శేష వస్త్రం కప్పి, లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, వేద పండితులు, దేవస్థానం ఉద్యోగులు పాల్గొన్నారు.

వంట నష్ట బాధితులను ఆదుకోవాలి.. మరిమడ్లలో నష్టపోయిన పొలాలను పరిశీలన కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త: అకాల వర్షాలతో పంట నష్టపోయిన బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బిజెపి మండలాధ్యక్షుడు మిర్యాల్ కర్ బాలాజీ డిమాండ్ చేశారు. ఆదివారం కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో శనివారం రాత్రి కురిసిన ఆకల వర్షాలకు నష్టపోయిన పంట పొలాలను బిజెపి నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ వడగండ్ల వానతో నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ.25వేల చొప్పున నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. గత ఏడాది నష్టపోయిన పంట పొలాలకు సైతం ఇప్పటివరకు పరిహారం అందలేదని, ఈసారైనా నష్టపోయిన బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకొని వారికి పరిహారం చెల్లించాలన్నారు. లేనిపక్షంలో బాధిత రైతుల కోసం బిజెపి పార్టీ ప్రభుత్వంపై పోరాటం చేస్తుందన్నారు. అనంతరం నష్టపోయిన బాధిత రైతులను బాలాజీ ఓదార్చారు. ఆయన వెంట డిస్టిక్ కౌన్సిల్ నెంబర్ గొట్టే రామచంద్రం ,బీజేపీ సర్పంచుల ఫోరం ఉప అధ్యక్షులు అజ్మీరా తండా సర్పంచ్ జయరాం, మండల ప్రధాన కార్యదర్శి బైరగోని సురేష్ గౌడ్, బీజేపీ నాయకులు మోతుకు మోహన్ జింక వెంకటి, పని మల్లేశం , మండల ఉప అధ్యక్షులు చీకటి మధు కార్యవర్గ సభ్యురాలు తొట్ల అరుణ, కుమ్మరి దిలీప్, బూత్ అధ్యక్షులు మాట్లా రమేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**



స్వాతంత్ర సమరయోధుడు సంఘసంస్కర్త రాజకీయ యోధుడు బాబు జగ్జీవన్ రామ్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ న్యాతరి ప్రభాకర్ అన్నారు. ఆదివారం బాబు జగజీవన్ రామ్119,వ జయంతి వేడుకలను స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జగజీవన్ రామ్ మాజీ ఉప ప్రధానిగా దేశానికి ఎన్నో సేవలు అందించి సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నారన్నారు. అంతేకాకుండా అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడ్డారని కొనియాడారు. బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి కన్నూరి ప్రభాకర్, ఉపాధ్యక్షులు ఆరెపల్లి రాహుల్, ఆరెపల్లి రాకేష్, చిలుక రాజేశం, కోశాధికారి ఆర్నకొండ నరసయ్య, కార్యదర్శి చిలుముల ప్రదీప్, కమిటీ ముఖ్య గౌరవ సలహాదారులు సంకెనపల్లి లక్ష్మణ్, కల్వల శ్రీనివాస్, న్యా తరి శ్రీనివాస్, ఆరేపల్లి ఇలా రావు, తిప్పారపు దయాకర్, తాళ్లపల్లి లక్ష్మణ్, ఏ నగందుల నాంపల్లి, మాజీ ఎంపీటీసీ జోగు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**మంథని ప్రభాతవార్త ;**



ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు మాజీ ఉప ప్రధాని దళిత నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ జగ్జీవన్ రావ్ సామాజిక సమానత్వం కోసం అనగారిన వర్గాల హక్కుల కోసం తనా జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. భారతదేశపు మొట్టమొదటి ఉప ప్రధానిగా, కార్మిక మంత్రిగా ,దీర్ఘకాలం పనిచేసి ఆయన సంఘసంస్కర్తగా దళిత హక్కుల కోసం పోరాడే నాయకుడుగా గుర్తింపు పొందారని వారు అన్నారు . ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్, మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, ఎలక్ట్రిసిటీ బోర్డ్ మెంబర్ శశిభూషణ్ కాచే, వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఐలి శ్రీనివాస్, ఎస్సి సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు మంథని రాకేష్, ఎరుకల రమేష్ బాబు తో పాటు కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# నేడు జిల్లా స్థాయి ఫెడరేషన్ కప్ అథ్లెటిక్స్ ఎంపికలు

**జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి గటయ్య**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా స్థాయి ఫెడరేషన్ కప్ అథ్లెటిక్స్ ఎంపికలు నేడు రామగుండం జ్యోతి నగర్‌లోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల మైదానంలో నిర్వహించనున్నట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి గట్టయ్య తెలిపారు. ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ ఎంపికల్లో 20 సంవత్సరాల లోపు బాలబాలికలు (గీ20)తో పాటు మెన్, ఉమెన్ విభాగాల్లో పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు. ఈ ఎంపికల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు ఏప్రిల్ 11, 12 తేదీల్లో హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి ఫెడరేషన్ కప్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో పాల్గొనేందుకు అర్హత సాధిస్తారని వెల్లడించారు. జిల్లా స్థాయి ఎంపికల్లో పాల్గొనే క్రీడాకారులు ఏప్రిల్ 6న మధ్యాహ్నం 3 గంటలకు జనన ధృవీకరణ పత్రం లేదా 10వ తరగతి మెమోతో హాజరుకావాలని సూచించారు. గీ20 బాలబాలికలు 26042006 నుండి 27042010 మధ్య జన్మించి ఉండాలని, మెన్, ఉమెన్ విభాగంలో 2604 2006కు ముందు జన్మించిన వారు అర్హులని వివరించారు. ఈ పోటీల్లో 100 మీటర్ల నుంచి 10,000 మీటర్ల పరుగు పందటాలతో పాటు డిస్కస్ త్రో, హేమర్ త్రో, జావెలిన్ త్రో, షాట్‌పుట్, లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్ విభాగాల్లో ఎంపికలు జరుగుతాయని గట్టయ్య పేర్కొన్నారు.

# నిబంధనలు అతిక్రమించి లింగ నిర్ధారణ చేస్తే స్కానింగ్ సెంటర్ల అనుమతులు రద్దు

**ద్రపోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:** గర్భిణీలకు లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టవిరుద్ధమని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ హెచ్చరించారు. పీసీఎన్డీటీ చట్టాన్ని కమిషనరేట్ పరిధిలో కట్టుదిట్టంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. గర్భంలో ఉన్న శిశువు లింగ నిర్ధారణ, లింగ ఎంపిక వంటి చర్యలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లోని అన్ని అల్ట్రాసౌండ్ స్కానింగ్ కేంద్రాలు తప్పనిసరిగా చట్టబద్ధమైన నమోదు ద్వారానే నిర్వహించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించి మొదటిసారి నేరం చేస్తే మూడేళ్ల జైలు శిక్షతో పాటు 10 వేల రూపాయల జరిమానా విధిస్తారని వివరించారు. నేరం పునరావృతమైతే ఐదేళ్ల వరకు జైలు శిక్ష, 50 వేల రూపాయల వరకు జరిమానా ఉంటుందని తెలిపారు. వైద్యులు, సిబ్బంది చట్టాన్ని ఉల్లంఘిస్తే వారి వైద్య అనుమతిపత్రాన్ని సస్పెండ్ చేయడం లేదా పూర్తిగా రద్దు చేస్తారని సీపీ అంబర్ కిషోర్ ఝూ స్పష్టం చేశారు.

## ప్రజల ప్రాథమిక అవసరాల పరిష్కారమే లక్ష్యం

**మచ్చుపేట సర్పంచ్ చిలివేరి జ్యోతి లక్ష్మణ్**



**ముత్తారం, ప్రభాతవార్త:** ప్రజల ప్రాథమిక అవసరాల పరిష్కారమే లక్ష్యమని మచ్చుపేట సర్పంచ్ చిలివేరి జ్యోతి లక్ష్మణ్ పేర్కొన్నారు. మండలంలోని మచ్చుపేట గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యల పరిష్కారం కోసం స్వయంగా పూనుకుని హ్యాండ్ బోర్ చేతి పంపులకు ఆదివారం మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎండ కాలం ప్రారంభమైనందున గ్రామస్తులకు తాగునీటి కష్టాలు రాకూడదనే ఉద్దేశంతో యుద్ధ ప్రాతిపదికన పంపులను బాగు చేయించినట్లు తెలిపారు. గ్రామ సమస్యలపై ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి తమకు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కోమళ్ళ సంధ్య, ప్రజలు రాయమల్లు మల్లయ్య, సదానందం, కుమార్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**రామగిరి ప్రభాతవార్త** రామగిరి మండలం సెంటనరీ కాలనీకి చెందిన సంఘమిత్ర సూపర్ మార్కెట్ యజమాని గట్ల సంపత్ రెడ్డిని, ఆయన కుటుంబ సభ్యులను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదివారం పరామర్శించారు. సంపత్ రెడ్డి కుమారుడు గట్ల శ్రీచరణ్ రెడ్డి ఇటీవల హైదరాబాద్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ప్రమాద వివరాలు తెలుసుకున్న ఆయన తన సంతాపం వ్యక్తం చేశారు. చరణ్ రెడ్డి చిత్రపటానికి పూలు మాలలువేసి నివాళులు అర్పించి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, వర్తకసంఘం బాధ్యులు ఆకుల నారాయణ, గుజ్జుల రవీందర్ రెడ్డి, దొడ్ల మల్లిఖార్జున్, వేముల రాజు, జిల్లా సతీష్ ఉన్నారు.